APTEL/2008/28200

## అసెంబ్లీలో వాడీ వేడి చర్చలు

హైదరాబాద్, జూలై 30 : తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మంగళవారం ఆరో రోజు సభ వీడీ వేడిగా చర్చలు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం బడ్జెట్ పద్దులపై చర్చ జరుగుతోంది. ఈ మేరకు స్కిల్ యూనివర్సిటీ బిల్లును మంత్రి శ్రీధర్ బాబు అసెంబ్లీలో ప్రవేశ పెట్టారు. కాగా, వ్యవసాయం, సహకార, నీటిపారుదల, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, గృహనిర్మాణం, పౌర సరఫరాలు, పశుసంవర్ధక, పర్యాటక, క్రీడా శాఖల పద్దులపై చర్చిస్తున్నారు. అయితే సోమవారం చర్చించాల్సిన అంశాలు మంగళవారం తెల్లవారుజామున 3 గంటల వరకు జరిగాయి. ఈ నేపథ్యంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సభ్యులకు కీలక సూచనలు చేశారు. సోమవారం జరిగిన మాదిరిగా సుదీర్ఘ ప్రసంగాలు చేయకూడదని సభ్యులకు సూచించారు. ఈ మేరకు ఒక్కో సభ్యుడికి కేవలం 15 నిమిషాల సమయం కేటాయించారు.



# తెలంగాణ ఫోకస్

తెలుగు దినపత్రిక

ప్రజల తెలంగాణ ప్రతిబింబం

## దొరల రాజ్యం పోయి దొంగల రాజ్యం వచ్చింది

మేడ్చల్ : దొరల రాజ్యం పోయి దొంగల రాజ్యం వచ్చిందని ఓబిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసాని వెంకటేశం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే బీసీ డిక్లేరేషన్ అమలు చేయాలని ఓబిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసాని వెంకటేశం డిమాండ్ చేశారు. మంగళవారం రాష్ట్ర ఓబిసి మోర్చా పిలుపు మేరకు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ కార్యక్రమానికి ఓ బి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసాని వెంకటేష్ హాజరై మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ అమలు చేస్తావని హామీ ఇచ్చి మాట తప్పిందని మండిపడ్డారు. 42 శాతం బీసీలకు స్థానిక సంస్థలు రిజర్వేషన్ కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. గత బి అర్ ఎస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసిందని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీసీలను మోసం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంపుటి: 16 సంచిక : 81 కరీంనగర్ బుధవారం, జూలై 31, 2024 ఎడిటర్ : బోనగిరి నర్సింగ్ పేజీలు : 8 రూ. 2 రూపాయిలు

# రెండో విడత రుణమాఫీ నిధులు విడుదల



రెండో విడత రైతు రుణమాఫీని తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసింది. ఇటీవల లక్షలోపు రుణాలు కలిగిన రైతులకు రుణమాఫీ చేయగా.. ఇవాళ లక్షన్నర లోపు రుణాలుకలిగిన రైతులకు సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ నిధులను విడుదల చేశారు. అసెంబ్లీ ప్రాంగణంలో రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మూడు విడతల్లో రైతు రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. మొదటి విడతలో 11,34,421 మంది రైతులుకు రూ.6034.96 కోట్లు విడుదల చేసింది. రెండో విడతలో లక్షన్నర లోపు రుణాలు కలిగిన 6,40,223 మంది రైతులకు రూ. 6190.01 కోట్లు విడుదల చేసింది. మూడో విడతలో లక్షన్నర నుంచి రెండు లక్షలు రుణం కలిగిన 17,75,235 మంది రైతులకు 12,224.98 కోట్లు రుణమాఫీని ప్రభుత్వం చేయనుంది. రైతు రుణమాఫీలో భాగంగా రెండు విడతల్లో అత్యధిక రైతు రుణాలు ఉన్న జాబితాలో నల్గొండ జిల్లా మొదటి స్థానంలో నిలవగా.. హైదరాబాద్ జిల్లా చివరి స్థానంలో నిలిచింది. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నామని అన్నారు. రుణమాఫీ చేసి చూపిస్తున్నాం. రైతుల ఇండ్లలో పండుగ జరుగుతుంది.. మా జన్మ ధన్యం అయ్యింది. ఈ కార్యక్రమం రాజకీయ ప్రయోజనం కాదు.. రైతు ప్రయోజనం. కార్పోరేట్ కంపెనీలు బ్యాంక్ లకు అప్పులు ఎగ్గొడుతున్నాయి.. దేశంలో 14లక్షల కోట్లు ఎగవేశాయి. రైతు పట్టెడు అన్నం పెట్టేందుకే వ్యవసాయం చేస్తున్నారు. పంట నష్టంతో అప్పులు చెల్లించలేక రైతులు కొందరు తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఈ రైతు కుటుంబంలో విషాదం ఉండకూడదనే రెండు లక్షల రుణమాఫీ మాట ఇచ్చాం. కాంగ్రెస్ చేసిన రుణమాఫీ హామీని కొందరు అవహేళన చేశారని రేవంత్ అన్నారు. గత ప్రభుత్వం రుణమాఫీ చేయకుండా రైతును రుణగ్రస్తులను చేసింది. 31వేల కోట్ల రుణమాఫీ చేస్తామంటే కొందరు మమ్మల్ని శాపనార్థాలు పెట్టారు. ప్రభుత్వానికి నిధుల కష్టాలు ఉన్నా.. 6,198 కోట్లు రెండో విడత రుణమాఫీ చేసి చూపించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇదీ కాంగ్రెస్ పరిపాలన దక్షత. దేశంలో సాగునీటి ప్రాజెక్ట్ లను నిర్మించింది కాంగ్రెస్ ప్రభుత్వాలే. బ్యాంక్ జాతీయకరణతో పేదలకు బ్యాంక్ లను దగ్గర చేసింది ఇందిరాగాంధీ. రైతు రుణమాఫీ, రైతు బీమా, మద్దతు ధర చట్టాలను తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వాలే. మా చిత్తశుద్ధిని ఎవరు శంకించలేరు. మా ప్రణాళికలను ఎవరూ ప్రశ్నించలేరు. నెల తిరగక ముందే 18 లక్షల మంది రైతుల రుణమాఫీ చేసి చిత్తశుద్ధి చాటుకున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. జూలై, ఆగస్ట్ నెలలు రైతులకు చారిత్రకం. దేశంలో లోనే 31 వేల కోట్లు రుణమాఫీ చేసి తెలంగాణ రికార్డ్ సృష్టించింది. రైతులకు ఫుల్ టైం సెటిల్ మెంట్ చేసి రుణమాఫీ చేసి చూపిస్తున్నాం. గత సర్కార్ చేసిన అప్పులకు నెలకు 6 వేల కోట్లు మిత్తి చెల్లిస్తున్నాం. ఇప్పటి వరకు 43 వేల కోట్ల గత సర్కార్ చేసిన అప్పులను చెల్లించామని రేవంత్ తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. గంటల సమయం కూడా వృథా చేయకూడదనే నాడు ఇక్కడే ఉచిత బస్సు ఫ్రీ పథకాన్ని ప్రారంభించాం. రుణమాఫీ పై మాట నిలబెట్టుకుంటూ ప్రభుత్వం ముందుకు వెళుతుంది. రెండో విడతలో 6.4 లక్షల అకౌంట్ లకు 6.190 కోట్లు రుణమాఫీ విడుదల చేసాం. సీఎం రేవంత్ .. ఇక్కడ చెక్ ఇవ్వగానే.. క్షణాల్లో ప్రతి రైతు అకౌంట్ లోకి రుణమాఫీ జమ అవుతాయి. రుణమాఫీ సాధ్యం కాదని ప్రతిపక్షాలు అన్నాయి. లక్ష రుణమాఫీని చేయలేక పోయింది గత ప్రభుత్వం. సంకల్ప బలంతో ముందుకు వెళుతున్నాం. ఇప్పుడు మాట నిలబెట్టుకున్నాం. కొందరి అనుమానాలను పటాపంచలు చేసి.. రుణమాఫీ చేసి చూపించాం. రైతు బీమా కుడా ప్రభుత్వం చెల్లిస్తుంది. రైతులకు క్రాప్ ఇన్సూరెన్స్ కూడా ప్రభుత్వమే చెల్లిస్తుంది. రైతులకు నేడు పండుగ రోజు. 31వేల కోట్లు రుణమాఫీ చేసిన చరిత్ర దేశంలో ఏ రాష్ట్రంలో లేదని భట్టి అన్నారు.

# విద్యుత్ కమిషన్ ఛైర్మన్‌గా జస్టిస్ మదన్ బీ లోకూర్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ విచారణ కమిషన్‌గా జస్టిస్ మదన్ బీ లోకూర్‌ను నియమించింది. కమిషన్ ఛైర్మన్ విషయంలో మాజీ సీఎం కేసీఆర్ దాఖలు చేసిన పిటీషన్ పై స్పందించిన సుప్రీంకోర్టు సూచనలు, సలహాలు చేసింది. ఆ తర్వాత అప్పటివరకు ఛైర్మన్‌గా వ్యవహరించిన జస్టిస్ నరసింహారెడ్డి .. విచారణ కమిటీ నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. ఈ క్రమంలోనే కమిషన్ కొత్త ఛైర్మన్ ను నియమిస్తున్నట్లు స్పష్టం చేసింది రాష్ట్ర ప్రభుత్వం. గతంలో సుప్రీంకోర్టు జడ్జిగా.. 2011లో ఉమ్మడి ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ లోకూర్ పని చేశారు. ఇక ఇప్పటినుంచి జస్టిస్ లోకూర్ గతంలో జరిగిన విద్యుత్ ఒప్పందాలపై విచారణ జరపనున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ విద్యుత్ అవకతవకలపై విచారణకు ఏర్పాటు చేసిన కమిషన్‌కు ఇంతకు ముందు ఛైర్మన్‌గా జస్టిస్ నరసింహారెడ్డి వ్యవహరించారు. విచారణ నేపథ్యంలో జస్టిస్ నరసింహారెడ్డి, మాజీ సీఎం కేసీఆర్‌ని తమ ముందు హాజరుకావాలని కోరారు. అందుకు కేసీఆర్ ఒప్పుకోలేదు. ఆయనకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టుకు వెళ్లారు. దాంతో సుప్రీంకోర్టులో కేసీఆర్ వాదనకు బలం చేకూరింది. దీంతో నరసింహారెడ్డి విచారణ కమిటీ నుంచి వైదొలిగారు. అయితే.. ఇప్పుడు ప్రభుత్వం జస్టిస్ లోకూర్‌ని నియమించింది కాబట్టి.. ఆయన ఏం చేస్తారన్నది ఆసక్తిగా మారింది. ఎందుకంటే ఇప్పటికే దాదాపుగా కమిషన్ విచారణ పూర్తయింది. మరి ఇప్పటికి వరకు జరిగిన విచారణను లోకూర్ కొనసాగిస్తారా..? మళ్లీ మొదటి నుంచి విచారణ స్టార్ట్ చేస్తారా? లేదంటే గత ఛైర్మన్ జస్టిస్ నరసింహారెడ్డి మాదిరిగానే కేసీఆర్‌ని కమిషన్ ముందు హాజరు కావాలని కోరతారా అనేది హాట్ టాపిక్‌గా మారింది.

## సొంత గూటికి చేరిన గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్



కాంగ్రెస్‌కు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి షాక్ ఇచ్చారు. తిరిగి బీఆర్ఎస్ గూటివైపే ఆయన అడుగులు పడుతున్నాయి. ఇవాళ అసెంబ్లీలో కేటీఆర్‌తో సమావేశమయ్యారు కృష్ణమోహన్ రెడ్డి. ఈ నెల 6న కాంగ్రెస్‌లో చేరిన కృష్ణ మోహన్ ఇప్పుడు దాన్ని ఖండిస్తున్నారు. తాను ఇప్పటికే బీఆర్ఎస్‌లోనే ఉన్నానని, పార్టీ మారలేదని స్పష్టం చేస్తున్నారు. తాను కాంగ్రెస్ కండువా కప్పుకోలేదని, ఆరోజు తన మెడలో ఉన్నది దేవుడి గుడికి సంబంధించిన కండువా అని కొత్త వాదన వినిపించారు. త్వరలోనే తాను కేసీఆర్‌ను కూడా కలుస్తానని చెప్తున్నారు. పార్టీ మారిన కృష్ణమోహన్‌రెడ్డి ఎందుకు యూటర్న్ తీసుకున్నారు.. నియోజకవర్గంలో కాంగ్రెస్ శ్రేణులతో ఆయన వర్గం కలుపుకుని వెళ్లడంలో ఏమైనా ఇబ్బంది వచ్చిందా.. మరేదైనా కారణమా అనే దానిపై క్లారిటీ రావాల్సి ఉంది.

## మా జిల్లాను మహారాష్ట్రాలో కలిపేయండి

### అసెంబ్లీ సాక్షిగా సిర్పూర్ ఎమ్మెల్యే ఆవేదన.!




దశాబ్దాలు గడిచిన మా ప్రాంతం అభివృద్ధికి నోచుకోవడం లేదని.. స్వరాష్ట్రం సిద్ధించిన ఇంకా తమ ప్రాంతం అభివృద్ధికి అట్టడుగున ఉండిపోయిందని.. గత దశాబ్ద కాలంలో అభివృద్ధికి నిధులుఇవ్వలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కూడా మార్పు రాలేదని.. ఇప్పుడుకూడా నిధులు కేటాయించని పక్షంలో తమ కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాను మహారాష్ట్రలో కలిపేయండంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు సిర్పూర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు. సాగునీటి రంగం, సివిల్ సప్లైస్ పై జరిగిన పద్దుల చర్చ సందర్భంగా మాట్లాడిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.. వెనుకబడిన తమ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాకు నిధులు కేటాయించని పక్షంలో పక్కనే ఉన్న మహారాష్ట్రలో తమ జిల్లాను కలిపేయమని డిమాండ్ చేశారు. తమ ఆవేదనను సభ ముందు ఉంచే ప్రయత్నం చేస్తున్నామని, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం శాసనసభ కమిటీ వేయాలని, వెనకబాటుతనంపై అధ్యయన మరియు పరిష్కార మార్గాలు సూచించాలని కోరారు. తమ నియోజక వర్గానికి వర ప్రదాని అయిన ప్రాణహిత తుమ్మిడి హెట్టి వద్ద డా.బి.ఆర్ అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు నిర్మించాలని, జగన్నాథ్ పూర్ ప్రాజెక్టు, అడ ప్రాజెక్టు కాలువల పనులను వెంటనే పూర్తిచేయాలని , పిపిరావు ప్రాజెక్టు పూడిక తీసి 11 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వం కేవలం దక్షిణ తెలంగాణకు నీళ్లు తరలించి ఉత్తర తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని, వాటిని సవరించాలని కోరారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పలు రోడ్ల నిర్మాణం కోసం రూ.12 కోట్ల నిధులు అటవీ శాఖకు చెల్లించాలని కోరారు. ఇవేమి ఇవ్వలేని పక్షంలో తెలంగాణ నుండి కొమురంభీం జిల్లాను మహారాష్ట్ర లో కలిపేయాలని.. కనీసం ఆ రాష్ట్రంలో చేరితే అయిన మా ప్రాంతం అభివృద్ధి చెందుతుందేమో అని ఆవేదన వ్యక్తం చేశారు.

# వయనాడ్ విలయం - 600 మంది కార్మికులు గల్లంతు

## 64 మంది మృతి: అంతకంతకూ మరణాలు

## నాలుగే.. నాలుగు గంటల్లో అంతా ఊడ్చేసింది





ప్రకృతి ప్రకోపానికి కేరళలోని వయనాడ్ జిల్లా అతలాకుతలమైన విషయం తెలిసిందే. గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జిల్లాలోని మెప్పడి సమీపంలో మంగళవారం తెల్లవారుజామున కొండచరియలు విరిగిపడి.. సుమారు 89 మంది జలసమాధి అయ్యారు. ఆ ప్రాంతంలోని గ్రామాలకు గ్రామాలే వరద ప్రవాహానికి తుడిచిపెట్టుకుపోయాయి. ఈ క్రమంలో ఆ ప్రాంతంలో నివాసం ఉంటున్న వందలాది మంది వలస కార్మికులు గల్లంతైనట్లు తెలిసింది. ఈ ప్రకృతి విలయానికి ముందక్కాయి (%వీబఅఝుఎఝుఉ%), చూరల్ మాలా , అత్తమాల, నూల్‌పుజా గ్రామాలు పూర్తిగా దెబ్బతిన్న విషయం తెలిసిందే. అయితే, మందక్కాయి ప్రాంతంలోని విస్తారమైన టీ, కాఫీ, యాలకుల తోటల్లో పనిచేసేందుకు పలు రాష్ట్రాల నుంచి కార్మికులు తరలివస్తుంటారు. ఇలా పశ్చిమ బెంగాల్, అస్సాం రాష్ట్రాల నుంచి 600 మంది కార్మికులు ముందక్కాయి ప్రాంతానికి వచ్చి అక్కడే నివాసం ఉంటున్నారు. వీరంతా హారిసన్స్ మలయాళం ప్లాంటేషన్ లిమిటెడ్‌లో పనిచేస్తున్నారు. అయితే, కొండచరియలు విరిగిపడిన అనంతరం వారందరి ఆచూకీ కనిపించకుండా పోయింది. రోడ్లు, వంతెనలు కొట్టుకుపోవడానికి తోడు మొబైల్ నెట్‌వర్క్ కూడా పనిచేయకపోవడంతో కార్మికులను చేరుకోలేకపోతున్నట్లు కంపెనీ అధికారి ఒకరు తెలిపారు. హెచ్ఎమ్ఎల్ జనరల్ మేనేజర్ బెనిల్ జాన్ మాట్లాడుతూ.. 'మా కార్మికులతో ఇప్పటి వరకూ సంప్రదించలేకపోయాం. దీనికి తోడు మొబైల్ ఫోన్ నెట్‌వర్క్‌లు కూడా పనిచేయడం లేదు' అని తెలిపారు. మరోవైపు ఆ ప్రాంతంలో 65 కుటుంబాలు నివసించే నాలుగు లైన్ ఇళ్లు విపత్తులో కొట్టుకుపోయినట్లు స్థానికులు చెబుతున్నారు. ఇప్పటి వరకూ కంపెనీకి చెందిన ఐదుగురు సిబ్బంది మృతదేహాలను రెస్క్యూ టీమ్ వెలికితీసింది. ఆ మృతదేహాలు కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్ గిరీష్, ఆయన భార్య, మరో ముగ్గురు కార్మికులివిగా హారిసన్స్ మలయాళం లిమిటెడ్ జనరల్ మేనేజర్ సునీల్ జాన్ తెలిపారు. హెచ్ఎంఎల్ గ్రూపు ఆధ్వర్యంలోని సెంటినెల్ రాక్ ఎస్టేట్‌లోని తొమ్మిది మంది ఉద్యోగుల క్వార్టర్‌లు కూడా కొట్టుకుపోయాయినట్లు ఆయన వెల్లడించారు. కొండ చరియలు భారీగా విరిగిపడ్డాయి.. చూస్తుండగానే మూడు ప్రాంతాలు కనుమరుగైపోయాయి.. ఓ వైపు కొండ చరియలు విరిగిపడటం .. మరోవైపు వరద ప్రవాహం పోటెత్తడంతో వందలాది ఇళ్లు నామరూపాల్లేకుండా కొట్టుకుపోయాయి. వందలాది మంది ప్రజలు కూడా గల్లంతయ్యారు. కేరళలోని వయనాడులో కొండచరియలు విరిగిపడిన ఘటనలో మృతుల సంఖ్య 107కి చేరింది.. శిథిలాల కింద వందలాది మంది చిక్కుకుపోయారు.. దీంతో అధికారులు సహాయక చర్యలను వేగవంతం చేశారు.. స్థానిక మసీదులో తాత్కాలిక ఆస్పత్రిని ఏర్పాటు చేశారు. లోక్‌సభలో విపక్ష నేత రాహుల్‌గాంధీతో పాటు ప్రియాంకాగాంధీ వయనాడు బయలుదేరారు. సహాయక చర్యలను రాహుల్ స్వయంగా పర్యవేక్షిస్తారు. ఇప్పటిదాకా 250 మందిని సహాయక బృందాలు రక్షించాయి. ఈ పరిస్థితుల్లో కేరళకు రెండు ఆర్మీ కాలమ్స్‌ని కేంద్రం పంపించింది. అదేవిధంగా కేంద్రమంత్రి జార్జి కురియన్‌ని కేరళకు పంపించారు ప్రధాని మోదీ. మృతుల కుటుంబాలకు రెండు లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. మరోవైపు మిగ్ 17, ధృవ్ హెలికాప్టర్లను ఎయిర్‌ఫోర్స్ రంగంలోకి దించింది. కేరళలో సహాయకచర్యల కోసం ఐదుకోట్ల రూపాయలను విడుదల చేస్తున్నట్లు తమిళనాడు సీఎం స్టాలిన్ ప్రకటించారు. ఎన్డీఆర్ఎఫ్‌తో పాటు ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయి. శిథిలాల నుంచి మృతదేహాలను వెలికితీయడం పెద్దసవాల్‌గా మారింది. వయనాడుతో పాటు కేరళ లోని కోలికోడ్, త్రిసూర్, పాలక్కాడ్‌లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. పలుచోట్ల వంతెనలు కుప్పకూలాయి..ఇళ్లు ధ్వంసమయ్యాయి. చర్చిలతో పాటు ప్రార్థనా స్థలాల్లోకి కూడా వరదనీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షాల కారణంగా రెండు రోజుల పాటు ప్రభుత్వ కార్యక్రమాలను రద్దు చేశారు. ఆప్తుల జాడ తెలియక చాలామంది అల్లాడిపోతున్నారు. ముండక్కై గ్రామం లోనే వందలాది ఇళ్లు ధ్వంసమయ్యాయి. వయనాడ్ జిల్లాలోని మెప్పడి దగ్గర్లోని గ్రామం వరద బీభత్సానికి కొట్టుకుపోయింది. గత రాత్రి మెప్పడి ప్రాంత వాసులకు కాళరాత్రి అయింది. ముండక్కాయ్, చూరామల, అట్టమల, నూల్‌పుళ వంటి అందమైన గ్రామాలు, ఇప్పుడు శవాలదిబ్బలుగా మారాయి. ఈ ఘటనను జాతీయ విపత్తుగా ప్రకటించాలని రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యురాలు జెబీ హిషామ్ డిమాండ్ చేశారు. కుటుంబాలకు కుటుంబాలే కొట్టుకుపోయాయని ఆమె చెప్పారు. తక్షణ సాయంగా ఐదువేల కోట్ల రూపాయలను ప్రకటించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. కేరళకు వెంటనే సాయం అందించాలని లోక్‌సభలో విపక్షనేత రాహుల్‌గాంధీ కోరారు. కొండచరియలు విరిగిపడి, వరదముప్పు ఉండే ప్రాంతాలను మ్యాపింగ్ చేయాలని ఆయన కేంద్రప్రభుత్వాన్ని కోరారు. అయితే కేరళను ఆదుకోవడానికి అన్నిచర్యలు చేపడుతున్నట్లు కేంద్రమంత్రి కిరణ్ రిజిజు చెప్పారు. ప్రధాని మోదీ ఆదేశాలతో కేంద్రమంత్రి జార్జి కురియన్ కేరళకు వెళ్లినట్లు చెప్పారు.

## బీఆర్ఎస్ పార్టీపై మంత్రి సీతక్క తీవ్ర విమర్శలు

హైదరాబాద్ జూలై 30 : బీఆర్ఎస్ పార్టీపై మంత్రి సీతక్క తీవ్ర విమర్శలు చేశారు. గత పదేళ్లు అధికారంలో ఉండి ఎస్టీలకు ఏం చేశారు? అని సీతక్క మండిపడ్డారు. అసెంబ్లీ సమావేశాలు సందర్భంగా సభలో మాట్లాడిన సీతక్క.. ఎస్టీలకు పోడు భూముల చట్టం ద్వారా 2006లో లబ్ధి కలిగించామని చెప్పారు. పదేళ్లు అధికారంలో ఉన్నా ఎస్టీలకు మీరేమి చేయలేదని విమర్శించారు. "మీ పదేళ్ల పాలనలో ఎంతమంది ఎస్టీలకు ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలి?. బీఆర్ఎస్ పాలనలో ఎస్టీలకు ఎలాంటి సౌకర్యాలు కల్పించలేదు. నా తల్లిదండ్రులకు చట్ట ప్రకారంమే పోడు భూముల హక్కు వచ్చింది. అడవిని ఆధారంగా చేసుకుని బతికే కుటుంబాలు మావి" అని అన్నారు.

# తెలంగాణ నుండి ఫోకస్

తెలుగు దినపత్రిక

బుధవారం, జులై 31, 2024


## వరద నీటిని ఒడిసి పట్టేది ఎన్నడూ

దేశంలో అతివృష్టి లేకుంటే అనావృష్టి. నిన్నమొన్నటి వరకు రుతుపవనాలు కోసం నిరీక్షించి విసిగిపోగా ఇప్పుడు ఎడతెరిపిలేని కుంభవృష్టితో మునిగితేలవలసి వస్తోంది. గత కొన్ని రోజులుగా అసోం, మహారాష్ట్ర, ఉత్తరాఖండ్ , హిమాచల్‌ప్రదేశ్ తదితర రాష్ట్రాలు వర్షాల బీభత్సాన్ని ఎదుర్కొంటున్నాయి. ముఖ్యంగా మహారాష్ట్రలో గత వారం రోజులుగా భారీగా వర్షాలు కురుస్తున్నాయి. ప్రాణనష్టం, ఆస్తుల నష్టం సంభవిస్తోంది. 2019లో రుతుపవనాల వల్ల వచ్చే భారీ వర్షాలు, వరదల కారణంగా దేశం మొత్తం మీద రూ. 57,000 కోట్ల వరకు నష్టం ఏర్పడగా, ఒక్క తమిళనాడులోనే రూ. 26,000 కోట్ల వరకు నష్టం జరిగింది. దాదాపు 13 రాష్ట్రాలు వరద నీటిలో తేలియాడాయి. ఇంత జరిగినా వరద నీటిని మళ్లించి పదిలపర్చుకునే విధానాలు దేశంలో లేకపోవడం పెద్దలోపం. కుంభవృష్టితో రిజర్వాయర్లలో నీరు ప్రమాదస్థాయి దాటిపోతుండడంతో గేట్లు బార్లాతెరిచి వరదనీటిని బయటకు పంపవలసి వస్తోంది. ఆ నీరంతా వృథాగా సముద్రం పాలవుతుందే తప్ప నిల్వ చేసుకోలేకపోతున్నాం. స్తారంగా వానలు కురిశాయి. గోదావరి ఉప్పొంగి ప్రవహించింది. అయినా నీటి వనరులు పూర్తి స్థాయిలో నిండలేదు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు పంటలకు జీవం పోసినప్పటికీ భవిష్యత్తులో ఎలా ఉంటుందన్న ఆందోళనలో రైతులు ఉన్నారు. ఈ సీజన్‌లో నీటి వనరులు పూర్తి స్థాయిలో నిండి ఉంటే వానాకాలం సీజన్ పంటలపై ధైర్యంగా ఉండే అవకాశం ఉంటుందని రైతులు అభిప్రాయపడుతున్నారు. మళ్లీ వేసవిలో నీటి వనరులు ఎండిపోయి అల్లాడిపోవలసి వస్తోంది. ఇప్పుడు భారీగాచేరుతున్న వరద నీటిని నిల్వచేసుకోలేమా? ఈ మేరకు ప్రభుత్వాలు ఎందుకు ప్రయత్నాలు చేయడం లేదు? అన్న ప్రశ్నలు వెంటాడుతున్నాయి. దేశం లో నాలుగు మాసాల వ్యవధిలో 80% వర్షపాతం ద్వారా నీరు సమకూరుతుంది. అయితే వాతావరణ మార్పుల వల్ల రుతుపవనాల సమయంలో చాలా తక్కువ వ్యవధిలో ఎడతెరిపిలేని వర్షపాతం సంభవించి వరదలు ముంచెత్తుకు వస్తున్నాయి. జులై 25 వరకు వరద ప్రవాహం రిజర్వాయర్లలో ఎంత చేరిందో ఎంత బయటకు వృథాగా సముద్రం పాలయిందో పరిశీలిస్తే చాలా వరకు నీటిని ఆదా చేసుకోలేకపోతున్నామన్న ఆవేదన కలగక మానదు. ఉదాహరణకు గోదావరిలో ప్రాణహిత, ఇంద్రావతి, శబరి, సీలేరు నుంచి భారీగా ప్రవాహం రావడంతో ధవళేశ్వరం నుంచి 13.17 లక్షల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడిచిపెట్టవలసి వచ్చింది. 24 వతేదీ వరకు 393 టిఎంసిలు సముద్రం లోకి చేరగా, 25వ తేదీ నాటికి మరో 125 టిఎంసిలు సముద్రం లోకి చేరాయి. తుంగభద్ర డ్యామ్ గేట్లు ఎత్తి 18,746 క్యూసెక్కుల నీటిని బయటకు విడిచిపెట్టారు. సెంట్రల్ వాటర్ కమిషన్ డేటా ప్రకారం ప్రాజెక్టుల ద్వారా నీటి నిల్వ సామర్థం 257 బిలియన్ క్యూబిక్ మీటర్ల (బిఎంసి) నుంచి 325 బిలియన్ క్యూబిక్ మీటర్ల వరకు ఉంటోంది.సగటు వార్షిక వర్షపాతం 3880 బిలియన్ క్యూబిక్ మీటర్లుగా పరిగణిస్తే దాదాపు 2000 బిలియన్ క్యూబిక్ మీటర్ల వరకు వర్షపాతం నీరు నిల్వకాకుండా వృథాగా పోతోంది. దాదాపు 50 ఏళ్ల తరువాత ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో గత మార్చిలో ప్రపంచ నీటి సదస్సులో ప్రాజెక్టుల బలోపేతం పైన, నీటి నిల్వపైన చర్చలు జరిగాయి. నీటి సంరక్షణ, భద్రతపై అమలు చేయాల్సిన కార్యాచరణ పైనా భారత్‌తోపాటు దాదాపు 164 దేశాల ప్రభుత్వాలు ప్రతిపాదనలు సమర్పించాయి. మరి ఈ ప్రతిపాదనలు ఎంతవరకు కార్యాచరణలోకి వస్తాయో ఆలోచించాల్సిందే. భారీ వర్షాల వల్ల ముంచుకొచ్చిన వరద నీటిని క్రమబద్ధీకరించి నిల్వ చేసుకునే ఏర్పాట్లు లోపిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో 'నీటిని పదిలపరుచు సద్వినియోగించు' అనే లక్ష్యాన్ని నెరవేర్చడానికి ప్రయత్నించక తప్పదు. వర్షాలు, వరదల వల్ల తీర మైదానాలు రీఛార్జి అవుతుంటాయి. అలా రీఛార్జి అయ్యే నీటి కన్నా ఎక్కువగా తోడేస్తే అవి మురికి నీళ్లుగా మారతాయి.అత్యంత విలువైన జలసిరి నశించక తప్పదు. నగరాలు, పట్టణాల్లో, పరిశ్రమల్లో వ్యవసాయంలో అవసరాలకు మించి నీటిని విచక్షణారహితంగా తోడేయడంతో నదులు ప్రవాహం తగ్గి క్షీణిస్తున్నాయి. ఉదాహరణకు తమిళనాడులోని తమిళ బరణి నది తిరునల్వేలి, తూతుకుడి, నగరాల మీదుగా 100 కిమీ పొడవునా ప్రవహిస్తోంది. ఈ రెండు నగరాల జనాభా మిలియన్‌కు పైగా ఉంటుంది. రోజుకు ఒక్కొక్కరికి తలసరి 100 లీటర్ల నీరు అవసరం అవుతుంది. నది ఒడ్డున కట్టడాల ప్రాంతాన్ని మినహాయిస్తే 75 కిమీ వరకే నది ప్రవహిస్తోంది. నదికి రెండు వైపులా కిలోమీటరు పరిధిలో స్వచ్ఛమైన నీటిని పదిలం చేయవచ్చు.ఈ నదీ ప్రవాహప్రాంతం (75కిమీ) 50% వరకు వాన నీటిని గ్రహిస్తుంది. అంటే ఏటా 100 సెం.మీ వంతున వర్షపాతాన్ని గ్రహిస్తుందని చెప్పవచ్చు. రుతుపవనాల సమయంలో వరదకు నీటిమట్టం 4 మీటర్ల వరకు పెరిగి ప్రవాహ ప్రాంత మైదానంలో 3 మీటర్ల లోతున నీరు ఇంకుతుంది. దీని వల్ల 15 నుంచి 50% పరిమాణంలో నీటి లభ్యత చేకూరుతుంది. ఈ విధంగా పట్టణ అవసరాలకు ఈ నీరే ఉపయోగపడుతుంది. కానీ ప్రవాహమైదానంలో కట్టడాలు అక్రమంగా పుట్టుకొస్తున్నాయి. ఫలితంగా నీటి సమస్య ఎదురయ్యే పరిస్థితులు నెలకొంటున్నాయి.

# ఊపందుకున్న సాగు

## ప్రాజెక్టుల్లో పెరుగుతున్న జలాలు

## ఎస్సారెస్పీలో 34 టీఎంసీలకు చేరిక



కరీంనగర్ : వర్షాభావ పరిస్థితులతో ఆందోళన చెందిన జిల్లా రైతన్నలు ఇప్పుడిప్పుడే వానాకాలం సాగుపై ఆశలు పెంచుకున్నారు. ప్రాజెక్టులు ఇంకా పూర్తిగా జలకళ సంతరించుకోక పోయినా క్రమేపీ చేరుతున్న వరదతో సాగుకు ఢోకా లేదని భావిస్తున్నారు. గడిచిన తొమ్మిది రోజులుగా కురుస్తున్న వర్షాలతో చెరువులు, కుంటల్లోకి నీరు వచ్చి చేరగా నాట్లు వేయడం ముమ్మరం చేశారు. ఈ వానాకాలం జిల్లాలో 2.75 లక్షల ఎకరాలలో వరి సాగు జరుగుతుందని అంచనా వేసిన జిల్లా వ్యవసాయశాఖ అందుకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులను అందుబాటులో ఉంచేలా కార్యాచరణ సిద్ధం చేసి అమలు చేస్తున్నది. జూన్ రెండవ వారం నుంచి వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ ప్రకటించినా జూన్ 15 నుంచి జూలై 15 వరకు పూర్తిగా వానలు లేకుండా పోవడంతో వర్షాభావ పరిస్థితులు తప్పవా అని ఆందోళన చెందారు. వరుసగా జూలై 17 నుంచి ఏర్పడిన రెండు అల్పపీడనాల కారణంగా వరి నాట్లు వేసుకునేందుకు అవసరమైన నీరు అందేలా వర్షాలు కురిశాయి. జూన్ ప్రారంభం నుంచి జూలై 26 వరకు సాధారణ వర్షాపాతం 350.6 మి.మీ. కాగా 527 మి.మీ వర్షపాతం నమోదైంది. గత సంవత్సరంతో పోలిస్తే ఇది 100 మి.మీ. తక్కువే అయినా వరి నాట్లకు ఉపయోగపడటంతో 1.10 లక్షల ఎకరాలలో రైతన్నలు నాట్లు పూర్తి చేశారు. మరో 15 రోజుల్లో 1.60 లక్షల ఎకరాలలో వరినాట్లు పూర్తవుతాయని అంచనా వేస్తున్నారు. జిల్లాలో ఎస్సారెస్పీ ఆయకట్టు 1.45 లక్షల ఎకరాలు కాగా మరో 1.45 లక్షల ఎకరాల్లో బావులు, చెరువుల ఆధారంగా వరి సాగు చేస్తారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు జిల్లాకు ప్రధాన జలవనరుగా ఉంది. ఈ ప్రాజెక్టు కింద నిజామాబాద్ నుంచి మొదలుకొని సూర్యాపేట జిల్లా వరకు 13.63 లక్షల ఎకరాలు సాగు అవుతాయి. 80.5 టీఎంసీల నీరు నిలువ ఉండాల్సిన ఈ ప్రాజెక్టు ఇటీవల వరకు నీరు లేకుండా పోయినా ప్రస్తుతం ఎగువ నుంచి వస్తున్న వరదతోపాటు స్థానికంగా కురుస్తున్న వర్షాల కారణంగా 33.85 టీఎంసీలకు చేరింది. వానాకాలం సాగు కోసం 60 నుంచి 70 టీఎంసీల నీరు అవసరం కాగా ఇప్పటికే 34 టీఎంసీల నీరు వచ్చి చేరడం రాబోయే రోజుల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ చెబుతుండడంతో రైతులు సాగుపై ఆశలు పెంచుకున్నారు. ఉమ్మడి జిల్లా పరిధిలో ఉన్న మరో ప్రధాన జలవనరులైన శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు పూర్తిస్థాయిలో జలకళ సంతరించుకున్నది. ఈ ప్రాజెక్టు నీటి నిలువ సామర్థ్యం 20.175 టీఎంసీలు కాగా, ఇప్పటికే 17.813 టీఎంసీల నీరు వచ్చి చేరింది. ప్రాజెక్టు క్యాచ్‌మెంట్ ఏరియా నుంచి అలాగే కడెం ప్రాజెక్టు నుంచి 16,081 క్యూసెక్కుల వరద నీరు వచ్చి ప్రాజెక్టులో చేరుతున్నది. ఈ నీటి ప్రవాహంతో రెండురోజుల్లోనే ప్రాజెక్టు పూర్తి నీటి మట్టానికి చేరుకొని గేట్లు తీసి నీటిని దిగువకు వదలాల్సిన పరిస్థితి వస్తుంది.

# లట్టుపల్లి పీహెచ్‌సీకి తాళం


## నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్య సిబ్బంది




బిజినేపల్లి, జూలై 29 : నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలంలోని లట్టుపల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)కు వివిధ ఆరోగ్య సమస్యలతో సోమవారం వెళ్లిన రోగులకు ఆసుపత్రికి తాళం వేసి ఉండటంతో ఆందోళనతో ఏమి చేయలేక కొందరు బిజినేపల్లికి పరుగు పెట్టారు.. మరికొందరు మూలుగుకుంటూ ఇంటికి తిరుగు ముఖం పట్టారు. అసలే వానాకాలం.. సీజనల్ వ్యా ధులు, అంటు వ్యాధులు ప్రబలి వైద్యం కోసం నిరుపేదలు ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తుంటారు. గిరి జన తండాల్లో ఉండే ప్రజలంటే చిన్నచూపో లేక వారికి ఏమైన ఎవరు అడుగుతారులే అనే ధీమానో కానీ సోమవారం వైద్య సిబ్బంది పీహెచ్‌సీకి తాళం వేశారు. పెద్ద వేములతండాకు చెందిన శారద అనే గిరి జన మహిళకు ఇంట్లోని పెంపుడు కుక్క కరవడం తో చికిత్స కోసం లట్టుపల్లి పీహెచ్‌సీకి వచ్చింది. ఆసుపత్రికి తాళం ఉండటంతో నేరుగా డీఎంహెచ్‌వో సుధాకర్‌లాల్‌కు ఫోన్ చేసి విషయం చెప్పింది. ఆసుపత్రికి తాళం వేయడం ఏమిటని విస్మయం వ్యక్తం చేసిన ఆయన వైద్య సిబ్బందిని పది ని మిషాల్లో పంపుతా నని చెప్పినట్లు బా ధితురాలు వాపోయింది. అలాగే నక్కలచెరువు తండాకు చెందిన రాజునాయక్ అనే యువ కుడిపై ఊర కుక్క దాడి చేసి తీవ్రంగా గాయపర్చ డంతో తండ్రితో కలిసి పక్కనే ఉన్న పీహెచ్‌సీకి వ చ్చాడు. ఆసుపత్రికి తాళం వేసి ఉండటంతో ఆసుపత్రి ఎందుకు కట్టారో అని తిట్టుకుంటూ బిజినే పల్లికి వెళ్లిపోయినట్లు ఆవేదన వ్యక్తం చేశారు.

# వికసించని మన పారిశ్రామిక భారతం!

వికసిత భారత్! దీని గురించి జరిగే ప్రచారం అంతా ఇంతా కాదు. సమావేశాలు, గోష్ఠులు, లక్ష్య ప్రకటనలు, విధానాల రూపకల్పనలు.. ఎటుచూసినా వికసిత భారత్ వైపే దేశం కదులుతున్నట్లుగా ప్రచారం హోరెత్తుతోంది. రాజకీయ దృష్టితో దీన్ని ప్రచారపటాటోపంగా కొట్టివేయటం తేలిక. భిన్న రాజకీయ దృక్పథంతో పెదవి విరవటమూ కష్టం కాదు. వీటికి మించి వికసిత భారత్ భావన సాధ్యాసాధ్యాలను అర్థం చేసుకోవాలంటే చాలా విషయాలను స్పృశించాలి. అందుకు మన ఆర్థికాభివృద్ధి చరిత్రలోకి వెళ్లాలి. అదెంత వేగంతో నడిచిందో చూడాలి. ఆ వేగం ఆశించిన రీతిలో కాకుండా అరకొరగా ఉంటే కారణాలను వెతకాలి. ఆర్థిక వికాసానికి, మేధో వికాసానికి సంబంధాలను చూడాలి. అసలు ఈ రెండిటికీ బంధనాల్లాంటివి ఉంటే అవెందుకు ఏర్పడ్డాయో విశ్లేషించాలి. మూడు రోజుల క్రితం దిల్లీలో నీతిఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ప్రధానమంత్రితో పాటు సీఎంలూ పాల్గొన్నారు. 2047 నాటికి మన ఆర్థిక వ్యవస్థ 30 ట్రిలియన్ డాలర్లకు చేరుకోవాలనే లక్ష్యానికి అనుగుణంగా విధానాలను రూపొందించుకుని, అడ్డంకులను తొలగించుకోవాలని సమావేశం అభిప్రాయపడింది. స్వాతంత్ర్యం పొందిన వందేళ్ల నాటికి (2047) మూడు అగ్రశ్రేణి ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఉండాలన్నదే వికసిత భారత లక్ష్యం. లక్ష్యం ఘనంగా పెట్టుకోవటంలో తప్పులేదు. 1950 నాటికి ఆర్థికంగా భారత్‌తో సమానస్థాయిలో ఉన్న కొన్ని దేశాలు చాలా ముందుకు వెళ్లాయి. ఆగ్నేయాసియా, చైనాల ఆర్థిక చరిత్ర చూస్తే ఇదే అర్థం అవుతుంది. బంగ్లాదేశ్‌ను పరిశీలించినా కొన్ని రంగాల్లో ఆ దేశం ముందుకు వెళ్లింది. మానవాభివృద్ధికి సంబంధించిన అంశాల్లో ఇది స్పష్టంగా కనపడుతుంది. 2024లో బంగ్లాదేశ్ తలసరి జీడీపీ (స్థూల దేశీయోత్పత్తి) 2,529 డాలర్లు. దారిద్ర్యరేఖ (రోజుకు 2.15 డాలర్ల కంటే తక్కువ ఆదాయం) దిగువన అయిదు శాతం ప్రజలే ఉన్నారు. సగటు ఆయుర్దాయం 74 ఏళ్లు. శ్రామికశక్తిలో బంగ్లా మహిళల వాటా 43 శాతం ఉంది. ఆ దేశంతో పోల్చితే భౌగోళికంగా భారత్‌కు ఎన్నో అనుకూలతలు ఉన్నాయి. అయినా కొన్ని విషయాల్లో వెనుకబడే ఉంది. భారత్‌లో తలసరి జీడీపీ 2484.8 డాలర్లు ఉంటే, దారిద్ర్య రేఖకు దిగువున 12.9 శాతం (2021 నాటికి) ప్రజలు ఇప్పటికీ జీవిస్తున్నారు. మన సగటు ఆయుర్దాయం 68 ఏళ్లే. ఇక శ్రామికశక్తిలో మహిళల వాటా (37శాతం) బంగ్లాతో పోల్చితే తక్కువ. తాజా మానవాభివృద్ధి సూచికలో సైతం బంగ్లాదేశ్ కంటే (129) అయిదు పాయింట్లు (134) దిగువనే ఉన్నాం. ఇప్పుడు మరికొన్ని దేశాలను చూద్దాం. 1970ల నాటికి సింగపూర్ పరిస్థితి దయనీయంగా ఉండేది. ప్రస్తుతం ఆ దేశ వార్షిక తలసరి జీడీపీ 88450 డాలర్లు. మలేసియా కూడా మంచి స్థితిలోనే (13310) ఉంది. థాయిలాండ్ (7810), చైనా (13140), దక్షిణ కొరియా (34165), భూటాన్ (4010), ఐర్లండ్ (106,060), డొమినికన్ రిపబ్లిక్ (11170).. ఇట్లా ప్రత్యక్ష, పరోక్ష వలస పాలన నేపథ్యం ఉన్న దేశాలను తీసుకున్నా ఎంతో ముందుకు వెళ్లిన పరిస్థితి కనపడుతుంది. ఐర్లండ్‌కు 1922లో బ్రిటన్ నుంచి స్వేచ్ఛ లభించినా 1970ల వరకూ పేద దేశంగానే ఉండేది. ఆ తర్వాత బ్రిటన్‌ను అధిగమించింది. ప్రస్తుత ఐర్లండ్ తలసరి జీడీపీతో పోల్చితే బ్రిటన్ తలసరి జీడీపీ సగం కంటే తక్కువగానే ఉంది. అశించిన స్థాయిలో భారత్ గణనీయంగా ఆర్థికాభివృద్ధిని సాధించలేక పోవటానికి చాలా కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా పారిశ్రామిక అభివృద్ధిలో మనం పెట్టుకున్న లక్ష్యాలను సాధించలేదు. 1950ల నుంచి ఇప్పటి వరకూ జీడీపీలో పారిశ్రామిక రంగం వాటా 20 శాతానికి దాటిన సందర్భాలు అరుదనే చెప్పాలి. వాటా పెరగటం కంటే తరిగిన సంవత్సరాలు కూడా ఉన్నాయి. ఇప్పుడూ ఒకప్పుడూ అగ్రరాజ్యాలుగా ఉన్న దేశాలన్నీ పారిశ్రామిక రంగంలో గణనీయ అభివృద్ధిని సాధించిన తర్వాతే ఆ స్థాయికి చేరుకున్నాయి. 1950ల నుంచి పారిశ్రామికాభివృద్ధి పరంగా మనం సరైన గాడిలో నడిచిన సందర్భాలు చాలా తక్కువ. దీనిమీద ప్రముఖ ఆర్థికవేత్త సుమిత్ కె.మజుందార్ తన 'లాస్ట్ గ్లోరీ%-%ఇండియాస్ క్యాపిటలిజం స్టోరీ' అన్న పుస్తకంలో మంచి విశ్లేషణే చేశారు. 2013%-%2014 వరకూ సుమిత్ చేసిన పరిశీలనలో ఒకటి మాత్రం స్పష్టంగా వెల్లడైంది. 1950ల నుంచి 2013%-% 14 వరకూ అంటే 63 ఏళ్ల కాలంలో సేవలరంగమే ప్రధాన పాత్ర వహించింది. ఆ కాలం నాటి సేవల రంగం వార్షిక సగటు వాటా 48 శాతం ఉంది. ఆర్థిక సంస్కరణలతో (1991) సేవలరంగం మరింత ఊపందుకున్న మాట నిజమే. అంతకు ముందు కూడా దాని ప్రాధాన్యం తక్కువ కాదు. ఇక ఇదే కాలంలో పారిశ్రామికరంగం వార్షిక సగటు వాటా 18 శాతానికి మించలేదు. వ్యవసాయం వాటా 34 శాతం వరకూ ఉంది. 63 ఏళ్ల సగటును కాకుండా 2010 తర్వాత పరిస్థితినే తీసుకుంటే వ్యవసాయ రంగం వాటా (14శాతం) బాగా తగ్గిపోయింది. అదింకా క్షీణిస్తూనే ఉంది. దీనికి బదులు పారిశ్రామిక రంగం వాటా పెరిగిందా? అంటే అదీ లేదు. యథాప్రకారం సేవల రంగం (66శాతం) వాటానే విపరీతంగా పెరిగింది. స్పష్టంగా చెప్పుకోవాలంటే వ్యవసాయరంగ ఆధిక్యత నుంచి సేవలరంగం ప్రాబల్యంలోకి మన ఆర్థిక వ్యవస్థ అడుగుపెట్టింది. దీర్ఘ దృష్టితో చూస్తే దేశంలో పారిశ్రామిక రంగం ఎప్పుడూ ఆధిక్యతను ప్రదర్శించ లేదు. అందుకే పారిశ్రామికాభివృద్ధికి చేదోడువాదోడుగా నిలిచే మేధోవికాసమూ మనకు అరకొరగానే జరిగింది. శాస్త్ర సాంకేతిక రంగాల్లో మనదంటూ చెప్పుకోదగిన ప్రభావిత ఆవిష్కరణలూ కనపడలేదు. ఆ ఆవిష్కరణలతో సమాంతరంగా పెంపొందే శాస్త్రీయ ఆలోచనా విధానమూ సమగ్రంగా బలపడలేదు. వ్యవస్థీకృత రంగంలో కార్మికవర్గం గణనీయ శక్తిగా ఎదగలేదు. అభివృద్ధి చెందిన దేశాలన్నీ పారిశ్రామిక రంగాన్ని ఇబ్బడిముబ్బడిగా పెంచుకుని ఆర్థికంగా సుసంపన్నం అయిన తర్వాతే సేవల రంగాన్ని విస్తరించుకున్నాయి. బలమైన పారిశ్రామిక రంగం లేకుండా కేవలం సేవలరంగం ఆధిక్యతతో సుసంపన్నం అవుతామని అనుకోవటం ఇప్పటికీ ప్రశ్నార్థకమేనన్నది సుమిత్ మజుందార్ అభిప్రాయం. ఆదాయంలో భారత్ కంటే ముందున్న ఆసియా దేశాల్లో పారిశ్రామిక రంగం వాటా 40 శాతం దాకా ఉంది. ఉత్పాదక సామర్థ్యం కూడా చాలా మెరుగ్గా నమోదైంది. సాధించాలనుకున్న పారిశ్రామిక ఉత్పాదక సామర్థ్యంలో అయిదో వంతుకు కూడా భారత్ చేరుకోలేదు. అలా చేరుకుని ఉంటే మన జాతీయాదాయం ఎన్నో రెట్లు పెరిగేది. ఆర్థిక వ్యవస్థలో పారిశ్రామిక రంగం వాటా అయిదింట రెండు వంతులకు చేరుకుంటే మన పరిస్థితి భిన్నంగా ఉండేది. 11.5 ట్రిలియన్ డాలర్ల విలువైన ఆర్థిక వ్యవస్థకు ఎప్పుడో చేరుకుని ఉండే వారం. చైనాకు దరిదాపుల్లో నిలిచేవాళ్లం. సామర్థ్యం లోపించిన పారిశ్రామిక రంగంతో మనం ఆర్థికంగా చేరుకోగలిగిన స్థాయిలో 20 శాతం మాత్రమే సాధించగలిగాం. అనేక అభివృద్ధి కొలమానాల్లో భారత్ పేద దేశంగా ఉండటానికి ఇదే ప్రధాన కారణం. వివిధ పార్టీలకు చెందిన ప్రభుత్వాలు పారిశ్రామికాభివృద్ధి ప్రాధాన్యత గురించి చాలానే చెప్పాయి. పంచవర్ష ప్రణాళికల లక్ష్యాల్లోనూ ఇదే కనపడింది. చివరికి 1991 నాటి ఆర్థిక సంస్కరణల ప్రధాన లక్ష్యమూ ఘనమైన పారిశ్రామికాభివృద్ధిని సాధించటమే. ఆత్మనిర్భర్-మేకిన్ ఇండియా ప్రకటనల పరమార్థమూ అదే! ఇక ఉద్యోగ కల్పనలో వ్యవస్థీకృత పారిశ్రామిక రంగం వాటా చాలా తక్కువ. 2015 నాటికి ఒక శాతం జనాభానే ఈ రంగంలో ఉపాధిని పొందుతున్నారు. చిన్నాపెద్దా అన్ని కలిపి మొత్తంగా తయారీ రంగాన్ని తీసుకున్నా 13 మిలియన్ల మంది మాత్రమే అందులో ఉన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో పారిశ్రామిక ఉత్పాదక సామర్థ్యంలో కొంత మెరుగుదల కనిపించింది. కానీ ఆ తర్వాత 1960ల నుంచి 1980ల చివరి వరకూ ఆశించిన స్థాయిలో అది పెరగలేదు. ఆర్థిక సంస్కరణల తర్వాత కొంత ఎదుగుదల కనపడినా లక్ష్యాలకు చాలా దూరంలోనే ఉండిపోయింది. క్యాపిటలిజం అంటేనే




పారిశ్రామిక ఉత్పాదక సామర్థ్యాన్ని గణనీయంగా పెంచటం. ఇందులో వెనుకబడిన చోట పారిశ్రామిక పురోగతి సాధ్యం కాదు. ఈ పరిస్థితిలో గణనీయ మార్పు లేకుండా వికసిత భారత్ లక్ష్యాలు నెరవేరుతాయా? అన్నది పెద్ద ప్రశ్నార్థకమే! గరిష్ఠ లాభాల కోసమే వెంపర్లాడే ప్రైవేటు రంగం విశాల దృష్టితో జాతీయ అభివృద్ధికి తోడ్పడే రీతిలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయటం, కుల%-%మత రాగద్వేషాలకు అతీతంగా సమర్థతకు పెద్దపీట వేస్తూ సంస్థల నిర్వహణకు పూనుకుంటూనే 'మేక్ ఇన్ ఇండియా' అనేది ఎంతో కొంత వాస్తవరూపం దాల్చుతుంది. గత అనుభవాలనూ, మన ప్రైవేటు రంగం స్వభావాన్నీ దృష్టిలో ఉంచుకుని ఇదంత తేలికగా సాకారమయ్యే పరిస్థితి లేదని సుమిత్ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యానంతో ఏకీభవించకపోయినా ఆయన వ్యక్తంచేసిన సందేహాన్ని తేలికగా కొట్టిపారేయలేం. సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధి, నూతన ఆవిష్కరణల జోలికి వెళ్లకుండా, అమ్మకాలు%-%కొనుగోలు లావాదేవీలతో లాభాలు గడించాలన్న లక్షణం భారత వ్యాపారవర్గానికి వారసత్వంగా రావటం వల్ల కూడా పారిశ్రామిక రంగంలో పురోగతి సాధించలేక పోయామని సుమిత్ పేర్కొన్నారు. ఇక రాజకీయ వర్గంతో పాటు అధికారవర్గమూ ఆశ్రిత పెట్టుబడిదారులకు అండదండలు అందించింది. దీంతో పోటీ తత్వం దెబ్బతిని పారిశ్రామిక ఉత్పాదక సామర్థ్యాన్ని పెరగనీయకుండా చేసింది. పరిశ్రమల ప్రారంభానికి కఠినమైన రీతిలో లైసెన్స్, పర్మిట్ వ్యవస్థను అమలుపరచటం, ఉత్పత్తులకు కోటాలను ప్రభుత్వమే కఠోరంగా నిర్ణయించటంతో 1991కు ముందు పారిశ్రామిక రంగంలో నిజమైన పోటీలేకుండా చేసింది. ఆర్థిక సంస్కరణల అనంతరం ఆ పరిస్థితిలో కొంత మార్పు వచ్చినా ప్రభుత్వాన్ని ప్రభావితం చేసి అనుచిత లబ్ధినిపొందటం ఇంకా సాగుతూనే ఉంది. 75 ఏళ్ల చరిత్రను చూస్తే వికసిత భారత్ సాకారం కావటం అనేక సవాళ్లతో కూడినదిగా స్పష్టమవుతుంది. ఉత్పాదక సామర్థ్యానికి అడ్డుగా నిలుస్తున్న ఎన్నో జాడ్యాలను వదిలించుకోవాలి. పారిశ్రామిక, సమాచార సాంకేతిక విజ్ఞానంలో సొంతముద్రను వేయగలగాలి. గతమంతా ఘనమనుకునే సంకుచిత ధోరణికి స్వస్తిపలకాలి. బహుళ సంస్కృతుల సమాజాన్ని నిత్యం భయపెట్టే ఉన్మాద రాజకీయాలకు వీడ్కోలు చెప్పాలి.

# సర్కారీ ఉద్యోగులకు జీతాల టెన్షన్ ఆగస్టు 1వ తేదీ గడిచేది ఎలా



**విశాఖపట్టణం, జూలై :** ఏపీలో టీడీపీ కూటమి అత్యధిక మెజారిటీతో అధికారంలోకి వచ్చింది. వై నాట్ వన్ సెవంటీ ఫైవ్ ప్రభుత్వాన్ని 11 సీట్లకే పరిమితం చేసి..ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేసింది. తెలుగు తమ్ముళ్లు అంబరాన్నంటిన సంబరాలు చేసుకున్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంట్లో పండుగలా టీడీపీ కూటమి గెలుపు ను ఆస్వాదించారు. టీడీపీ నేత చంద్రబాబు ఫుల్ హ్యాపీ. కట్ చేస్తే చంద్రబాబు ప్రభుత్వానికి ఏపీ సమస్యల తోరణంతో స్వాగతం పలికింది. ఒక పక్క రాజధాని లేదు..పోలవరం పూర్తి కాలేదు. మరో పక్క ప్రభుత్వానికి ఆదాయం వచ్చే మార్గం మూసుకుపోయింది. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కట్టుకోవడానికే ఈ ఐదేళ్లు సరిపోయేలా ఉంది.ఖర్చులు నియంత్రించుకుంటూనే ఆదాయం పెంచుకుంటూ పోవాలి. అలాగని వచ్చీ రాగానే ట్యాక్సులు, కరెంట్ ఛార్జీలు పెంచితే ప్రజాగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుంది. వైసీపీ పాలనలో దాదాపు 9.74 లక్షల కోట్లు అప్పులు పేరుకుపోయాయి. దాదాపు ప్రభుత్వ ఆస్తులన్నీ కూడా తాకట్టులోనే ఉన్నాయి. ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వానికి అసలైన టాస్క్ ఆరంభమవబోతోంది. అది కూడా ఆగస్టు 1 రూపంలో. మొన్నటి ఎన్నికలలో చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలు అమలుచేస్తామని ప్రజలకు స్పష్టమైన హామీ ఇచ్చారు. అందులో భాగంగా నెలనెలా పెన్షన్లు సమయానికి అందించాలి. వైసీపీ పాలనలో మూడు వేల పెన్షన్ కాస్తా నాలుగువేలకు పెంచుతామని వాగ్దానం చేశారు చంద్రబాబు అది కూడా ఈ ఆర్థిక సంవత్సరంనుంచి ఇస్తామన్నారు. ఆ లెక్కన చూసుకుంటే ఏప్రిల్ నుంచి నెలకు వెయ్యి చొప్పున మొత్తం మూడు నెలలకు మూడు వేలు కలిపి ఆగస్టు పెన్షన్ తో కలిపి దాదాపు రూ.7 వేల పెన్షన్ అందించాల్సి ఉంటుంది. పైగా ఇదే నెలలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కూడా అందజేస్తామని అన్నారు. అలాగే నిరుద్యోగ భృతి ఇవన్నీ కూడా తప్పనిసరిగా ఆగస్టు నుంచే అమలు చేయాల్సి ఉంటుంది.ఇక ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీఖున జీతాలు వెయ్యవలసి ఉంటుంది. జగన్ సర్కార్ ప్రభుత్వ ఉద్యోగులను అలక్ష్యం చేసినందునే మొన్నటి ఎన్నికలలో ఓటమి చవిచూడాల్సి వచ్చింది. ఉద్యోగుల జీతాలే పెద్ద సమస్య అనుకుంటే ప్రభుత్వ ఉద్యోగంలో రిటైర్ అయినవారికి ఇవ్వాల్సిన గ్రాడ్యుటీ, పెన్షన్ పెద్ద సమస్యగా మారింది. ఇవేగాకుండా దివ్యాంగులకు, వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలుకు రూ.కోట్లలో నిధులు సమకూర్చుకోవాల్సి వస్తుంది. కేంద్రం ఇచ్చే నిధులు సమీకరించుకోవడాకిని సమయం పడుతుంది. ఈ ఆగస్టు గండం గడిచేదెలా అని నేతలు తలలు పట్టుకుంటున్నారు. వచ్చీ రాగానే జీతాలు లేట్ చేస్తే ప్రతిపక్ష హోదాలో జగన్ మామూలుగా రభస చేయడు. టీడీపీ ప్రభుత్వాన్ని ఎండగట్టేందుకు సిద్ధంగా ఉన్నాడు. ఎక్కడెక్కడ ప్రభుత్వ నిరర్థక భూములు ఉన్నాయో ఇంకా లెక్క తేలలేదు. కనీసం వాటిని అమ్మైనా నిధులు సమకూర్చుకోవచ్చు. ఆ అవకాశం కూడా లేదు.అయితే ఇప్పటికిప్పుడు ఈ గండం నుంచి బయటపడాలంటే ఒకటే మార్గం. రిజర్వ్ బ్యాంక్ వద్ద సెక్యూరిటీ డిపాజిట్ల రూపంలో కనీసం నాలుగయిదు వేల కోట్లు సమీకరించుకోగలిగితే ఆగస్టు సంక్షోభం నుంచి బయటపడొచ్చు అని సలహాలు ఇస్తున్నారు.తెలుగు దేశం పార్టీలో ఆగస్టు నెలలో తీవ్రమైన ఆటంకాలు వచ్చిపడ్డాయి. ఎన్టీఆర్ హయాం నుంచి కూడా ఆగస్టు నెలలోనే ఏదో ఒక అనర్థం జరుగుతోంది. ఇది ఆగస్టు సంక్షోభం అని కొందరు అంటుంటే..ఇదేదో పెద్ద సమస్య కాదు..బాబు తలుచుకుంటే ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, పెన్షన్లు తమ సర్కార్ కు పెద్ద సమస్యే కాదంటున్నాయి పార్టీ శ్రేణులు. బాబు అంటేనే భరోసా అని తెలుగు తమ్ముళ్లు సగర్వంగా చెప్పుకుంటున్నారు. ఎలాంటి సమస్యనైనా ఆయనకున్న అపార రాజకీయ అనుభవంతో ఇట్టే పరిష్కరిస్తారని అనుకుంటున్నారు ఏపీ ప్రజలు.

# నెల రోజుల పాటు పుష్కరిణి మూసివేత



**తిరుమల, జూలై :** తిరుమలకు వెళ్లే శ్రీవారి భక్తులు.. స్వామి వారి దర్శనానికి ముందు శ్రీవారి పుష్కరిణిలో (కోనేరు) స్నానం చేయడం ఆనవాయితీ. తలనీలాలు సమర్పించిన భక్తులతో పాటుగా ఇతర భక్తులు కూడా కోనేట్లో స్నానం చేసి శ్రీవారిని దర్శించుకుంటూ ఉంటారు. అయితే ఆగస్ట్ ఒకటో తేదీ నుంచి నెల రోజుల పాటు మీకు ఆ భాగ్యం దక్కకపోవచ్చు. తిరుమల శ్రీవారి ఆలయం వద్ద ఉన్న పుష్కరిణిని ఆగస్ట్ 1 నుంచి 31వ తేదీ వరకూ మూసివేయనున్నారు. ఈ నెల రోజుల పాటు శ్రీవారి భక్తులకు కోనేట్లో స్నానం చేసేందుకు వీలుండదు. ఈ విషయాన్ని టీటీడీ ఓ ప్రకటనలో తెలిపింది.శ్రీవారి పుష్కరిణిలో ఉన్న నీటిని పూర్తిగా తొలగించి, పైపులైన్ల మరమ్మతులు, సివిల్ పనులు చేసేందుకు నెల రోజుల పాటు పుష్కరిణిని మూసివేయనున్నట్లు టీటీడీ ఓ ప్రకటనలో తెలిపింది. ఈ నేపథ్యంలో నెల రోజులు పుష్కరిణి హారతి కార్యక్రమం ఉండదని తెలిపింది. శ్రీవారి పుష్కరిణిలో నీటిని నిల్వచేయరు. ఈ నీటిని శుద్ధి చేసి మళ్లీ ఉపయోగించుకునేందుకు రీసైక్లింగ్ వ్యవస్థను సైతం ఏర్పాటు చేసుకున్నారు. ఇక నిరంతరంగా నీటిని శుద్ధి చేస్తూ వినియోగిస్తూ ఉంటారు. అయితే శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా నెలరోజులు కోనేటిని మూసివేసి మరమ్మత్తులు చేపడుతూ ఉంటారు. ఇందులో భాగంగా మొదటి పది రోజులు కోనేట్లోని నీటిని తొలగిస్తారు. ఆ తర్వాత పదిరోజుల పాటు మరమ్మత్తులు చేపడతారు. ఆఖరి పదిరోజుల్లో నీటిని నింపే కార్యక్రమం ఉంటుంది. ఈ మొత్తం పనులను టీటీడీ వాటర్ వర్క్స్ విభాగం చేపడుతూ ఉంటుంది.కోదండరామస్వామి పవిత్రోత్సవాలకు అంకురార్పణ తిరుపతిలోని కోదండరామస్వామి ఆలయ పవిత్రోత్సవాలకు మంగళవారం సాయంత్రం అంకురార్పణ చేశారు. జులై 31 నుంచి ఆగస్ట్ 2 తేదీ వరకూ మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు నిర్వహించనున్నారు.ప్రతి ఏడాది మూడు రోజుల పాటు ఆలయంలో పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు పవిత్ర ప్రతిష్ట, రెండో రోజు పవిత్ర సమర్పణ, మూడో రోజు వైదిక కార్యక్రమాలు, పూర్ణాహుతి కార్యక్రమాలు ఉంటాయి. ఉత్సవాల్లో పాల్గొనాలనుకునే భక్తులు రూ.500 చెల్లించి పవిత్రోత్సవాల్లో పాల్గొనవచ్చని టీటీడీ తెలిపింది.

# సోషల్ మీడియాలో ఈవీఎం ప్రొడక్షన్స్ తెరపైకి కొత్త వాదనలు



**నెల్లూరు, జూలై :** ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం ఈవీఎంల పనితీరు, వాటిని హ్యాకింగ్ చేసి ఫలితాలను తారుమారు చేయవచ్చన్న బలమైన చర్చ నడుస్తోంది. ఇప్పటికే అభివృద్ధి చెందిన చాలా దేశాలు ఈవీఎంలను నిషేధించాయి. బ్యాలెట్ రూపంలోనే ఎన్నికలు నిర్వహిస్తున్నాయి. మనదేశంలో కూడా ఈవీఎంల పనితీరుపై అనుమానాలు ఉన్నాయి. కేంద్రంలో బిజెపి మూడోసారి అధికారంలోకి రావడానికి ఈవీఎంల హ్యాకింగ్ కారణమని విపక్షాలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. మొన్నటికి మొన్న ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఏకపక్ష విజయాన్ని సొంతం చేసుకుంది. 175 స్థానాలకు గాను 164 చోట్ల కూటమి అభ్యర్థులు గెలిచారు. తెలుగుదేశం ఒంటరిగా 135 స్థానాలు విజయం సాధించింది. 21 చోట్ల జనసేన, 8 చోట్ల బిజెపి అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా విజయం సాధించారు. వైసిపి కేవలం 11 స్థానాలకు మాత్రమే పరిమితం అయింది. వై నాట్ 175 అన్న నినాదంతో బరిలో దిగిన వైసీపీ దారుణ పరాజయాన్ని చవిచూసింది. హేమహేమీలు, బలమైన నియోజకవర్గాలను సైతం వదులుకోవాల్సి వచ్చింది.అప్పుడే మరోసారి ఈవీఎంల హ్యాకింగ్ అంశం తెరపైకి వచ్చింది. ఇన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన తర్వాత కూడా ప్రజలు తిరస్కరించాలంటే అనుమానంగా ఉందని జగన్ కామెంట్స్ చేశారు. ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రెడ్డి అయితే ఓ ఛానల్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హ్యాకింగ్ చేశారని తేల్చేశారు. దాదాపు వైసీపీ నేతలంతా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దీనికి కౌంటర్ ఇచ్చింది టిడిపి. 2019లో వైసీపీకి 151 స్థానాలు లభించాయి.అప్పుడు కూడా ఈవీఎంలను హ్యాకింగ్ చేశారా అంటూ ప్రశ్నించింది టిడిపి. దీంతో సోషల్ మీడియాలో ఇదో ఆసక్తికర అంశంగా మారింది.తెలుగు సినిమా రంగంలో ఏవీఎం ప్రొడక్షన్స్ కు మంచి పేరు ఉంది. తాజాగా ఈవీఎం ప్రొడక్షన్ అంటూ సోషల్ మీడియాలో వీడియోలు కనిపిస్తున్నాయి.అందులో సైకిల్ గుర్తు వేసి.. ఈవీఎంల హ్యాకింగ్ ద్వారా టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగలిగింది అంటూ రూపొందించిన వీడియో ఆకట్టుకుంటుంది. టిడిపి అనుకూల మీడియాలో డిబేట్లను అందులో పొందుపరిచారు. సంపూర్ణ విజయం ఎలా దక్కిందని ప్రజలు తనను అడుగుతున్నారని పవన్ చేసిన వ్యాఖ్యలను సైతం జత చేశారు. ఆ విజయం పై పవన్ కే నమ్మకం లేదన్నట్టు వీడియో దృశ్యాలను అందులో పొందుపరిచారు. అయితే అందులో విశేషమేమిటంటే..అవన్నీ 2019 ఎన్నికల ఫలితాల సమయంలో టిడిపి శ్రేణులు, అనుకూలమైన వారు ఈవీఎంల ట్యాంపరింగ్ పై అనుమానం వ్యక్తం చేసిన వీడియోలతో దానిని రూపొందించడం విశేషం.వాస్తవానికి ఈవీఎంల టెంపరింగ్ ఎప్పటినుంచో అనుమానాలు ఉన్నాయి. 2019 ఎన్నికల్లో బిజెపికి వ్యతిరేకంగా టిడిపి గళమెత్తిన సంగతి తెలిసిందే. ఆ ఎన్నికల్లో జాతీయస్థాయిలో బిజెపికి బంపర్ మెజారిటీ వచ్చింది. ఏపీలో వైసీపీ అద్భుత విజయాన్ని సొంతం చేసుకుంది. టిడిపి ఘోరంగా ఓడిపోయింది. ఆ సమయంలో సైతం చంద్రబాబుతో పాటు టిడిపి శ్రేణులు ట్యాంపరింగ్ చేసిందన్న అనుమానాలు వ్యక్తం చేశారు. 2024 ఎన్నికల్లో బిజెపికి బలం తగ్గింది. కానీ పెద్ద పార్టీగా అవతరించింది. ఏపీలో సైతం కూటమి బంపర్ మెజారిటీ సాధించింది.

# గ్రౌండ్ వర్క్ లో కృష్ణతేజ



**కాకినాడ, జూలై :** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పెషల్ రిక్వెస్ట్ మీద ఏపీకి వచ్చిన కేరళ కేడర్ ఐఏఎస్ మైలవరపు కృష్ణతేజ గ్రాండ్ వర్క్ షురూ చేశారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో కృష్ణతేజ రంగంలోకి దిగారు. పిఠాపురంలో సమస్యలు తెలుసుకునేందుకు ఏపీ పంచాయతీరాజ్, రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ కృష్ణతేజ డిప్యూటీ సీఎం నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. గ్రామాల్లో తాగునీరు, రోడ్లు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని పవన్ కళ్యాణ్ ఇదివరకే స్పష్టం చేశారు. గ్రామాల్లో సమస్యలపై ఫోకస్ చేసి, వారికి చేరువ అయి కష్టాలు తీర్చడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని పేర్కొన్నారు. అందులో భాగంగా ఐఏఎస్ కృష్ణతేజ ప్రధానంగా తాగునీటి సమస్య పై దృష్టిసారించారు. పిఠాపురం నియోజకవర్గంలోని గొల్లప్రోలు మండలం ఏకే మల్లవరంలో చెరువులో కలుషిత నీటి సమస్యపై ఫోకస్ చేశారు. చుట్టూ గోదావరి ఉన్నా, తాగేందుకు గుక్కెడు సురక్షితమైన మంచి నీళ్లు లేక అల్లాడిపోతున్న ఏకే మల్లవరం గ్రామస్తుల సమస్య తెలుసుకునేందుకు అక్కడికి వెళ్లారు కృష్ణతేజ. మల్లవరంలో చెరువుకు వెళ్లే దారి సైతం మొత్తం బురదతో నిండిపోయింది. అసలే వర్షాలు పడటంతో మురుగు పెరిగింది, మరోవైపు దుర్వాసన వస్తున్నా యువ ఐఏఎస్ కృష్ణతేజ ఆ బురదలోనే నడుచుకుంటూ వెళ్లి చెరువును పరిశీలించారు కృష్ణతేజ. చెరువు నిండా గుర్రపు డెక్క ఉండటంతో పాటు కలుషితంగా మారిన నీటిని తాగొద్దని గ్రామస్తులకు ఆయన సూచించారు. త్వరలోనే మల్లంచెరు చెరువు సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. బురదతో నిండిన రోడ్డు స్థానంలో రోడ్లు వేపించి సమస్యను పరిష్కరిస్తామని ఐఏఎస్ కృష్ణతేజ వారికి హామీ ఇచ్చారు.దశాబ్దాలుగా తమ గ్రామస్తులు ఈ మురికి నీటిని తాగుతున్నట్లు చెప్పడంతో అధికారికి షాకయ్యారు. ఇప్పుడు పవన్ కళ్యాణ్ పిఠాపురం నుంచి గెలిచి డిప్యూటీ సీఎం కావడంతో తమ సమస్యలు తీరతాయని స్థానికులు ధీమా వ్యక్తం చేశారు. పవన్ ఆదేశాలతో ఇలా ఐఏఎస్ స్థాయి అధికారులు తమ వద్దకు వచ్చి నేరుగా పరిశీలించటంతో తమకు నమ్మకం కలిగిందన్నారు. త్వరలోనే ఏకే మల్లవరం గ్రామస్తుల సమస్యలు పరిష్కారం కావాలని ఆశిద్దాం.

# పాలకొల్లు పట్టణంలో దొంగల హల్ చల్



**పాలకొల్లు :** పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పట్టణంలో పట్టపగలే దొంగలు హల్చల్ చేశారు. అనసూయ అనే వృద్ధురాలిపై పాశవికంగా దాడి చేసి ఆమెను తీవ్రంగా గాయపరిచి బంగారం దొంగిలించుకుపోయారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. బొండాడ వారి వీధిలో నివాసం ఉంటున్న కలిశెట్టి అనసూయ అనే వృద్ధురాలు భవనం కింది పోర్షణలో ఒంటరిగా ఉన్నా సమయం చూసుకొని ఇద్దరు దుండగులు ఒక్కసారిగా ఇంట్లోకి చొరబడి రాయితో ఆమె తలపై బలంగా కొట్టి తీవ్రంగా గాయపరిచారు. వెంటనే ఆమె మెడలోని గొలుసు, చెవి దిద్దులు, నాలుగు బంగారం గాజులు అపహరించుకుపోయారు. భవనం పైఅంతస్తులో ఉంటున్న ఆమె కూతురు, స్థానికులు కేకలు వేయగా వారు అక్కడి నుంచి పారిపోయారు. అనంతరం రంగంలో దిగిన పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. తీవ్రంగా గాయపడిన అనసూయను రాజమండ్రి ఆసుపత్రికి తరలించారు. క్లూస్ టీమ్స్ తో సహా సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి బాధిత కుటుంబంతో మాట్లాడి వివరాలు సేకరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇద్దరు వ్యక్తులు వృద్ధురాలను గాయపరిచినట్లు, బంగారం దొంగిలించినట్లు గుర్తించామని వారిని త్వరలోనే పట్టుకుంటామని అన్నారు...

# ఏపీలో జీతాలు? తెలంగాణలో పన్నులు..వీకెండ్ ఛలో హైదరాబాద్



**విజయవాడ, జూలై :** వాళ్లంతా ఆంధ్రప్రదేశ్ ప్రజలు చెల్లించిన పన్నులతో జీతాలు అందుకునే అధికారులు. కొందరు ఆలిండియా సర్వీస్ అధికారులైతే మరికొందరు స్టేట్ సర్వీస్ అధికారులు. రాష్ట్ర విభజన నేపథ్యంలో ఏపీ క్యాడర్ కోరుకుని వచ్చిన వారు కొందరైతే స్థానికత కారణంగా తప్పనిసరిగా రావాల్సి వచ్చిన వాళ్లు మరికొందరు. ఇక ఆలిండియా సర్వీస్ అధికారులకైతే యూపీఎస్సీ కేటాయింపుల్లో భాగంగా ఉమ్మడి రాష్ట్రానికి వచ్చిన వారే ఎక్కువ. దేశంలోని ఇతర రాష్ట్రాల నుంచి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన అధికారుల్లో చాలామంది 2014కు ముందే హైదరాబాద్‌లో స్థిరపడ్డారు.రాష్ట్ర విభజన తర్వాత అధికారుల విభజనలో భాగంగా చాలామంది అధికారులు బలవంతంగా, అయిష్టంగా, అసంతృప్తిగా ఏపీకి వచ్చారు. ఇలా వచ్చిన అధికారుల్లో చాలామంది వారంలో ఐదు రోజులు బలవంతంగా ఏపీలో గడపడానికి అలవాటు పడ్డారు. శుక్రవారం వస్తే చాలు బడి గంట మోగినట్టు వరుస పెట్టి ఎయిర్ పోర్ట్‌కు క్యూ కడతారు. మరికొందరు అధికారిక వాహనాల్లోనే హైదరాబాద్ వెళ్లిపోతారు. పదేళ్లుగా ఇదే తంతు ఏపీలో నడుస్తోంది.2014 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన టీడీపీ సారథ్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం 2014 డిసెంబర్‌లో విజయవాడ-గుంటూరు మధ్య కృష్ణానది తీరంలో రాజధాని ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించింది. అప్పటికి ఏపీ పాలనా వ్యవహారాలు హైదరాబాద్ కేంద్రంగానే సాగేవి. 2015లో భూసమీకరణ పూర్తి చేసి రాజధాని నిర్మాణ పనులు ప్రారంభించారు. 2016లో విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే సమయానికి అటుఇటుగా ఏపీ రాజధాని కార్యకలాపాలను విజయవాడకు తరలించారు.రాజధాని తరలింపుపై అయిష్టంగా ఉన్న ఉద్యోగుల్ని బుజ్జగించడానికి వారానికి ఐదు రోజుల పనిదినాలు, ఉచిత వసతి సదుపాయం కల్పించారు. దాదాపు ఎనిమిదేళ్లుగా ఈ సదుపాయాలు ఉద్యోగులకు కొనసాగుతున్నాయి. ఏపీ వాతావరణానికి అనుగుణంగా సెంట్రల్ ఏసీ ఆఫీసుల్ని ఉద్యోగులకు అందుబాటులోకి తెచ్చారు.2014లో రాష్ట్రవిభజన తర్వాత కేటాయింపుల్లో భాగంగా ఏపీకి వచ్చిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు మొదలుకుని సచివాలయాల్లో వివిధ హోదాల్లో సెక్రటరీల స్థాయి అధికారుల వరకు మెజార్టీ ఉద్యోగులు వీకెండ్ వస్తే హైదరాబాద్ వెళ్లిపోవడం అలవాటు చేసుకున్నారు. తిరిగి సోమవారం ఉదయం హైదరాబాద్‌లో బయలుదేరి ఆఫీసులకు రావడం చాలామందికి అలవాటుగా మారింది.చీఫ్ సెక్రటరీల నుంచి సాధారణ ఉద్యోగుల వరకు అందరి తీరు ఇలాగే ఉంది. హైదరాబాద్‌లో సొంతిళ్లు ఉండటం, పిల్లల చదువులు, మెరుగైన వైద్య సదుపాయాలు, పిల్లలకు శిక్షణ, ఉపాధి అవకాశాలు వంటి కారణాలతో చాలామంది ఎప్పటికి తమ గమ్యస్థానం హైదరాబాద్ అనే భావించేవారు. పదేళ్లలోపు సర్వీసు ఉన్న వారు రిటైర్ అయిపోతాం కాబట్టి ఇక్కడకు రావాల్సిన అవసరం లేదని భావించే వారు.పదేళ్లకు మించి సర్వీస్ ఉన్న వారు గత ప్రభుత్వంలో విశాఖపట్నం రాజధాని తరలింపు అన్నపుడు ఆందోళన చెందారు. విశాఖపట్నం వెళితే ప్రయాణ సమయాం ఎక్కువవుతుందని మదనపడ్డారు. ఆ తర్వాత రెండేళ్లు కోవిడ్‌తో గడిచిపోవడంతో ఉద్యోగులు ప్రశాంతంగా వారాంతాల్లో సొంతిళ్లకు వెళ్లి వచ్చేవారు. మూడు రాజధానుల ముచ్చట తీరకుండానే ప్రభుత్వం మారిపోవడంతో ఉద్యోగులు ఊపిరి పీల్చుకున్నారు.ప్రజల డబ్బుతో ప్రతి నెల జీతాలు తీసుకునే బ్యూరోక్రాట్లలో చాలామంది భవిష్యత్ గమ్యస్థానంగా హైదరాబాద్‌నే ఎంచుకున్నారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు మొదలుకుని గ్రూప్ 4 ఉద్యోగుల వరకు హైదరాబాద్‌లో స్థిరపడిన వారు అక్కడికి వెళ్లిపోడానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. వీరిలో గ్రూప్ 3, 4 ఉద్యోగుల్లో తప్పనిసరి పరిస్థితుల్లో తెలంగాణ స్థానికత కలిగి ఏపీలో పనిచేస్తున్న వారు దాదాపు 2వేల మంది వరకు ఉన్నారు.సర్వీస్ అధికారులు, గెజిటెడ్ అధికారుల్లో చాలామంది ఏపీపై పెద్దగా ఆసక్తి లేదు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల్లో కొత్తగా సర్వీసులో చేరిన వారిలో కూడా ఈ ధోరణి ఉంది.

# మీ శరీరంలో అణువణువు పిరికితనమే

## - అసెంబ్లీకి వెళ్లి పోరాడడం మీకు చేతకాదు జగన్ పై షర్మిల ఫైర్



**అమరావతి :** ఘాటైన విమర్శలతో రిప్లయ్ ఇచ్చిన షర్మిలఅందుకే మిమ్మల్ని అద్దంలో చూసుకోమని చెప్పింది అంటూ వ్యాఖ్యలు..జగన్ అసెంబ్లీకి వెళ్లకపోవడం తప్పు అని పునరుద్ఘాటనమీకు మీడియా పాయింటే ఎక్కువ అంటూ వ్యంగ్యంజగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీకి వచ్చి చంద్రబాబును నిలదీయాలని తాను చెబితే. అది చంద్రబాబుకు కొమ్ముకాసినట్టు మీకు అనిపిస్తోందా? అంటూ ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల మండిపడ్డారు. మీ మూర్ఖత్వానికి మిమ్మల్ని మ్యూజియంలో పెట్టాలి. అద్దంలో చూసుకోమని చెప్పింది అందుకే. మీకు చంద్రబాబు పిచ్చి పట్టుకుంది. అద్దంలో ఇప్పుడు కూడా మీకు చంద్రబాబే కనిపిస్తున్నట్టుంది అంటూ షర్మిల ఎద్దేవా చేశారు.సోషల్ మీడియాలో నన్ను అవమానించేంత ద్వేషం మీకుంది. అలాంటి ద్వేషం మాకు లేదు. కానీ తప్పును తప్పు అని చెప్పే ధైర్యం ఉంది. ఒక ప్రతిపక్షం మరో ప్రతిపక్షాన్ని ప్రశ్నించకూడదని ఎక్కడైనా ఉందా? తప్పు చేస్తే ఏ పార్టీనైనా ప్రశ్నించే అధికారం మాకుంది. అది అధికార పార్టీనా, లేక ప్రతిపక్షమా అన్నది ముఖ్యం కాదు. జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీకి వెళ్లకపోవడం తప్పు కాబట్టే తప్పు అని చెప్పాం. చట్ట సభను గౌరవించకపోవడం తప్పు కాబట్టే రాజీనామా చేయాలని అన్నాం.వైఎస్సార్ విగ్రహాలు కూల్చివేస్తే స్వయంగా అక్కడికి వచ్చి ధర్నా చేస్తానని అధికార పార్టీ వర్గాలను హెచ్చరించింది నేనే. మీరు అధికారంలోకి వచ్చాక ఎన్టీఆర్ విగ్రహాలు కూల్చకుండా ఉంటే ఇప్పుడీ పరిస్థితి వచ్చేది కాదు. మీరు అధికారంలో ఉన్నప్పుడు ఎన్టీఆర్ యూనివర్సిటీ పేరు మార్చకపోయి ఉంటే ఇవాళ వైఎస్సార్ కు ఇంత అవమానం జరిగి ఉండేది కాదు.వైసీపీలో వైఎస్సార్ ను, విజయమ్మను అవమానించినవారే పెద్దవాళ్లుగా చెలామణీ అవుతున్నారు కదా. వైసిపి లో వైయస్సార్ ని ఎప్పుడో వెళ్లగొట్టారు. ఇప్పుడు ఉన్నది కేవలం వై అంటే వైవీ సుబ్బారెడ్డి,ఎస్ సాయిరెడ్డి, ఆర్ అంటే రామకృష్ణారెడ్డి మాత్రమే.వైఎస్సార్ లాగా అసెంబ్లీలో పోరాడడం మీకు చేతకాదులే. మీకు మీడియా పాయింటే ఎక్కువ. మీ వ్యక్తిగత ప్రయోజనాల కోసం శరీరంలో అణువణువు పిరికితనం పెట్టుకున్న మీరు బీజేపీతో అక్రమసంబంధం పెట్టుకున్నారు.వైఎస్సార్ ను వ్యతిరేకించిన బీజేపీకి రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారు. మీ అహంకారమే మీ పతనానికి కారణం, అంటూ షర్మిల నిప్పులు చెరిగారు.చంద్రబాబు ఏజెంటుగా రాజకీయాలు చేసేవారికి, ప్రజల తరఫున ప్రతిక్షణం ఆలోచించేవారికి తేడా ఉంటుంది షర్మిల, అంటూ వైసీపీ చేసిన ట్వీట్ కు షర్మిల పైవిధంగా స్పందించారు.

# కేసీఆర్ నయా ప్లాన్



**హైదరాబాద్, జూలై :** బీఆర్ఎస్ పార్టీ కొత్త ప్రక్రియకు శ్రీకారం చుట్టనుంది. వరస ఓటములతో కుదేలయిపోయిన ఆ పార్టీ ఇక సంచలన నిర్ణయాలను తీసుకోవాలని భావిస్తుంది. లేకుంటే పార్టీ మనుగడ కష్టసాధ్యమని అగ్రనాయకత్వం గుర్తించినట్లుంది. అందుకోసమే బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ దీనిపై కసరత్తులు ప్రారంభించారని తెలిసింది. ప్రస్తుతం ఉన్న నాయకత్వాన్ని సమూలంగా మార్చాలని నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. అప్పుడే ప్రజలు కొంత పార్టీ వైపు మొగ్గుచూపే అవకాశాలున్నాయి. కొత్త వారికి అవకాశాలు కల్పిస్తే ప్రజల్లో వ్యతిరేకత ఉండదని, దీంతో పాటు న్యూ ఫేస్ లు జనం ముందుకు తేవడం వల్ల కొంత పాజిటివ్ వే లో వెళ్లవచ్చన్న వ్యూహంలో ఉన్నారు గులాబీ బాస్. బీఆర్ఎస్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయింది. తాము ఎన్ని సంక్షేమ పథకాలను అమలు చేసినా ప్రజల్లో ఎక్కడో అసంతృప్తి, అసహనం ఫలితాల ద్వారా వెల్లడయింది. స్థానిక నాయకత్వంపై అసంతృప్తి పార్టీ పరాజయానికి ఒక కారణంగా గుర్తించారు. వారు జనంలోకి పెద్దగా వెళ్లకపోవడంతో పాటు తమ అనుచరులకే ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు ముఖ్యమైన అనుచరులు గ్రామాల్లో చేసిన వీరంగం కూడా పార్టీ ఘోర పరాజయానికి కారణంగా భావిస్తున్నారు. అందుకే పార్లమెంటు ఎన్నికల్లోనూ ఒక్క స్థానం కూడా ప్రజలు ఇవ్వకుండా పక్కన కూర్చోబెట్టారు. ఇలాంటి పరిస్థితి బీఆర్ఎస్ ఆవిర్భావం తర్వాత ఎప్పుడూ లేదుకేసీఆర్ నాయకత్వంపై ఇప్పటికీ నమ్మకం ఉన్నప్పటికీ స్థానిక నాయకత్వం వల్ల రాజకీయంగా ఇబ్బందులు తప్పవని పార్టీ నాయకత్వం భావిస్తున్నారు అందుకోసమే నియోజకవర్గాల వారీగా కొత్త నేతలను ఎంపిక చేయాలన్న నిర్ణయానికి వచ్చారు. వారికి ఇన్ఛార్జి బాధ్యతలను ఇప్పటి నుంచే అప్పగించాలని యోచిస్తున్నారు. ఆర్థికంగా బలమైన నేతలతో పాటు సామాజికపరంగా కూడా పేరున్న నేతలను ఇన్ఛార్జులను నియమించాలన్న నిర్ణయానికి వచ్చారు. ఇప్పటికే దీనికి సంబంధించిన జాబితా తయారవుతుందని తెలిసింది. పార్టీ అధికారంలో లేకపోయినప్పటికీ ఒక్కొక్క నియోజకవర్గానికి ముగ్గురు నుంచి నలుగురు పేర్లను పరిశీలిస్తున్నట్లు తెలియవచ్చింది. సేవా భావం ఎక్కువగా ఉన్నవారితో పాటు ఎన్ఆర్ఐలు, స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను నిర్వహించేవారిని నేతలుగా ఎంపిక చేయాలని చూస్తున్నారు. పాత నేతలపై ఉన్న పేరు ఇప్పట్లో తొలగిపోయేలా లేదని గులాబీ బాస్ కూడా తనకు అందిన నివేదికల ద్వారా తెలుసుకుని ఆయన ఈ కొత్త మార్గాన్ని ఎంచుకున్నారు. ఎక్కువ నియోజకవర్గాల్లో అంటే దాదాపు ఎనభైకి పైగా నియోజకవర్గాల్లో ఇన్ఛార్జులను మార్చి కొత్త వారిని నియమించేందుకు సిద్ధమవుతున్నారని తెలిసింది. అంతా ఒకే అయితే జిల్లాల వారీగా పాతనేతలను పిలిపించి వారితో మాట్లాడిన తర్వాత గులాబీ బాస్ ఈ పేర్లను ఫైనల్ చేయనున్నట్లు తెలిసింది. అధికారంలోకి వచ్చిన తర్వాత పాత వారికి పదవులు ఇస్తామని చెప్పి ఒప్పించే ప్రయత్నం చేయాలన్న నిర్ణయానికి కూడా కేసీఆర్ వచ్చినట్లు తెలిసింది. మరి కేసీఆర్ నయా ప్లాన్ ఎంత మేరకు వర్క్ అవుట్ అవుతుందో చూడాలి మరి.

# ఆర్టీసీకి మరో 1325 బస్సులు

**హైదరాబాద్, జూలై :** తెలంగాణలో ప్రజా రవాణా వ్యవస్థకు పెరుగుతున్న ప్రయాణికుల తాకిడి నేపథ్యంలో మరిన్ని బస్సు సర్వీసులను తీసుకువచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. గత కొన్నాళ్లుగా ప్రభుత్వ బస్సుల్లో ప్రయాణిస్తున్న ప్రయాణికులు సంఖ్య గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం మహిళలకు అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణం పథకం తరువాత కొన్ని రకాల ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా అధిక సంఖ్యలో మహిళలు ప్రయాణాలు సాగించడం, అదే సమయంలో పురుషులు, విద్యార్థులు, ఇతరులు సాగించే ప్రయాణాలకు అనుగుణంగా బస్సులు సరిపోకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో బస్సుల్లో పెరిగిన రద్దీను తట్టుకునేందుకు అనుగుణంగా టీజీఎస్ఆర్టిసి కొత్త బస్ సర్వీసులను ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది.కొత్త బస్సులు కావాలన్న టీజీఎస్ఆర్టీసీ అభ్యర్థన మేరకు జూన్ నాటికి 1325 కొత్త బస్సులను దశలవారీగా తీసుకువచ్చేందుకు ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేసింది. అయితే వీటిలో ఇప్పటి వరకు ఆర్టీసీకి చేరిన బస్సుల సంఖ్య అతి స్వల్పం. ఈ నేపథ్యంలో ప్రభుత్వాన్ని మరోసారి టీజీఎస్ఆర్టిసి నూతన బస్ సర్వీసులు అందించాల్సిందిగా విజ్ఞప్తి చేసింది. ఈ విజ్ఞప్తి మేరకు కొద్ది రోజుల్లోనే ప్రభుత్వం నూతన బస్సు సర్వీసులను అందించేందుకు అనుగుణంగా ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వాన్ని అందించాలని కోరిన 1325 బస్సుల్లో 712 పల్లె వెలుగులు, 400 ఎక్స్ప్రెస్, 75 డీలక్స్, 138 లహరి, రాజధాని బస్సులు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. వీటిలో ఇప్పటికే కొన్ని బస్సులు అందుబాటులోకి రాగా, మిగిలిన బస్సులు కొద్ది రోజుల్లోనే టీజీఎస్ఆర్టీసీ చేతికి అందం ఉన్నట్లు చెబుతున్నారు. వీటిలో కొన్ని బస్సులను మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకానికి వినియోగించనున్నారు. గత కొద్ది నెలలుగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్న ప్రయాణికులు సంఖ్య గణనీయంగా పెరిగినట్లు టీజీఎస్ఆర్టిసి అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నగర పరిధిలో ఆర్టీసీ బస్సుల్లో ప్రతిరోజు వేలాదిమంది ప్రయాణాలు సాగిస్తున్నారు. బస్సుల సంఖ్య తక్కువగా ఉండడం ప్రయాణికులు సంఖ్య అధికంగా ఉ ఒడడంతో చాలామంది ప్రమాదకర స్థాయిలో ప్రయాణాలు సాగిస్తున్నారు. ఈ తరహా ప్రయాణాలు ప్రమాదకరంగా పరిణమించే అవకాశం ఉన్న నేపథ్యంలో వీటికి చెక్ చెప్పేందుకు అధికారులు సిద్ధపడుతున్నారు.నూతన



ఆర్టీసీ బస్సులను అందించాల్సిందిగా ఆర్టీసీ అధికారులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నగర పరిధిలోనే కాకుండా రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో బస్సులు కొరత వేధిస్తోంది. కొన్నిచోట్ల ఏళ్ల తరబడి వినియోగిస్తున్న బస్సులతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. వీటిని పక్కన పెట్టి కొత్త బస్సులను తీసుకువచ్చే ప్రతిపాదనను ఇప్పటికే టీజీఎస్ఆర్టిసి అధికారులు పెట్టారు. ఈ ప్రతిపాదనలను అధికారులు ఇప్పటివరకు అమలు చేయకపోవడంతో ప్రజా రవాణాలో కొన్ని రకాల ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అదే సమయంలో గ్రామీణ ప్రాంతాల్లోని అనేక జిల్లాల్లో ప్రజల రవాణాకు కీలకంగా వ్యవహరిస్తున్న పల్లె వెలుగు బస్సులు కూడా కొరత వేధిస్తోంది. కొన్నిచోట్ల డొక్కు బస్సులతోనే ప్రజలకు సేవలను అందించాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ ఇబ్బందులను కూడా టీజీఎస్ఆర్టిసి అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. వీటన్నింటినీ పరిగణలోకి తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం నూతన బస్సులను కొద్ది రోజుల్లోనే కొనుగోలు చేసేందుకు సిద్ధమవుతోంది. తద్వారా తమ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత బస్సు పథకానికి మరిన్ని బస్సులను కేటాయించడంతోపాటు పల్లె వెలుగు, ఇతర సేవలకు సంబంధించిన బస్సులను భారీగా టీజీఎస్ఆర్టిసికి ప్రభుత్వం అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. అన్ని అనుకూలిస్తే ఆగస్టులోనే ఈ బస్సులు ప్రజలకు సేవలు అందించే అవకాశం ఉందని చెబుతున్నారు. అదే జరిగితే రాష్ట్రంలోని ప్రజా రవాణాను వినియోగించే ప్రజలకు ఎంతగానో మేలు చేకూరనుంది.

# చేరికలు ఆగినట్టేనా

**హైదరాబాద్, జూలై :** తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో ఒకరొకరుగా పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేరారు. పదకొండో ఎమ్మెల్యే కూడా చేరబోతున్నారని ఓ సారి హడావుడి చేశారు. ఇంకా చెప్పాలంటే అసెంబ్లీ ఎన్నికల్లోపు బీఆర్ఎస్ ఎల్పీ విలీనం అవుతుందని ఆ పార్టీలో ముగ్గురు, నలుగురు ఎమ్మెల్యేలు కూడా ఉండరని కోమటిరెడ్డి వెంకటరెడ్డి వంటి వరకూ గంభీరమైన ప్రకటనలు చేశారు. కేసీఆర్‌కు ప్రతిపక్ష నేత హోదా లేకుండా చేస్తామన్నారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి.. ముగిశాయి.. ప్రతిపక్ష నేత హోదాలో ఓ సారి కేసీఆర్ సభకు వచ్చి వెళ్లారు. కానీ మరో ఎమ్మెల్యే చేరిక మాత్రం జరగలేదు. భారత రాష్ట్ర సమితి ఎల్పీని విలీనం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నేతలు చాలా తీవ్రంగా ప్రయత్నించారు. అయితే వారి ప్రయత్నం సఫలం కాలేదు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చాలా మంది రేవంత్ తో సన్నిహిత సంబంధాలు కోరుకుంటున్నారు కానీ.. పార్టీలో చేరే విషయంలో మాత్రం ఏ విషయం చెప్పడం లేదు. రేవంత్ సీఎం కాబట్టి ఆయనను ధిక్కరించలేరు.. అలాగని పార్టీలో చేరిపోతామని కూడా చెప్పడం లేదు. అనివార్య పరిస్థితుల్లో కొంత మంది కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. అలాంటి వారు పది మంది ఉన్నారు. మరో పదిహేను మందిని అయినా చేర్చుకుంటే తప్ప.. ఎల్పీ విలీనం కాదు. ఆ పదిహేను మంది ఎమ్మెల్యేలు తమతో టచ్ లో ఉన్నారని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. వారెవరో మాత్రం.. క్లారిటీగా లేదు. అయితే కాంగ్రెస్ మైండ్ గేమ్ ఆడిందని.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు..విలీనమయ్యే స్థాయిలో కాంగ్రెస్‌లలో చేరే పరిస్థితి లేదని క్లారిటీ వచ్చేసినట్లయింది. వచ్చే కొద్ది నెలల్లో తెలంగాణ రాజకీయాలు మారిపోతాయని ఓపిక పట్టాలని పార్టీ ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్ పెద్దలు సర్ది చెబుతున్నారు. ముఖ్యంగా భారతీయ జనతా పార్టీతో జరుగుతున్న చర్చల గురించి బీఆర్ఎస్ పెద్దలు చెబుతున్నట్లుగా తెలుస్తోంది. కొద్ది నెలల్లో ప్రభుత్వాన్ని మార్చేద్దామన్న నమ్మకం కలిగేలా పార్టీ ఎమ్మెల్యేలకు బ్రెయిన్ వాష్ చేస్తున్నారు. బీజేపీలో బీఆర్ఎస్ పార్టీ విలీనం లేదా పొత్తుల గురించి ఎంతగా ప్రచారం జరిగుతున్నా మౌనం అర్థాంగీకారం అన్నట్లుగా రెండు




పార్టీల నేతలు మౌనంగా ఉంటున్నారు. అసలు అలాంటిదేమీ లేకపోతే మరో మాట లేకుండా ఖండించేవారు. అలాంటి ఖండన ప్రకటనలు రాకపోవడంతో నిజంగానే చర్చలు జరుగుతున్నాయన్న నమ్మకంతో ఎమ్మెల్యేలు ఉన్నారు. రేపు కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత.. ఇలాంటి పరిస్థితి వస్తే.. ఇబ్బంది పడతామని జరిగే పరిణామాలను బట్టి వేచి చూడాలని అనుకుంటున్నారు. ఈ కారణంగా చేరికలు కాంగ్రెస్ అనుకున్నంత జోరుగా సాగలేదు. మరో వైపు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తాము బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఐదు నుంచి పది కోట్లకు కొంటున్నామని అంత కంటే ఎక్కువ ఖరీదు పెట్టడం లేదని .. చేసినట్లుగా చెబుతున్న వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. కాంగ్రెస్ పార్టీని నమ్మి తాము పార్టీలో చేరితే.. తామేదో డబ్బులకు అమ్ముడుపోయామన్నట్లుగా ప్రచారం చేయడం ఏమిటని వారు అసంతృప్తికి గురవుతున్నట్లుగా చెబుతున్నారు. రాజగోపాల్ రెడ్డి ఏ ఉద్దేశంతో చేశారో కానీ.. వచ్చిన ఎమ్మెల్యేలు అసంతృప్తిలో ఉన్నారు. మిగిలిన ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ లో చేరి అమ్ముడుపోయామన్న పేరు తెచ్చుకోవడం ఎందుకని సైలెంట్ అయిపోయే పరిస్థితులు ఉన్నాయి. కాంగ్రెస్ రాజకీయాలు ఎప్పటికప్పుడు భిన్నంగా ఉంటాయి. అలాంటి పార్టీలో చేరాలంటే ఒకటికి పది సార్లు ఆలోచించే పరిస్థితిని కల్పిస్తున్నారన్న అభిప్రాయం వినిపిస్తోంది. మొత్తంగా ఇప్పుడు స్థానిక ఎన్నికలపై ఆలోచన చేయాల్సిందే కానీ...ఇక చేరికల గురించి వద్దని కాంగ్రెస్ పెద్దలు కూడా ఓ నిర్ణయానికి వస్తున్నారు

# పల్లెల్లో పంచాయతీ ఎన్నికల సందడి



**రంగారెడ్డి, జూలై :** పంచాయతీలకు త్వరలో ఎన్నికలు జరిగే అవకాశం ఉండటంతో పల్లెల్లో పంచాయతీ ఎన్నికల సందడి నెలకొంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటనతో ఆశావాహులలో జోష్ పెరిగింది. సర్పంచుల పదవీకాలం పూర్తై ఆరు నెలలు అవుతుండగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ల పదవీకాలం ఈనెల ఐదున ముగిసిన విషయం తెలిసిందే, పంచాయతీ ఎన్నికలు త్వరలో నిర్ణయిస్తామని ఆగస్టు మొదటి వారంలోగా ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని అధికారులకు సీఎం ఆదేశాలు ఇచ్చారు.దీంతో పల్లెల్లో ఎన్నికల సందడి ఏర్పడింది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆశావహులు ఇప్పటికే ప్రజలను, ఆయా గ్రామాలలో మచ్చిక చేసుకునే పనిలో పడ్డారు. చిన్న శంకరంపేట మండలంలో 29 గ్రామ పంచాయతీలు ఉన్నాయి గతంలో ఉన్న రిజర్వేషన్ మారుతి ఎవరు? మారకపోతే ఎవరు? పోటీచేయాలని దీనిపై గ్రామాల్లో జోరుగా చర్చలు జరుగుతున్నాయి.ఒక్కొక్క పార్టీ నుండి ముగ్గురు లేదా నలుగురు ఆశావహులు పోటీ చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. గ్రామాలలో పలు సేవా కార్యక్రమాలతో పాటు ఆరు గ్యారెంటీల పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. మరోపక్క బీఆర్ఎస్ సైతం ప్రభుత్వ వ్యతిరేకతను ఉపయోగించుకుని పంచాయతీలో గెలవాలని చూస్తోంది అనే సమాచారం. అలాగే మెదక్ ఎంపీ పార్లమెంటు స్థానాన్ని బీజేపీ పార్టీ అభ్యర్థి రఘునందన్ రావు గెలవడంతో బీజేపీ పార్టీకి చెందిన యువత కూడా ఈ పంచాయతీ ఎన్నికల్లో నిలబడి గెలవాలని రెండు మూడు రోజుల క్రితం మండలం లో బీజేపీ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి చర్చించినట్లు తెలిసింది. తాజా, మాజీలు కొత్త వ్యక్తులు సర్పంచ్ కొరకు పోటీ చేసేందుకు నిమగ్నమై ఉన్నారు. స్థానిక సంస్థలు ప్రభుత్వం ఉన్న రిజర్వేషన్లు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం భావించింది ముఖ్యంగా బీసీ జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లను పెంచడం కోసం బీసీ జన గణన చేస్తామని ప్రకటించింది ప్రస్తుతం రిజర్వేషన్లు పరిశీలిస్తే పదిహేను శాతం ఎస్సీలకు ఆరు శాతం ఎస్టీలకు 24 శాతం బీసీ రిజర్వేషన్లను ఇప్పటికే అమలై ఉన్నాయి. రాజ్యాంగం ప్రకారం ప్రతి ఐదు సంవత్సరాలకు ఓసారి స్థానిక సంస్థలకు ఎన్నికలు జరపాలి.ఈ క్రమం తప్పకుండా ఎన్నికలు నిర్వహిస్తే ఆ పంచాయతీలకు కేంద్రం నుంచి 15వ ఆర్థిక సంఘం నిధులు వస్తాయి.ఆరు నెలల నుంచి పంచాయతీ ఎన్నికలు జరగకపోవడంతో పంచాయతీలకు కావలసిన నిధులు ఆగిపోయాయి. దీంతో గ్రామపంచాయతీలో ప్రజలకు కల్పించాల్సిన సదుపాయాలకు కావలసిన నిధులు రాకపోవడంతో పాలన కుంటుపడుతుంది. సీఎం రేవంత్ రెడ్డి పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు ఆగస్టు మొదటి వారం లోపు ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని, అదికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడంలో, గ్రామాలలోని పంచాయతీ ఎన్నికలు త్వరలో రానున్నట్లు తెలుసుకున్న ఆశావహులు గ్రామాలలో ఎన్నికల సందడి నెలకొంది.

# తెలంగాణకు కొత్త రైల్వే లైన్



**హైదరాబాద్, జూలై :** తెలంగాణలోని ట్రైన్ ప్రయాణికులకు సౌత్ సెంట్రల రైల్వే తీపి కబురు చెప్పింది. త్వరలోనే రాష్ట్రంలో కొత్త రైల్వే లైన్ అందుబాటులోకి రానుంది. ఎప్పుడో నిజాం కాలంలో ఏర్పాటైన జహీరాబాద్ వయా వికారాబాద్-పర్లీ వైజ్యనాథ్ ట్రైన్ మార్గం సెకండ్ లైన్ మంజూరు చేస్తూ రైల్వేశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలోని ట్రైన్ ప్రయాణికులకు ప్రయోజనం చేకూర్చేలా ఈ కొత్త ట్రైన్ మార్గాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సౌత్ సెంట్రల్ రైల్వే ప్రకటించింది. వికారాబాద్-పర్లీ వైజ్యనాథ్ మార్గం డబ్లింగ్ పనులతో పాటు తాండూరు సిమెంట్ క్లస్టర్ నుంచి జహీరాబాద్ వరకు మరో కొత్త ట్రైన్ లైన్ ఏర్పాటుకు ఇటీవల సర్వే పనులు పూర్తయ్యాయి.ఈ మార్గాల్లో ట్రైన్ ప్రయాణికులతో పాటు సరకు రవాణా కోసం తాండూరు సిమెంట్ క్లస్టర్ నుంచి జహీరాబాద్‌ను కలుతూ ఈ మార్గాన్ని నిర్మిస్తున్నారు. రూ.1,350 కోట్ల నిధులతో 75 కి.మీ. పొడవునా ఈ కొత్త రైలు మార్గాన్ని నిర్మించనున్నారు. దీంతో తెలంగాణలోని జహీరాబాద్, బంట్వారం, పెద్దేముల్ మండలాల మీదుగా పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలోని కుంచవరం తాలుకా ప్రాంతం వరకు ట్రైన్ ప్రయాణం అందుబాటులోకి రానుంది. తెలంగాణ-కర్ణాటక సరిహద్దులో పారిశ్రామిక ప్రాంతంగా పేరొందిన జహీరాబాద్ సిటీకి మరో ట్రైన్ మార్గం కూడా అనుసంధానం కానుంది.జహీరాబాద్ మండలంలోని శేఖాపూర్-మల్‌చెల్మ గ్రామాలు, కోహీర్ మండలంలోని గొడిగార్‌పల్లి-బడంపేట్ గ్రామాలు, కర్ణాటకలోని కుంచవరం, వికారాబాద్ జిల్లా బంట్వారం మండలంలోని పెద్దేముల్, బొప్పనారం మండలంలోని ఇందూరు, తట్టేపల్లి, గొట్లపల్లి, తాండూరు మండలం కరణ్‌కోట్, మల్కాపూర్, చెల్కటూర్ గ్రామాల్లో కొత్త సేషన్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది.ఇక జహీరాబాద్ మీదుగా వికారాబాద్-పర్లీ వైజ్యనాథ్ ట్రైన్ మార్గాన్ని రెండో లైన్‌గా మార్చితే తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర మధ్య ప్రయాణాలు సాగించేవారికి ప్రయోజనం చేకూరనుంది. ఈ మార్గంలో మొత్తం 270 కి.మీ. పొడవున రెండో లైన్ ఏర్పాటు పూర్తయితే రైళ్ల సంఖ్య కూడా పెరగనుంది. ఈ మార్గంలో 20 స్టేషన్ల మీదుగా అదనపు దూర ప్రాంతాలకు వెళ్లే ట్రైన్లు పరుగులు తీయనున్నాయి. పాత మార్గం కావడంతో భూసేకరణ పెద్దగా అవసరం ఉండకపోవచ్చు. దీంతో త్వరలోనే రెండో లైన్ నిర్మాణ పనులు పట్టాలెక్కనున్నట్లు రైల్వే శాఖ అధికారులు వెల్లడించారుఈ ట్రైన్ మార్గం నిర్మాణం కోసం ఇప్పటికే ప్రైవేటు ఏజెన్సీ సర్వే పూర్తి చేసింది. ఆ సంస్థ తమ నివేదికను సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులకు సమర్పించింది. కొత్త ట్రైన్ మార్గంలో గేట్లు అవసరం లేకుండా ఆర్వోబీలు నిర్మించనున్నారు. అండర్ బ్రిడ్జిలు నిర్మించి ప్రయాణికులను నిర్దేశించిన గమ్యాలకు చేర్చేలా నిర్మాణం చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ట్రైన్ మార్గాలకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించి త్వరితగతిన పనులు చేపడితే రెండు మార్గాలకు మహర్దశ పట్టనుంది.

# ప్రతి రైతుకు రుణమాఫీ ఫలాలు అందేలా కట్టుదిట్టమైన చర్యలు

## ప్రతి కుటుంబం ప్రామాణికంగా 2 లక్షల వరకు రుణమాఫీ వర్తింపు

## సీఎం రేవంత్ రెడ్డి చేతులమీదుగా జరిగిన రైతు రుణమాఫీ రెండవ విడత నిధుల విడుదల కార్యక్రమం

## వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న జిల్లా కలెక్టర్

పెద్దపల్లి : లక్షన్నర వరకు రుణాలు ఉన్న రైతులకు రెండవ విడత కింద ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీ నిధులు చేరి , రుణమాఫీ ఫలాలు మన జిల్లాలోని రైతులకు వర్తించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర అసెంబ్లీ నుంచి శాసన మండల చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రివర్యులు, శాసనసభ సభ్యులు , రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి రైతు రుణమాఫీ మొదటి విడత నిధుల విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. రైతు రుణమాఫీ రెండవ విడత నిధుల విడుదల కింద లక్షన్నర వరకు రుణాలు ఉన్న 6 లక్షల 40 వేల మంది రైతులకు సంబంధించి 6 వేల 190 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. అనంతరం రైతులను ఉద్దేశించి ముఖ్యమంత్రి తన సందేశాన్ని అందజేశారు. రెండవ విడత రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించిన తర్వాత జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రెండు విడుదల లో కలిపి మన జిల్లాలో మొత్తం 42 వేల 965 మంది రైతులకు 271 కోట్ల రుణమాఫీ సొమ్ము ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. మొదటి విడత కింద లక్ష రూపాయల వరకు రుణమాఫీ జరిగిన 29 వేల 725 రైతులలో దాదాపు 85% మేర రుణాలు రెన్యువల్ చేసి రైతుల ఖాతాలలో నిధులు తమ చేసి రుణమాఫీ ఫలాలు రైతులకు అందించామని కలెక్టర్ పేర్కొన్నారు. రెండో విడత లక్షన్నర రుణమాఫీ కింద మన జిల్లాలో ఉన్న 13 వేలకు పైగా రైతులకు 122 కోట్లపైగా నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని, వీటిని సైతం వచ్చే వారం రోజులలో రైతులకు పూర్తి స్థాయిలో పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నామని, రైతుల రుణాలు రెన్యువల్ చేసి రుణమాఫీ ఫలాలు రైతులకు అందేలా బ్యాంకర్లు వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయం తో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. రుణమా ఫీ పథకం పై రైతులు ఫిర్యాదు లను నమోదు చేస్తే 30 రోజులలో పరిష్కరించడం జరుగుతుందని, మన జిల్లాలో ఫిర్యాదుల నమోదు కోసం ప్రత్యేకంగా జిల్లా కలెక్టరేట్ లో టోల్ ఫ్రీ నెంబర్ సైతం ఏర్పాటు చేశామని, రుణమాఫీ పథకంపై రైతులు తమ సందేహాలను 18005995459 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. రేషన్ కార్డు రైతు రుణమాఫీ పథకం అమలుకు తప్పనిసరి కాదని, రైతు కుటుంబాన్ని గుర్తించేందుకు ఒక ప్రామాణి కంగా మాత్రమే రేషన్ కార్డును వినియోగిస్తున్నామని, భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ పథకం అమలు అవుతుందని అన్నారు. 12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు రైతులు నూతనంగా తీసుకున్న రుణాలు, రెన్యువల్ చేసుకున్న రుణాలు అసలు, వడ్డీ కలిపి 2 లక్షల రూపాయల వరకు ప్రతి రైతు కుటుంబానికి మాఫీ జరుగుతుందని, రైతు కుటుంబానికి రెండు లక్షల కంటే అధికంగా రుణం ఉన్నట్లయితే కుటుంబంలోని మహిళ పేరు పై రుణాలు నిబంధనల మేరకు ముందుగా మాఫీ అవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం రుణమాఫీ సందర్భంగా రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# అతి చనువు చేటుకు దారితీస్తుంది..



నిన్ను మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాను. నువ్వు సమ్మతిస్తే పెళ్లాడతాను. నీ పిల్లలకు మారు తండ్రిగా ఉంటాను. మన ప్రేమకు వయసు, కులం అడ్డుగా భావించకు. నువ్వు కాదంటే ఆత్మహత్య చేసుకుంటాను. చనిపోయే ముందు సూసైడ్‌నోట్ రాసిపెడతాను. వచ్చే జన్మలోనైనా నువ్వే నా ప్రేయసివి అవ్వాలని దేవున్ని ప్రార్థిస్తాను అంటూ ఒక అబ్బాయి వెంట పడుతున్నాడు. అప్పుడప్పుడు నాపట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడు. మా వారికి చెబితే తీవ్రమైన గొడవలు అవుతాయి.పోలీసులకు ఫిర్యాదు చేస్తే అతని జీవితం పాడవుతుంది, పైగా నా పరువు పోతుంది. అతన్ని నియంత్రించే ఉపాయం, సంస్కరించే మార్గం తెలియక సతమతమవుతున్నాను. నా వయసు 35 సంవత్సరాలు. నేను ఎం.బి.ఎ. పాసై ఓ ప్రైవేటు కాలేజిలో ఉద్యోగం చేస్తున్నాను. మా వారు పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఊర్లో వ్యవసాయం చేసుకుంటున్నారు. పిల్లలిద్దరినీ మా అత్తమామలు చూసుకుంటారు. పెద్దబ్బాయి మూడవతరగతి, పాప ఒకటవ తరగతి చదువుతున్నారు. నేను వారంవారం ఇంటికెళ్లి భర్త, పిల్లలతో గడుపుతుంటాను.ఖాళీగా ఉన్న సమయంలో కాలాక్షేపంగా ఉంటుందని పక్కపోర్షన్‌లో ఉన్న ఇద్దరు అబ్బాయిలతో పరిచయం పెంచుకున్నాను. వారిద్దరు బి.టెక్ రెండవ సంవత్సరం చదువుతున్నారు. ఇద్దరు రెండేళ్ల నుంచి నాతో చనువుగా ఉంటున్నారు. అక్కా అక్కా అంటూ తమ్ముళ్లలాగా కలిసిపోయారు. ఎప్పుడైనా మా వారు వచ్చినా ఆ ఇద్దరు వచ్చి పలకరించి వెళుతుంటారు. వారిద్దరిని రెండుసార్లు మా ఊరికి కూడా తీసుకెళ్లాను. చాలాసార్లు వారిని వెంటబెట్టుకుని సినిమాలకు కూడా వెళ్లాను. ఈ చనువు వల్ల అతను నా పట్ల ఆకర్షితుడయ్యాడా లేక నిజంగానే ప్రేమిస్తున్నాడో అర్థం కావడం లేదు. మూడు నెలల క్రితం ఒకసారీ ఎవరూ లేని సమయంలో ఇంటికి వచ్చాడు.మాట్లాడుతూ, మాట్లాడుతూ హఠాత్తుగా కౌగిలించుకుని తన భావాన్ని వెల్లడించాడు. ఆ సంఘటనకు కొద్దిగా ఆందోళన చెందినా తమాయించుకుని అతనికి హితవు చెప్పి పంపించి వేశాను. అయినా అతనిలో మార్పు రాలేదు. వీలు దొరికనప్పుడంతా నన్ను వేధిస్తున్నాడు. నెలక్రితం ఈ విషయంఅతని రూమ్‌మేట్‌కి కూడా చెప్పి రాయభారం చేయమని ప్రాధేయపడ్డాడు. అతను తప్పని చెప్పినా వినకుండా ఒప్పించమని ఒత్తిడి చేస్తున్నాడట. రాత్రుల్లో నిద్రపోకుండా తిరుగుతున్నాడని, ఒక్కోసారీ కాలేజిని ఎగ్గొడుతున్నాడని అతని మిత్రుడు చెప్పాడు. నేను, అతని మిత్రుడు కలిసి అతన్ని మార్చేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోతున్నది. రోజురోజుకు అతని ఒత్తిడి పెరుగుతున్నది. సమయం దొరికినప్పుడంతా నా వద్దకు వచ్చేస్తున్నాడు. ఈ నేపథ్యం లో ఏమి చేయాలో పాలుపోవడం లేదు. వారం క్రితం కిలిసి ఆఖరుగా ఓ అల్టిమేటమ్ ఇచ్చాడు. ప్రేమికుల దినోత్సవమైన ఫిబ్రవరి 14న నా నిర్ణయం చెప్పకపోతే ఆదే రోజు సాయంత్రం ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించాడు. ఈ దశలో నా పరువు పోకుండా, అతన్ని మార్చుడానికి తగిన మార్గం చెప్పండి.? కృష్ణవేణి, విజయవాడ అమ్మా! అది ప్రేమ కాదు, ప్రేమోన్మాదం (సెక్స్‌మ్యానియా). ప్రేమ పవిత్రం. ప్రేమ సృష్టికి మూలం. ప్రేమ లేని వ్యక్తి మనిషి కాదు. అయితే, ప్రతీ ప్రేమ సత్యం, నిత్యం కాదు. ఆధునిక యువతల్లో ఎక్కువగా కనిపిస్తున్న ప్రేమల్లో వ్యామోహాలే ఎక్కువ. ఇప్పటి యువతలో చాలామంది తమలో కలిగే వ్యామోహానికి ప్రేమ రంగులు అద్ది కోర్కెలు తీర్చుకుంటున్నారు. అందుకే చాలా ప్రేమలు విఫలమై ఆత్మహత్యలు, యాసిడ్‌దాడులు, గొంతుకోయడాలు లాంటి దారుణాలకు దారి తీస్తున్నాయి. ప్రేమ నెయ్యి లాంటిది. వ్యామోహం పొంగులాంటిది.పాలపొంగును నియంత్రించకపోతే పొయ్యిపాలు అవుతుంది. అలాగే వ్యామోహాన్ని ప్రేమగా భావిస్తే చెడు ఫలితాలు తప్పవు. కాగా, ఈ వ్యామోహం శృతిమించి కొందరిలో ఉన్మాదానికి దారి తీస్తుంది. ఉన్మాదం తీవ్రరూపం దాల్చితే వివేకం నశించిపోతుంది. శృంగార ఉన్మాదం తలెత్తిన వారు సెక్స్ కోసమే ఎక్కువగా తపిస్తుంటారు. తమ కోర్కెలు తీర్చుకోవడానికి ఎంతకైనా తెగిస్తారు. ఇలాంటి వారిలో కొందరికి బైపోలార్ డిజార్డర్ వుండే అవకాశాలు ఉంటాయి. అలాంటి వారు కొంత సేపు డిప్రెషన్‌కు లోనై ఆత్మహత్య భావాలు వ్యక్తీకరిస్తుంటారు.అంతలోనే ఉన్మాదం పెరిగి చంపేస్తానని బెదిరిస్తుంటారు. ఇలాంటి అన్ని రుగ్మతలకు హార్మోన్ల (రసాయనాల) అసమతుల్యతే కారణం. ఇక మీ వెంట పడుతున్న అబ్బాయి తీవ్ర వ్యామోహానికి గురవుతున్నాడు. అతనిలో ఇప్పుడిప్పుడే ఉన్మాదం, డిప్రెషన్ లక్షణాలు తలెత్తున్నాయి. అతను చనిపోవాలను కోవడం డిప్రెషన్ లక్షణం. సూసైడ్ నోట్ రాసి మీ పరువు తీయాలనుకోవడం ఉన్మాద లక్షణం. ఉన్మాదుల్లో కక్ష, ద్వేషం, ప్రతీకార భావాలు చెలరేగుతుంటాయి. ఆ అబ్బాయిలో డిప్రెషన్ స్థాయి ఎక్కువ, ఉన్మాదపు స్థాయి తక్కువ ఉంది.కాబట్టి చనిపోవాలని, చనిపోయి మిమ్మల్ని సాధించాలని భావిస్తున్నాడు. ఈ దశలో అతనికి ఎన్ని హితోపదేశాలు చేసిన తలకెక్కదు. తప్పనిసరిగా అతనికి మానసిక చికిత్స చేయించాలి. కాబట్టి వెంటనే అతన్ని సైకియాట్రిస్ట్ వద్దకు తీసుకెళ్లి చికిత్స చేయించండి. అవసరమైతే వారం, పది రోజులు ఇన్‌పేషంట్‌గా ఆసుపత్రిలో పెట్టి మందులు వాడండి. మీరు, అతని మిత్రుని సహాయంతో చికిత్సకు ఉపక్రమించండి. ఆసుపత్రిలో చేర్పించిన తర్వాత తల్లిదండ్రులను పిలిపించి విషయం చెప్పండి.ప్రేమ విషయం చెప్పకపోయినా, ఉన్మాదం ఎక్కువ కావడం వల్ల ఆసుపత్రిలో చేర్పించాల్సి వచ్చిందని నచ్చజెప్పండి. మీరు డాక్టరుకు విషయం అంతా చెప్పినా అతను రహస్యంగానే ఉంచుతారు. ఒకవేళ అతని తల్లిదండ్రులు చదువు సంస్కారాలు ఉన్నవారైతే ముందే అన్ని విషయాలు చెప్పినా పెద్ద సమస్య ఉండదు. ఇవన్ని పరిస్థితులను బట్టి, సమయస్ఫూర్తితో నిర్ణయించుకోవాలి.ఏది ఏమైనప్పటికీ అతనికి చికిత్స చేయించండి. ప్రారంభంలోనే మీరు అతనికి ఇంత చనువ్వ ఇవ్వాల్సింది కాదు. పైగా మీరు పెళ్లై, పిల్లలున్న బాధ్యతగల వనిత. కాలక్షేపం కోసం యువకులతో పరిచయాలు ప్రమాదమని ఇప్పటికైనా గ్రహించి, దూరంగా ఉండండి.

# మరీ అంత వేడి వద్దు




కొంతమందికి రుచి మాత్రమే కాదు. వేడివేడిగా భోజనం తీసుకుంటారు. ఫాస్ట్‌ఫుడ్ షాపులకు వెళ్తే?బాణలి నుంచి ఫ్రైడ్ నూడిల్స్‌ను వేడివేడిగా తీసుకునే అలవాటున్న వారు చాలామంది ఉన్నారు. మార్నింగ్ కాఫీ నుంచి అన్నంలోకి తీసుకునే రసం వరకు వేడివేడిగా రుచిగా ఉండాలంటూ లొట్టలేసుకుని తినేవా రు ఎంతోమంది ఉన్నారు. అయితే ఇలా వేడివేడిగా ఆహార పదార్థాలను తీసుకోవడం మంచిదా? కాదా? అని తెలుసుకోవాలంటే? వేడివేడిగా కాకుండా మితమైన వేడి తో ఉండే ఆహారాన్ని తీసు కోవచ్చు. వేడివేడిగా అన్నం తీసుకుంటే? ఆహారాన్ని సులభంగా పేగు లోకి తీసుకెళ్లే మ్యూకోసాకు ప్రమాదమని వారు హెచ్చరిస్తున్నారు. వేడివేడిగా తీసుకునే ఆహారం ద్వారా మ్యూకోసావ్యవస్థ దెబ్బ తింటుందని, తద్వారా అల్సర్ ఏర్పడే ప్రమాదముందని ఆరోగ్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆరంభంలో దీనిని గమనించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అదే క్యాన్సర్‌కు కారకమవ్వతుంది. వేడివేడి ఆహారం తీసుకునేటప్పుడు జీర్ణవ్యవస్థ దెబ్బతింటుంది. అందుచేత వేడివేడి అన్నమైనా? శీతాకాలంలో వేడివేడి నీటిని తీసుకునేటప్పుడూ అవి మితంగా ఉండేలా చూసుకోవాలి. ప్లేటులోకి అన్నం కాస్త ఆ తీసుకోకపోవడం మంచిది. ఇందులోని కెఫిన్ జీర్ణక్రియను దెబ్బతీస్తుందని ఆరోగ్యనిపుణులు అంటున్నారు.

# సాయి దర్శనం



సాయిబాబా మనసులో ఉండాలేగాని, ఆయనను ఏ రూపంలోనైనా దర్శించవచ్చును. ఆ రూపంలో కూడా దర్శించవచ్చును, ఇతరులను దర్శింప చేయవచ్చును. ఉదాహరణకు బాలాజీ వసంత తాళీం సంగతే తీసుకొనవచ్చును. ఆయన శిల్పి. ఆయన శిల్పాలను చెక్కటంలో ఖ్యాతినిపొందాడు. హైదరాబాద్‌కు చెందిన బాలాజీ వసంతలాళీం బొంబాయి మహానగరం చేరాడు. అక్కడ పాలరాతి విగ్రహాలను మలచటం ఒక వృత్తిగా పెట్టుకున్నాడు.అది నిజానికి ఒక వృత్తియే. ఆ వృత్తిని దైవం ప్రసాదించాడని గ్రహించి, ఆ దైవస్మరణలో వృత్తిని పూర్తిచేస్తే, ఆదైవం సంతోషిస్తాడు. అదే నిజమయింది బాలాజీ వసంత తాళీంపట్ల. ఒకసారి ఆయనకు షిరిడీని కేంద్రంగా చేసుకుని తన ఆధ్యాత్మిక రాజ్యాన్ని నెలకొల్పిన సాయిబాబా పాలరాతి శిల్పాన్ని మలచేందుకు ఆర్డరువచ్చింది. ఎందరో పిలవబడ్డారు. చివరకు ఎన్నిక అయింది బాలాజీ వసంత తాళీం మాత్రమే. ఇక సాయిబాబాపై చింతన ప్రారంభమయింది తాళీంకు. సాయిబాబా విగ్రహాన్ని ఎలా మలచాలి? తీవ్రవ్యథ చెందాడు. తాను నిర్వహించవలసిన విధిని, మనసా వాచా కర్మణా నిర్వర్తింపదలచాడు ఆయన. ఆయనకు విస్పష్టంగా సాయిబాబా దర్శనమయింది. ఆ దర్శన సమయంలో సాయిబాబాను విభిన్న కోణాల్లో దర్శించాడు. బాహ్యమైన కన్నులు పరవశం చెందాయి. మనసులో సాయిబాబా రూపం నిండిపోయింది. ఆయన హృదయ కమల నుండి, కరముల ద్వారా సాయినాధుని పాలరాతి విగ్రహం ఆకృతి దాల్చింది.తాను పరవశించి, కోట్లాదిమంది దర్శకులను పరవశింపచేస్తున్న బాలాజీ వసంత తాళీం వందనీయుడు. బాలాజీ వసంత తాళీంవలె మరో వందనీయుడు శ్రీ డాక్టర్ వి.వి.బాలకృష్ణ. వృత్తిరీత్యా ఈయన రసాయన శాస్త్రజ్ఞుడు. ప్రవృత్తిరీత్యా ఆధ్యాత్మికవేత. ఒకసారి ఆయన సాయిబాబాను గూర్చి వినటం జరిగింది. బాలకృష్ణ హృదయాన్ని సాయి ఆక్రమించాడు. ఆయన సాయిపై వచ్చిన అనేక రచనలను సేకరించాడు, పఠనం చేశాడు. వృత్తిరీత్యా రసాయన శాస్త్రజ్ఞుడు కాబట్టి, సాయి తత్వాన్ని అనేక విధాలుగా విశ్లేషించాడు. ఆయనకు సాయి సరస్వతి.సాయి మహాయోగి, సద్గురువ్వ, సుఖయోగి. ఇంకా అనేకం కూడా సాయి తనను పెక్కుకోణాలలో దర్శింపచేసి, బాలకృష్ణను సంతృప్తి పరచలేదు. సాయి సరస్వతి కదా. సాయియే ఆయనకు ప్రేరణ కల్గించి, ఆ తలంపును సాయియే ప్రసాదించినాడు. ఆయన చేసాడు రచింపచేసిన విజ్ఞానదాయకం. సుఖశాంతుల ప్రసాదించే కల్పతరువ్వ. ఇన్ని విభిన్న ఆకృతులలో సాయిని దర్శింపచేసిన డాక్టర్ వి.వి.బాలకృష్ణ, బాలాజీ వసంత తాళీం వలె మరో వంనీయుడు. ఆ బాలకృష్ణుని సేవను ఖరీదు కట్టే షరాబు సాయినాధుడు ఒక్కడే! ఎందరో మహానుభావ్వలు!

# యోగాకు ముందు జాగ్రత్తలు



ఎప్పుడూ కూడా కడుపు నిండుగా ఉన్నప్పుడు వ్యాయామం చెయ్యవద్దు. ?య అల్పాహారం తిన్న రెండు గంటల తరువాత, మధ్యాహ్న భోజనం తిన్న 4గంటల తరువాతో వ్యాయామం చేస్తే మంచిది. ?య మీరు ఈ వ్యాయామాలని చేసేప్పుడు, మొదట్లో ఒక రకమైన ఇబ్బంది కలిగే అవకాశముంది, మీకు కళ్లు తిరిగినట్టనిపించవచ్చు. క్రమం తప్పకుండా వ్యాయామం చెయ్యనివాళ్ల లో ఇది సామాన్యంగా కనిపిస్తుంది. చెమట రూపంలో శరీరంలోని విషపదార్థాలు బైటికి రావటం వల్ల ఇలా జరుగుతుంది. అయినప్పటికీ, మీరు ఆసనాలు వెయ్యటం ప్రారంభించిన రెండు వారాల్లో మీ శరీరం వాటికి అలవాటు పడిపోతుంది. ?య ఒళ్ల నొప్పులు కూడా రావచ్చు. ముఖ్యంగా మొదలుపెట్టిన కొత్తలో. ఎందుకంటే చాలాకాలంగా మీరు మీ శరీరాన్ని, అంటే కాళ్లు, చేతులు, నడుములాంటివి వంచి ఉండరు. దీన్ని కూడా మీరు పట్టించుకోనక్కర్లేదు. రెండు వారాల్లో ఆ వ్యాయామాలకి తగినట్టు మీ శరీరం సర్దుకుంటుంది. ?య ఈ ఆసనాలన్నిటినీ అదే క్రమంలో చేస్తేనే, మీ శరీరానికి మీరు కోరుకున్న ఫలితాలు లభిస్తాయి. ఆసనాలు వేసేప్పుడు ఊపిరి ఎలా తీసుకోవాలో తెలుసుకోవటం చాలా ముఖ్యం. మీ శరీరాన్ని వెనక్కి వంచే భంగిమలో ఊపిరి పీల్చాలి. వంచేప్పుడు ఊపిరి వదలాలి. ఒకే భంగిమలో స్థిరంగా ఉన్నప్పుడు ఊపిరి తీసుకోవా లి. ?య ఒక భంగిమలోకి మారేప్పుడు దానివల్ల ప్రభావితమయ్యే కండరం లేదా శరీరభాగం మీద దృష్టి కేంద్రీకరించండి. ఒక్కో ఆసనానికి మధ్య కనీసం 10 సెకన్ల విరామం ఉండాలి ?య వ్యాయామానికి ముందూ, తరువాతా కొద్ది నిమిషాల పాటైనా శరీరాన్ని వంచండి. ?య ఆసనాలు వేసేప్పుడు శరీరాన్ని మరీ ఎక్కువగా వంచద్దు.

# చర్మకాంతికి కరివేపాకు రసం

కూరల్లో కరివేపాకు కనిపిస్తే చాలు తీసిపారేయడం చేస్తుంటారు. తాలింపుల్లో వేసి ఆ తర్వాత తీసివేయటం సుదీర్ఘకాలంగా వస్తున్న ఆనవాయితీ. కరివేపాకు పలురకాల వైద్యంలో దివ్యఔషధంగా పనిచేస్తుందని, తీసిపారేయకుండా తినడం మంచిదని ఇటీవల వైద్యనిపుణులు చెబుతున్నారు. అనేక ప్రయోజనాలు గల కరివేపాకు గురించి తెలుసుకుంటే ఆశ్చర్యం కలుగుతుంది. మీ జుట్టు ముందుగానే తెల్లబడిపోతోందా! అయితే కరివేపాకు కల్పించే అద్భుత ప్రయోజనాలు తెలుసుకోవలసిందే.నీ ఆరోగ్యకరమైన, నిగనిగలాడే జుట్టుకోసం కరివేపాకుల రసం, తులసి, పెద్ద బంతిపూలు, గూస్‌బెర్రీతో కలిపి బాగా మరిగించాలి. అనంతరం దాన్ని వెంట్రుకలకు బాగా రాసి కొద్దిసేపు అయ్యాక వెంట్రుకలు శుభ్రం చేసుకోవాలి. నీ జుట్టు, నల్లగా, ఒత్తుగా పెరగడానికి కరివేపాకు పేస్టు ఉసిరిపొడి కలిపి తలకు ఇరవై నిముషాల తర్వాత శుభ్రం చేసుకోవాలి. ఇంగ్లీషులో కర్రీలీవ్స్ (స్వీట్‌నీమ్ లీవ్స్), హిందీలో కదిపట్ట అని పిలిచే కరివేపాకు సువాసనకు, పరిమళానికి ప్రసిద్ధి.వంటల్లో తప్పనిసరిగా కరివేపాకు ఉపయో గిస్తారు. ప్రత్యేకించి దక్షిణ భారతదేశం, శ్రీలంకలో వంటకాలలో కరివేపాకును విరివిగా వాడతారు. నీ భారతదేశమే కరివేపాకు పుట్టినిల్లు. ఆయుర్వేద ఔషధాల తయారీలో కరివేపాకును ఎక్కువగా ఉపయోగిస్తారు. మధుమేహం, పైల్స్, బొల్లి, చర్మ దురదలు, ఎర్రటి మొటిమలు, గ్యాస్, మలబద్ధకం, డయేరియా, వాంతులు, లాంటి రుగ్మతల చిక్సితకు కరివేపాకు ఒక మంచి ఔషధంగా పనిచేస్తుంది. తలవెంట్రుకలకు కరివేపాకు ఎంతో మేలు చేస్తుంది.ప్రత్యేకించి ముందుగానే జుట్టు తెల్లబడుతున్నా, రోజుకు ఒక డజను వెంట్రుకలు ఊడిపోతున్నా దీని పరిష్కారానికి ఎంతో బాగా పనిచేస్తుందని నిపుణులు అంటున్నారు. శరీరంలో అధికవేడి ఉన్నట్లయితే వెంట్రుకలకు సరఫరా అయ్యే పోషకాలు త్వరగా హరించుకునిపోతాయని, అందువల్ల వేడిమూలంగా త్వరగా వెంట్రుకలు తెల్లబడ తాయని తెలిపారు. వెంట్రుకలు ఎక్కువగా ఊడిపోయినా, ముందుగా జుట్టు తెల్లగా అవ్వతున్నా అర్థం చేసుకుని మంచి పోషకాలు తీసుకోవడం, వేడితగ్గే పదార్థాలు వాడడం అవసరం.అధిక వేడివల్లనే వాస్తవంగా త్వరగా బట్టతల, తలపై దురదలు, చుండ్రు లాంటివి వస్తాయని నిపుణులు చెబుతున్నారు. వీటిని నివారించడానికి ప్రతిరోజూ ఉదయం పరగడుపున ఏడెనిమిది కరివేపాకులు నమిలి తినాలని, ఆ తర్వాతనే మంచినీళ్లు తాగాలని వారు సూచిస్తున్నారు. కరివేపాకు వగరుగా ఉండటం వల్ల వేడి తగ్గిపో తుంది. కరివేపాకులను పుదీన, కొత్తిమీర, ఉసిరితో కలిపి పచ్చడి చేసుకోవచ్చు. అందులో రుచికోసం కాస్త ఉప్పు వేయవచ్చు.కొబ్బరి నూనె లేదా నువ్వుల నూనెలో కరివేపాకులు వేసి కాచి చల్లార్చి తలకు రాసుకుంటే నలుపు రంగు రావడానికి, జుట్టు పెరుగుదలకు దోహదం చేస్తుంది. అందులో కాస్త నిమ్మరసం కూడా కలపాలి. చుండ్రు తగ్గడానికి ఇది అద్భుతంగా పనిచేస్తుంది. పది రకాల మూలికలు, కరివేపాకు, భృంగరాజ్‌తో కలిపి జీవ హెయిర్ ఆయిల్ తయారుచేస్తున్నారు. వెంట్రుకల కుదుళ్లు బలపడ డానికి కరివేపాకులు బాగా ఉపయోగపడతాయి. కొత్తగా వెంట్రుకల కుదుళ్లు ఏర్పడి, ఆరోగ్యకరంగా పెరిగి జుట్టు సాధారణంగా తయారవ్వతుందని నిపుణులు అంటున్నారు.జీర్ణవ్యవస్థే కీలకం ఆయుర్వేద చికిత్సా విధానంలో ముందుగా రోగి ముఖం పరీక్షించి గాకుండా జీర్ణాశయం పరిస్థితిని బట్టి చికిత్సచేస్తారని నిపుణులు తెలిపారు. ప్రతి ఆరోగ్య సమస్యా ముందుగా జీర్ణాశయం పనివిధానంలో తేడా రావడం వల్ల ప్రారంభ మవ్వతుంది. జీర్ణాశయాన్ని శుభ్రం చేసి తిరిగి చక్కగా పనిచేయించడంలో కరివేపాకు ఉపయోగపడుతుందని రుజువైంది. అలాగే జీర్ణవ్యవస్థ కూడా పటిష్టమవ్వతుంది.మజ్జిగ లేదా తేనెతో కలిపి కరివేపాకు పేస్ట్‌ను ఇస్తామని, దానివల్ల జీర్ణకోశం శుభ్రపడి, మొత్తం వ్యవస్థ పటిష్ఠమవ్వతుందని త్వరగా రోగికి పూర్తి స్వస్థతగల చేకూరుతుందని నిపుణులు అంటున్నారు. కరివేపాకును కొబ్బరినూనె, మేథితో కలిపి తలవెంట్రుకలు రాసినట్లయితే చుండ్రు అదుపులో ఉండి, జుట్టు పెరుగుతుంది. కరివేపాకులు రుచిగా ఉండవనుకుని ఆహారంలోంచి తీసివేయకూడదు. వాటిని వదిలిపెట్టకుండా తినడం వల్ల ఎన్నో ఉపయోగాలున్నాయి.

# స్కిప్పింగ్‌తో నాజూకు..



శరీర బరువును తగ్గించాలన్నా, ఊబకాయాన్ని నివారించాలన్నా శరీరం మరింత దృఢతరంగా ఉండాలన్నా, చాలామంది డైట్ కంట్రోల్ చేస్తుంటారు. ఇలా చేసినంత మాత్రాన బరువు తగ్గటం లేదా ఊబకాయం తగ్గటం లాంటివి కొద్దిరోజుల వరకే తగ్గినట్లుగా అనిపించినా, మళ్లీ యథాస్థితికి చేరుకుంటుంది. కాబట్టి చిన్నప్పుడు ఆడుకున్న తాడాట ఆడితే తప్పనిసరిగా బరువును నియంత్రించుకోవచ్చు. ఊబకాయాన్ని కూడా నివారించవచ్చంటున్నారు ఆరోగ్య నిపుణులు.?య వయసు పెరిగిపోయింది కదా ఇంకా చిన్నపిల్లలా గెంతడమెందుకుని ఏమరుపాటుగా ఉండకండి. స్కిప్పింగ్ చేస్తే శరీరం బరువ్వ దానంతటదే తగ్గి చాలా నాజూకుగా తయారవ్వతారు.?య రోజూ స్కిప్పింగ్ చేయడం వల్ల శరీరం దృఢత్వాన్ని సంతరిం చుకోవడంతో పాటు పూర్తిస్థాయిలో ఫిట్‌గా తయారవ్వతుంది. ఎముకలు గట్టిపడడం, చర్మంపై ముడతలు తొలగిపోతాయి.?య పాదాలకు రక్షణ లేకుండా స్కిప్పింగ్ చేయడం వల్ల కాలు భాగం నొప్పి చేయడంతో పాటు పగుళ్లు ఏర్పడతాయి. ముఖ్యంగా కాంక్రీట్ నేలపై స్కిప్పింగ్ చేసే సందర్భంలో బూట్లు వేసుకోవడం మంచిది.?య బరువ్వ తగ్గించడంలో స్కిప్పింగ్ కీలకపాత్ర పోషిస్తుంది. స్కిప్పింగ్ ప్రారంభించే ముందు 5 నిమిషాల పాటు వార్మ్‌అప్ చేయటం వల్ల శరీరం ఉల్లాసంగా ఉంటుంది.

# పిల్లల్లో క్రమశిక్షణ

క్లాసులో అల్లరివాడ్ని కంట్రోల్ చేయాలంటే కొట్టడం, తిట్టడం బదులుగా అల్లరి చేసిన పిల్లవాడ్ని గోడవైపు తలపెట్టి అటే చూస్తుండమనాలి. క్లాసు పిల్లలు వాడి వీపు వెనుక ఉంటారు. అలా ఓ పావ్వగంట నించో పెట్టాక ''సారీ టీచర్! నేనింక అల్లరిచేయను అని బుద్ధిగా మసలుతాడు. ఈ విషయాన్ని అమెరికన్ చైల్డ్ సైకాలజిస్టులు తెలిపారు. పిల్లల్ని ఈ పనిలో మీరు నాకు సాయం చేయండి అంటే చేయరు. 16ఏళ్ల ఆడపిల్ల కూడా తల్లికి వంటింట్లో సాయపడదు. ''పాపా! నేను బాగా అలసిపోయాను. ప్లీజ్, చాశీ?? తయారుచేయవూ? కాస్త ఆ గ్లాసులు కడగవూ? అని బుజ్జగించి అడగాలి. అమెరికాలోని ఓ యూనివర్శిటీ చేసిన పరిశోధనలో ఈ విషయాన్ని కనుగొంది. అదేమిటంటే, ప్రేమలేక, అది తక్కువ అయి అవిశ్వాసం వల్ల పెళ్లిళ్లు బెడిసి కొడుతున్నాయట.మనం ఒకర్ని ఒకరు మోసగించు కోరాదు అని వధూవరులు మనఃపూ ర్వకంగా అనుకుని ఆచరించాలి.అడ్జస్టు అవ్వాలి. 20వేల మంది పై సర్వే చేస్తే ఓ కొత్త విషయం బైటప డింది. 80శాతం మంది సండే నైట్ ఇన్సోమ్నియాతో బాధపడుతున్నారుట. ఆదివారం రాత్రి నుంచే మర్నాటి మీటింగుకి కావల్సిన హంగామా, పూర్తి కావల్సిన ఫైల్స్‌ని గూర్చి ఆలోచిస్తారుట. శుక్రవారం రాత్రి నుంచి ఆదివారం మధ్యాహ్నం దాకా భలే ఉషారుగా ఉండే వ్యక్తులు ఆదివారం రాత్రి చిరచిరలాడతారుట.

# తీవ్ర నష్టాల్లో సిక్కోలు జీడి పరిశ్రమ - రోడ్డున పడుతున్న పలాస కూలీలు, కార్మికులు



పలాస. ఈ పేరు వినగానే అందరికీ గుర్తొచ్చేది జీడిపప్పు.. ఎవరైనా శ్రీకాకుళం జిల్లాకు వెళ్తున్నామంటే చాలు వచ్చేటప్పుడు జీడిపప్పు తీసుకురండి అని చెబుతూ ఉంటారు. ఎంతో టేస్టీగా ఉంటూ తెల్ల బంగారం హోదా పొందిన పలాస జీడి పప్పు అంటే అంత క్రేజ్ మరి. కొన్ని దశాబ్దాలుగా శ్రీకాకుళం జిల్లా పలాస, కాశీబుగ్గ జంట పట్టణ కేంద్రాలుగా రెండు వందలకు పైగా జీడి పప్పు ప్రాసెసింగ్ పరిశ్రమలు కొనసాగుతున్నాయి. వీటి కారణంగా వేలాది మంది కార్మికులు ఉపాధి పొందుతున్నారు. జిల్లాలోని ఇటు ఏజెన్సీ.. అటు ఉద్దానం ప్రాంత రైతులు సైతం జీడితోటల సాగు మీదే ఆధారపడి బతుకుతున్నారు. శ్రీకాకుళం జిల్లాలో లక్షల ఎకరకాలకు పైగబడి జీడి తోటల సాగు కొనసాగుతున్నది. ఇంత ప్రాధాన్యమున్న జీడిపప్పు పరిశ్రమలు ఇటీవల కొన్ని ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నాయి. తమకు గిట్టుబాటు ధర దొరకటం లేదని ఓ వైపు రైతులు, తమకు చాలీచాలని వేతనాలు ఇస్తున్నారని జీడీపప్పు పరిశ్రమ కార్మికులు.. కొన్ని ఏళ్లుగా ప్రతి ఏటా ఆయా సీజన్‌లో ఆందోళన బాట పడుతుంటారు. ఇప్పుడీ ఆందోళన బాటలో పరిశ్రమ యాజమాన్యాలు కూడా పయనిస్తున్నాయి. మా కష్టాలు మాకున్నాయంటూ.. వాటిని తీర్చాలని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నాయి. అందులో భాగంగా ఇప్పుడు రెండు వారాల పాటు పరిశ్రమలను మూసేశాయి. జీడిపప్పు ఉత్పత్తి అవుతున్నా.. ఆ మేరకు మార్కెట్లో అమ్మకాలు జరగడం లేదని అందుకే పరిశ్రమలను మూసేస్తున్నానమని ప్రకటిస్తున్నాయి వాటి యాజమాన్యాలు. జీడి పరిశ్రమలు మూతపడటంతో ఆయా పరిశ్రమలలో పనిచేసే కార్మికులు రోడ్డున పడ్డారు. జూలై 22 నుంచి ఆగస్టు 4వ తేదీ దాకా పరిశ్రమలను తెరిచేది లేదంటున్నాయి యాజమాన్యాలు.. అలా అయితే కుదరదని, కార్మికుల కష్టాలను దృష్టిలో ఉంచుకుని జూలై 29 కల్లా ఎట్టి పరిస్థితిల్లోనూ తెరవాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. సోమవారం పరిశ్రమలను ఓపన్ చేయకపోతే తమ పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నారు కార్మిక నేతలు. రెండు వారాల పాటు ఉపాధి లేకుండా జీవించటం ఎలా అని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. కొన్ని దశాబ్దాలుగా ఇదే పనిని నమ్ముకుని జీవిస్తున్నామని, తమకు వేరే పని తెలీదని కార్మికులు లబోదిబోమంటున్నారు. మరోవైపు ఇదంతా కృత్రిమ కొరత సృష్టించటానికి వ్యాపారులు వేసిన ఎత్తుగడ అని ఆరోపిస్తున్నారు కార్మిక నేతలు. నేటికి 8 రోజులుగా మూసి ఉన్న 250కి పైగా జీడి పరిశ్రమల్లో సుమారు 15 వేల మందికి పైగా కార్మికులు పనిచేస్తున్నారు. తాము ఇచ్చిన డెడ్‌లైన్ సోమవారం నాటికి పరిశ్రమలు తెరవాల్సి ఉండగా అలాంటి వాతావరణం కనిపించకపోవడంతో మరోసారి కార్మిక సంఘాలు సమావేశమై భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తాయని కార్మిక నేతలు చెబుతున్నారు. అకస్మాత్తుగా పరిశ్రమలను మూసివేయటం కార్మిక చట్టాలకు విరుద్ధమని వారు వాదిస్తున్నారు. పలాస, కాశీబుగ్గ పరిధిలోని జీడి పరిశ్రమలు మూసేయటం ఇది మొదటిసారి కాదు. గతంలోనూ పలుసార్లు పరిశ్రమమలను మూకుమ్మడిగా మూసేశారు. కిందటేడాది కూడా ఇదే కారణంతో ఇదే సీజన్‌లో రెండు వారాల పాటు పరిశ్రమలను మూసేస్తున్నట్టు యాజమాన్యాలు ప్రకటించాయి. కార్మికుల ఆందోళనలతో దిగొచ్చిన యాజమాన్యాలు వారంలోనే బంద్‌ను విరమించాయి. ధరలు పడిపోయాయని, ఎగమతులు లేవని, రకరకాల కారణాలతో యాజమాన్యాలు ఇలా చేయటం పరిపాటిగా మారింది. నిజానికి ప్రస్తుతం జీడిపప్పుకు విపరీతమైన డిమాండ్ ఉందని మరికొందరు చెబుతున్నారు. యాజమాన్యాలు కేవలం రైతులు, కార్మికుల గొంతు నొక్కేందుకే ఇలా చేస్తున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. జీడి రైతులు, కార్మికుల డిమాండ్లను పక్కదారి పట్టించేందుకే యాజమాన్యాలు పరిశ్రమ మూత డ్రామా ఆడుతున్నాయని వామపక్ష నేతలు విమర్శిస్తున్నారు. అటు జీడి రైతులు, కార్మికులు.. ఇటు పరిశ్రమ యాజమాన్యాలు అందరికీ న్యాయం జరగాలంటే ఇటు రాష్ట్ర ప్రభుత్వం, అటు కేంద్రం సరైన పాలసీని తీసుకురావాలని మేధావులు అభిప్రాయపడుతున్నారు.

# ఆగస్టు 1 నుండి ఈ నియమాలలో మార్పులు.. నేరుగా మీ జేబుపై ప్రభావం




ఆగస్ట్ నెలలో డబ్బుకు సంబంధించిన కొన్ని నియమాలలో మార్పులు ఉండబోతున్నాయి. డబ్బుకు సంబంధించిన నియమాలు ప్రతినెలా మారుతూ ఉంటాయి. హెచ్‌డీఎఫ్‌సీ క్రెడిట్ కార్డ్ నియమాలలో మార్పుల నుండి ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ ధరల వరకు ఆగస్టు 1 నుండి మార్పులు జరుగనున్నాయి. ఈ మార్పులు మీ ఖర్చులపై ప్రభావం చూపుతాయి. ఆగస్ట్ నెలలో డబ్బుకు సంబంధించిన కొన్ని నియమాలలో మార్పులు ఉండబోతున్నాయి. డబ్బుకు సంబంధించిన నియమాలు ప్రతినెలా మారుతూ ఉంటాయి. హెచ్‌డీఎఫ్‌సీ క్రెడిట్ కార్డ్ నియమాలలో మార్పుల నుండి ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ ధరల వరకు ఆగస్టు 1 నుండి మార్పులు జరుగనున్నాయి. ఈ మార్పులు మీ ఖర్చులపై ప్రభావం చూపుతాయి. ఇది మాత్రమే కాదు, ఆగస్టు 1 నుండి ఐటీఆర్ ఫైల్ చేసినందుకు జరిమానా కూడా ఉంటుంది. ఎందుకంటే ఐటీఆర్ ఫైల్ చేయడానికి జూలై 31 చివరి తేదీ. దీని తర్వాత దాఖలు చేస్తే రూ. 5,000 జరిమానా విధిస్తారు. ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ల ధరలు ప్రతి నెల మొదటి తేదీన నిర్ణయించబడతాయి. ఇది ప్రతి ఒక్కరి ఖర్చులను ప్రభావితం చేస్తుంది. జూలైలో ప్రభుత్వం 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధరను తగ్గించింది. అలాగే ఆగస్టులో ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్ ధరలు మరింత తగ్గే అవకాశం ఉంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఆగస్టు 1 నుండి అనేక మార్పులు చేసింది. ఇది దాని క్రెడిట్ కార్డ్ హోల్డర్లపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. ఆగస్టు నుండి, పేటీఎం, క్రెడిట్, వంటి థర్డ్-పార్టీ చెల్లింపు యాప్‌ల ద్వారా చేసే అన్ని అద్దె లావాదేవీలకు లావాదేవీ మొత్తంపై 1% ఛార్జ్ చేస్తారు. ప్రతి లావాదేవీకి రూ. 3000 మాత్రమే పరిమితం చేయబడింది. అయితే, ఒక్కో లావాదేవీకి రూ.15,000 కంటే తక్కువ ఇంధన లావాదేవీలపై ఎలాంటి అదనపు ఛార్జీలు ఉండవు. అదనంగా బకాయి మొత్తాన్ని బట్టి ఆలస్య చెల్లింపు రుసుము విధానం రూ. 100 నుండి రూ. 1,300కి సవరించారు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ తన టాటా న్యూ ఇన్ఫినిటీ, టాటా న్యూ ప్లస్ క్రెడిట్ కార్డ్‌లలో కూడా ఆగస్టు 1 నుండి మార్పులను అమలు చేస్తుంది. టాటా న్యూ ఇన్ఫినిటీ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ క్రెడిట్ కార్డ్ వినియోగదారులు టాటా న్యూ యుపిఐ ఐడిని ఉపయోగించి అర్హత ఉన్న యుపిఐ లావాదేవీలపై 1.5% న్యూకాయిన్‌లను పొందుతారు. గూగుల్ మ్యాప్స్ భారతదేశంలో తన నిబంధనలను మార్చింది. ఇది ఆగస్టు 1 నుండి అమలులోకి వస్తుంది. కంపెనీ భారతదేశంలో తన సేవలకు ఛార్జీలను 70 శాతం వరకు తగ్గించింది. అయితే ఇది సాధారణ వినియోగదారులపై ప్రభావం చూపదు. ఎందుకంటే టెక్ దిగ్గజం వారికి ఎటువంటి అదనపు ఛార్జీలు విధించలేదు. ఆగస్టు నుంచి చెప్పులు, షూస్ వంటి ఫుట్‌వేర్ ఉత్పత్తుల రేట్లు పెరగబోతున్నాయి. ఆగస్టు 1 నుంచి అమలులోకి రానున్న కొత్త నాణ్యత ప్రమాణాలు పాదరక్షల్ని మరింత ఖరీదైనవిగా మార్చబోతున్నట్లు తెలుస్తోంది. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ (%దీ×ూ%) విడుదల ప్రకారం, మార్కెట్ విక్రయించే బూట్లు, చెప్పులు కొత్త నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా తయారీ కావాలి. పాదరక్ష తయారీదారులు 6721, 10702 మార్గదర్శకాలను అనుసరించాలని కోరుతూ, కొత్తగా తీసుకువచ్చిన క్వాలిటీ కంట్రోల్ ఆర్డర్ ఆగస్టు 1, 2024 నుండి అమలు చేయబడుతుంది.

# ఈ వ్యాపారంతో నెలకు లక్షలాది రూపాయల ఆదాయం.. అద్భుతమైన బిజినెస్ ఐడియా



మీరు మీ ఉద్యోగంతో విసుగు చెందితే మీరు వ్యాపారాన్ని ప్రారంభించాలనుకుంటే మీకు మంచి వ్యాపార ఆలోచనను అందిస్తున్నాము. ఇది భారీ ఆదాయాన్ని తెచ్చే వ్యాపార ఆలోచన. త్వరలో మీరు లక్షాధికారి అవుతారు. ప్రస్తుతం కలబందకు డిమాండ్ రోజురోజుకు వేగంగా పెరుగుతోంది. ఇది సౌందర్య ఉత్పత్తులలో, ఆయుర్వేద మందులలో ఉపయోగించబడుతుంది. మీరు మీ ఉద్యోగంతో విసుగు చెందితే మీరు వ్యాపారాన్ని ప్రారంభించాలనుకుంటే మీకు మంచి వ్యాపార ఆలోచనను అందిస్తున్నాము. ఇది భారీ ఆదాయాన్ని తెచ్చే వ్యాపార ఆలోచన. త్వరలో మీరు లక్షాధికారి అవుతారు. ప్రస్తుతం కలబందకు డిమాండ్ రోజురోజుకు వేగంగా పెరుగుతోంది. ఇది సౌందర్య ఉత్పత్తులలో, ఆయుర్వేద మందులలో ఉపయోగించబడుతుంది. అటువంటి పరిస్థితిలో మీరు అలోవెరా జెల్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయడం ద్వారా పెద్ద మొత్తంలో డబ్బు సంపాదించవచ్చు. అలోవెరా జెల్ వడదెబ్బ, నొప్పికి చాలా ప్రయోజనకరంగా పరిగణిస్తారు. చాలా రకాల అలోవెరా క్రీములు మార్కెట్లోకి రావడం మొదలయ్యాయి. అలోవెరా జెల్ ఆహార పరిశ్రమ, సౌందర్య, ఔషధ పరిశ్రమలో విస్తృతంగా ఉపయోగించబడుతుంది. అలోవెరా జెల్ చాలా ప్రత్యేకమైన ఉత్పత్తి. ఇది కలబంద ఆకుల నుండి తయారు చేయవచ్చు. అలోవెరా జెల్ సాధారణంగా చర్మ సంరక్షణ ఉత్పత్తులలో ఉపయోగిస్తారు. ఇలాంటి పరిస్థితుల్లో దీని మార్కెట్ రోజురోజుకూ పెరుగుతోంది. ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ (కెవిఐసి) ఈ వ్యాపారాన్ని ప్రారంభించడానికి ఒక నివేదికను సిద్ధం చేసింది. ఈ నివేదిక ప్రకారం దీని ప్రాజెక్ట్ వ్యయం రూ.24.83 లక్షలు. ఉపశమనం కలిగించే విషయం ఏమిటంటే, మీరు కేవలం రూ.2.48 లక్షలు మాత్రమే పెట్టుబడి పెట్టాలి. మిగిలిన డబ్బును లోన్ ద్వారా పొందవచ్చు. మీకు రూ. 19.35 లక్షల టర్మ్ లోన్ లభిస్తుంది. వర్కింగ్ క్యాపిటల్ కోసం రూ. 3 లక్షలు ఫైనాన్స్ చేయబడుతుంది. ఈ వ్యాపారాన్ని ప్రారంభించడానికి, మీరు జీఎస్టీ రిజిస్ట్రేషన్, ఉద్యోగ్ ఆధార్ నమోదు, ఉత్పత్తి బ్రాండ్ పేరు, అవసరమైతే మీరు దానిని ట్రేడ్‌మార్క్ కూడా పొందవచ్చు. వ్యాపారం కోసం లోన్ మీరు ప్రభుత్వం నుండి ముద్ర లోన్ సహాయం తీసుకోవచ్చు. మీరు ఈ వ్యాపారం నుండి ఏటా రూ. 13 లక్షల వరకు సులభంగా సంపాదించవచ్చు. మొదటి సంవత్సరంలో దాదాపు రూ.4 లక్షల లాభం ఉండవచ్చు. దీని తర్వాత ఈ లాభం వేగంగా పెరుగుతుంది. అలోవెరా జెల్ ప్రపంచ మార్కెట్ కూడా రోజురోజుకు పెరుగుతోంది. అటువంటి పరిస్థితిలో అలోవెరా జెల్ తయారీ వ్యాపారం లాభదాయకంగా ఉంటుంది.

# ఆగస్ట్ 1 నుంచి ఫాస్టాగ్ కొత్త రూల్స్.. అదేంటో తెలుసా?

ఫాస్టాగ్ సంబంధిత సర్వీసులపై ఆగస్టు 1 నుంచి కొత్త రూల్ అమలు కానుంది. ఇప్పుడు వాహనం కొనుగోలు చేసిన తర్వాత 90 రోజుల్లోగా వాహన రిజిస్ట్రేషన్ నంబర్‌ను ఫాస్టాగ్ నంబర్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. నిర్ణీత సమయంలోగా నంబర్‌ను అప్‌డేట్ చేయకపోతే అది హాట్‌లిస్ట్‌లో ఉంటుంది. ఆ తర్వాత అదనంగా మరో 30 రోజులు గడువు ఇస్తారు. ఫాస్టాగ్ సంబంధిత సర్వీసులపై ఆగస్టు 1 నుంచి కొత్త రూల్ అమలు కానుంది. ఇప్పుడు వాహనం కొనుగోలు చేసిన తర్వాత 90 రోజుల్లోగా వాహన రిజిస్ట్రేషన్ నంబర్‌ను ఫాస్టాగ్ నంబర్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. నిర్ణీత సమయంలోగా నంబర్‌ను అప్‌డేట్ చేయకపోతే అది హాట్‌లిస్ట్‌లో ఉంటుంది. ఆ తర్వాత అదనంగా మరో 30 రోజులు గడువు ఇస్తారు. అయితే అందులో కూడా వాహనం నంబర్‌ను అప్‌డేట్ చేయకపోతే ఫాస్టాగ్ బ్లాక్‌లిస్ట్ చేయబడుతుంది. అయితే, ఉపశమనం ఏమిటంటే.. ఫాస్టాగ్ సర్వీస్ ప్రొవైడర్ కంపెనీలు అక్టోబర్ 31 లోపు మొత్తం ఐదు, మూడు సంవత్సరాల ఫాస్టాగ్‌ల కేవైసీని చేయాల్సి ఉంటుంది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా జూన్‌లో ఫాస్టాగ్‌కి సంబంధించి వివరణాత్మక మార్గదర్శకాలను జారీ చేసింది. దీనిలో కేవైసీ ప్రక్రియను ప్రారంభించేందుకు ఫాస్టాగ్ సర్వీస్ ప్రొవైడర్ కంపెనీలకు ఆగస్టు 1 తేదీని నిర్ణయించారు. ఇప్పుడు కంపెనీలకు అన్ని షరతులను నెరవేర్చడానికి ఆగస్టు 1 నుండి అక్టోబర్ 31 వరకు సమయం ఉంటుంది. కొత్త షరతుల ప్రకారం.. కొత్త ఫాస్టాగ్‌ని జారీ చేయడం, ఫాస్టాగ్‌ని మళ్లీ జారీ చేయడం, సెక్యూరిటీ డిపాజిట్, కనీస రీఛార్జ్‌ని కూడా ఎన్‌పీసీఐ నిర్ణయించింది. దీనికి సంబంధించి ఫాస్టాగ్ సర్వీస్ ప్రొవైడర్ కంపెనీలు ప్రత్యేక మార్గదర్శకాన్ని కూడా జారీ చేశాయి. అటువంటి పరిస్థితిలో కొత్త వాహనం కొనుగోలు చేసే లేదా పాత ఫాస్టాగ్ ఉన్న వారందరికీ సమస్య పెరుగుతుంది. దీనితో పాటు, ఫాస్టాగ్‌ని ఉపయోగించే వ్యక్తులు కూడా ఇప్పుడు జాగ్రత్తగా ఉండాలి.

# ఎల్‌టీసీజీ రద్దు ప్రతిపాదనే లేదు.. తేల్చేసిన కేంద్ర మంత్రి పంకజ్ చౌదరి



దీర్ఘకాలిక పెట్టుబడి లాభాలపై పన్ను పన్ను వల్ల 2022-23 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ ఖజానాకు రూ.98,681 కోట్ల ఆదాయం లభించింది. కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి మంగళవారం రాజ్యసభలో ఈ సంగతి ప్రకటించారు. 2018-19 ఆర్థిక సంవత్సరం నుంచి 2022-23 ఆర్థిక సంవత్సరం వరకూ ఎల్టీసీజీ టాక్స్ ద్వారా వచ్చిన ఆదాయం వివరాలను సభ్యులకు వెల్లడించారు. ఈక్విటీ ఓరియెంటెడ్ మ్యూచువల్ ఫండ్స్ లో దీర్ఘకాలిక పెట్టుబడి లాభాలపై పన్ను విధానాన్ని 2018 నుంచి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్నది. రూ.లక్ష వరకూ ఆదాయంపై పన్ను రాయితీ, మిగతా పెట్టుబడులపై 10 శాతం ఎల్టీసీజీ పన్ను విధిస్తారు. 2021-22లో రూ.86,075.49 కోట్ల ఎల్టీసీజీ పన్ను వసూలైందని పంకజ్ చౌదరి చెప్పారు. 2022-23లో 15 శాతం పుంజుకుని రూ.98,681.34 కోట్ల ఎల్టీసీజీ పన్ను వసూలైందన్నారు. 2018-19లో రూ.29,220 కోట్లు, 2019-20లో రూ.26,008 కోట్లు, 2020-21లో రూ.38,589 కోట్ల ఎల్టీసీజీ పన్ను వసూలైందని పంకజ్ చౌదరి వెల్లడించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో ఈక్విటీలు లేదా మ్యూచువల్ ఫండ్స్ లో పెట్టుబడులపై ఎల్టీసీజీ పన్ను విధానాన్ని ఎప్పటి నుంచి రద్దు చేస్తారన్న సభ్యుల ప్రశ్నలకు సమాధానం ఇచ్చిన పంకజ్ చౌదరి.. అటువంటి ప్రతిపాదనేదీ లేదని చెప్పారు. ఈక్విటీలు, మ్యూచువల్ ఫండ్స్ లో పెట్టుబడులపై ఈ ఆర్థిక సంవత్సరం నుంచి 10 నుంచి 12.5 శాతం వరకూ ఈక్విటీలు, ఈక్విటీల ఆధారిత ఎల్టీసీజీ పన్ను పెంచుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ 2024-25 ఆర్థిక సంవత్సర బడ్జెట్ ప్రతిపాదనల్లో తెలిపారు. అలాగే రూ.లక్ష నుంచి రూ.1.25 లక్షల వరకూ ఎల్టీసీజీ పన్ను మినహాయింపు పరిమితి పెంచినట్లు తెలిపారు.

# ఆదాయప్పు పన్ను రిటర్న్ దాఖలు గడువును ఆగస్టు 31 వరకు పెంచండి




2024-25 అసెస్‌మెంట్ సంవత్సరానికి ఆదాయపు పన్ను రిటర్న్‌లను దాఖలు చేయడానికి గడువును ఆగస్టు 31 వరకు పొడిగించాలని ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ టాక్స్ ప్రాక్టీషనర్స్ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్‌ని కోరింది. పలు రాష్ట్రాల్లో వరదలు రిటర్న్ ఫైలింగ్ ప్రక్రియపై తీవ్ర ప్రభావం చూపాయని ఏఐఎఫ్‌టీపీ జాతీయ అధ్యక్షుడు నారాయణ జైన్, నారాయణ్ జైన్, డైరెక్ట్ ట్యాక్స్ రిప్రజెంటేషన్ కమిటీ చైర్మన్ ఎస్ఎం సురానా పేర్కొన్నారు. ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్‌లో కొండచరియలు విరిగిపడడంతో ఈ కష్టాలు మరింతగా పెరిగాయన్నారు. ఆదాయపు పన్ను పోర్టల్, సాఫ్ట్‌వేర్‌లో సమస్యలు ఉన్నాయని, వివిధ ఫారమ్‌లను డౌన్‌లోడ్ చేయడం, ధ్రువీకరణలో ఇబ్బందులు ఉన్నాయని ఓ మెమోరాండంలో పేర్కొన్నారు. అదే సమయంలో బ్యాంకుల ద్వారా సెల్ఫ్ అసెస్‌మెంట్ పన్ను చెల్లింపు, చలాన్‌లను డౌన్‌లోడ్ చేసే ప్రక్రియకు సైతం సమయం పడుతుందని తెలిపారు. ఇదిలా ఉండగా వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులు 2024-25 అసెస్‌మెంట్ ఇయర్‌కు సంబంధించిన ఐటీఆర్ దాఖలు చేసేందుకు ఈ నెల 31తో గడువు ముగియనున్నది. గడువులోగా ఐటీఆర్ దాఖలు చేయకపోతే జరిమానా విధించే అవకాశం ఉన్నది. ఈ క్రమంలో ఐటీఆర్‌ను ఫైల్ చేయడంలో సాంకేతిక సమస్యలు, ఇతర అవాంతరాల నేపథ్యంలో ఆదాయపు పన్ను చెల్లింపుదారులు గడువు పొడిగించాలని కోరుతున్నారు. అయితే, ఈ విషయంలో ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రకటన చేయలేదు. గడువులోగా ఐటీఆర్ దాఖలు చేయలేకపోతే ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 234 జరిమానా, వడ్డీ సైతం చెల్లించాల్సి రానున్నది. అదనంగా సెక్షన్ 234ఎఫ్ లేట్ ఫీజును సైతం విధిస్తుంది. ఆదాయాన్ని బట్టి రూ.1,000 నుంచి రూ.5వేల జరిమానా విధించే ఛాన్స్ ఉంది. అంతే కాకుండా పలు తగ్గింపులు, మినహాయింపులను క్లెయిమ్ చేసే అవకాశాన్ని కోల్పోయే ప్రమాదం ఉంటుంది.

# నిరుడు రాష్ట్రానికి 28 వేల కోట్ల పెట్టుబడులు 85 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు



హైదరాబాద్, జూలై 30 : రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన టీజీ ఐ-పాస్ (తెలంగాణ ఇండస్ట్రియల్ ప్రాజెక్ట్ అప్రూవల్ అండ్ సెల్ఫ్ సర్టిఫికేషన్ సిస్టం), టీ-ప్రైడ్ (తెలంగాణ ప్రోగ్రామ్ ఫర్ ర్యాపిడ్ ఇంక్యుబేషన్ ఆఫ్ దళిత్ ఇంటర్‌ప్రెన్యూర్స్), టీ-ఐడియా (తెలంగాణ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్ అడ్వాన్స్‌మెంట్) విధానాలతో అద్భుత ఫలితాలు వచ్చాయి. టీజీ ఐ-పాస్ వల్ల రాష్ట్రం పెట్టుబడులకు గమ్యస్థానంగా మారింది. గత ఆర్థిక సంవత్సరం (2023-24)లో రూ.28 వేల కోట్లకుపైగా పెట్టుబడులు వచ్చాయి. తద్వారా సుమారు 85 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. టీ-ప్రైడ్ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, వికలాంగ వర్గాలకు రూ.402 కోట్ల ప్రోత్సాహకాలను అందించారు. 2023-24 ఆర్థిక సర్వే వెల్లడించిన వివరాల ప్రకారం.. బీఆర్ఎస్ ప్రభుత్వం అవలంబించిన స్నేహపూర్వక విధానాలతో తెలంగాణకు పారిశ్రామిక రంగంలో మంచి గుర్తింపు లభించింది. గత ఏడాది కాలంలో 2,677 యూనిట్లకు అనుమతులు జారీచేయగా.. వాటిలో ఇప్పటికే 1,348 యూనిట్లు ఉత్పత్తి ప్రారంభించాయి. తద్వారా 32,502 మంది ఉపాధి పొందుతున్నారు. జనరల్ క్యాటగిరీ అభ్యర్థులకు సంబంధించిన టీ-ఐడియా స్కీమ్ ద్వారా 2,239 యూనిట్లకు రూ.345.98 కోట్లు మంజూరు చేశారు. ఈ స్కీమ్ కింద యూనిట్లు స్థాపించేవారికి పెట్టుబడి రాయితీలతోపాటు ల్యాండ్ కాస్ట్ రీయింబర్స్‌మెంట్, ఎస్‌జీఎస్టీ రీయింబర్స్‌మెంట్, పవర్‌కాస్ట్ రీయింబర్స్‌మెంట్, పావలా వడ్డీ తదితర ప్రోత్సాహకాలను ఇస్తున్నారు. టీ-ప్రైడ్ కింద ఎస్సీలు ఏర్పాటు చేసుకున్న 2,211 యూనిట్లకు రూ.121.72 కోట్లు, ఎస్టీలకు సంబంధించిన 4,800 యూనిట్లకు రూ.280.18 కోట్లు, వికలాంగులు ఏర్పాటు చేసుకున్న 196 యూనిట్లకు రూ. 13.43 కోట్ల సబ్సిడీలు అందజేశారు. గత ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ 3 మెగా ఇండస్ట్రీల నుంచి రూ.22,000 కోట్ల పెట్టుబడులు సాధించింది. వీటిలో జేఎస్‌డబ్ల్యూ నియో ఎనర్జీ రూ.9,000 కోట్లతో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు ఏర్పాటుకు, గోడీ ఇండియా రూ.8,000 కోట్లతో గిగా స్కేల్ సెల్స్‌తోపాటు లిథియం, సోడియం అయాన్ బ్యాటరీల తయారీ పరిశ్రమలను ఏర్పాటు టేయనుండగా.. వెబ్ వర్క్స్ సంస్థ రూ.5,200 కోట్లతో డాటా సెంటర్లను ఏర్పా టు చేయాలని నిర్ణయించింది. రాష్ట్రంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమ (ఎంఎస్ఎంఈ)ల ఏర్పాటుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసింది. తద్వారా ఉద్యమ్ పోర్టల్‌లో నమోదైన పరిశ్రమల వివరాల ప్రకారం.. 2020 నుంచి 2024 వరకు 9,21,883 యూనిట్లు ఏర్పాటయ్యాయి. ఇందులో తయారీ రంగానికి సంబంధించిన 1,90,669 యూనిట్లు, సేవల రంగానికి చెందిన 7,31,214 యూనిట్లు ఉన్నాయి.




# పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ దూకుడు.. లైన్‌లో ప్రభాస్, సన్నీడియోల్, రవితేజ, శేష్, తేజ




ఇప్పుడు మనకు తరుచూ వినిపిస్తున్న మాట, కనిపిస్తున్న పేరు పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ. వరుసగా భారీ బడ్జెట్ చిత్రాలనే కాకుండా కంటెంట్ బేస్డ్ సినిమాలతో ప్రత్యేకమైన పేరును సంపాదించుకుంటోంది. ప్రస్తుతం ఓ డజన్ చిత్రాల వరకు ఏక కాలంలో నిర్మిస్తోంది. ఇప్పుడు మనకు తరుచూ వినిపిస్తున్న మాట, కనిపిస్తున్న పేరు పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ. వరుసగా భారీ బడ్జెట్ చిత్రాలనే కాకుండా కంటెంట్ బేస్డ్ సినిమాలను రూపొందిస్తూ ప్రత్యేకమైన పేరును సంపాదించుకుంటోంది. ప్రొడ్యూసర్ విశ్వ ప్రసాద్ తన టేస్ట్‌కు తగ్గట్టుగా అన్ని ఒక్క జానర్‌కే పరిమితం కాకుండా వివిధ రకాల జానర్లలో అద్భుతమైన ప్రాజెక్టులను నిర్మిస్తున్నారు. ఆకర్షణీయమైన కథనాలను రూపొందించడంలో, విభిన్న కథాకథనాలను అన్వేషించడంలో నిర్మాణ సంస్థ ఎప్పుడూ ముందుంటూ వస్తోంది. తాజాగా మహారాజా రవితేజ, హరీష్ శంకర్ కాంబోలో పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించిన మిస్టర్ బచ్చన్ ఆగస్ట్ 15న థియేటర్లలోకి రాబోతోంది. ఇటీవల విడుదలైన పాటలు, టీజర్ మంచి స్పందనను రాబట్టుకున్నాయి. సోషల్ మీడియాలో ట్రెండ్ కూడా అయ్యాయి. అయితే ఇప్పుడు ఇదే నిర్మాణ సంస్థ నుంచి మరో భారీ చిత్రం రాజా సాబ్ రాబోతోంది. దర్శకుడు మారుతి ఇటీవలే ఈ సినిమా నుంచి గ్లింప్స్ రిలీజ్ చేసి ఒక్కసారిగా అంచనాలు పెంచేశారు. ఇందులో ప్రభాస్ అద్భుతమైన కొత్త లుక్‌లో కనిపించారు. గ్లింప్స్‌కి పాజిటివ్ రియాక్షన్ రావడంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. ఇదిలాఉండగా.. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ టీజీ విశ్వ ప్రసాద్ ప్రస్తుతం తన ప్రొడక్షన్ సినిమాల లైనప్ మరింత ఇంట్రెస్టింగ్‌గా ఉంది. ఇప్పటికే శర్వానంద్‌తో చేసిన మనమే చిత్రం విడుదలవ్వగా ఇంకా స్టార్ హీరోలు, స్టార్ క్యాస్టింగ్‌తో అద్భుతమైన కంటెంట్-సెంట్రిక్ మూవీస్‌లను పట్టాలెక్కించింది. అదేవిధంగా శ్రీను వైట్ల, గోపిచంద్ కాంబినేషన్‌లో విశ్వం తేజ సజ్జతో మిరాయ్, అడివి శేష్‌తో విష్టుతో స్వాగ్ వంటి చిత్రాలను నిర్మిస్తున్నారు. అంతే కాకుండా, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఇటీవలే సన్నీ డియోల్, గోపీచంద్ మలినేనిల డైనమిక్ కాంబినేషన్‌తో కొత్త ప్రాజెక్ట్, బెంగాలీలో తీస్తున్న మా కాళి ను ప్రకటించింది.

# వీళ్లు బాగుపడరు! నా సినిమా పూర్తి చేసేందుకు.. హీరో హీరోయిన్ల చుట్టూ మూడేండ్లు తిరిగా!



నిర్మాతలను విస్మరించే ఏ ఒక్క నటుడు కెరీర్‌లో పైకి ఎదగలేరని నిర్మాత తిరుమలై అన్నారు. అశోక్ సెల్వన్, అవంతిక మిశ్రా జంటగా టి క్రియేషన్స్ బ్యానరుపై నిర్మాత తిరుమలై నిర్మించిన చిత్రం 'ఎమక్కు తొళిల్ రొమాన్స్'. బాలాజీ కేశవన్ దర్శకుడు. ఈ చిత్రం ఆడియో, ట్రైలర్ ఇటీవల విడుదల చేశారు. ఇందులో నిర్మాతల సంఘానికి చెందిన ముఖ్య నేతలతో పాటు ఫెఫ్సీ అధ్యక్షుడు ఆర్‌కె.సెల్వమణి తదితర సినీ ప్రముఖులు పాల్గొన్నారు. అయితే, హీరో అశోక్ సెల్వన్ , హీరోయిన్ అవంతిక మిశ్రా మాత్రం హాజరుకాలేదు. ఈ సందర్భంగా నిర్మాత తిరుమలై మాట్లాడుతూ, 'ఈ సినిమాను పూర్తి చేసేందుకు మూడేళ్ళపాటు ఒక నటుడిని, నటిని గాలించి గాలించి అలసిపోయాను. ఆ బాధ వర్ణనాతీతం. ఈ చిత్ర హీరో అశోక్ సెల్వన్ కూడా ఒక చిత్రాన్ని నిర్మించారు. ఆయనకు ఎంత డబ్బు ఇవ్వాలో అంత డబ్బు ఇచ్చి నా సినిమా షూటింగ్ కోసం డేట్స్ అడిగాను. ఆ సమయంలో ఆయనకు రూ.31 లక్షలు ఇచ్చాను. ఇపుడు అతని పారితోషికం రూ.2 లేదా రూ.3 కోట్లు అవ్వొచ్చు. నేను ఇచ్చిన రూ.31 లక్షలకు వడ్డీ వేసినా కోటి రూపాయలు అవుతుంది అని అన్నారు. నిర్మాతలను పట్టించుకోని ఏ నటుడు కూడా ఉన్నత స్థితికి చేరుకున్న దాఖలా లేదు. ఈ స్టోరీ నచ్చడం వల్లే కదా ఆయన ఈ సినిమాలో నటించేందుకు సమ్మతించారు. రెండున్నర గంటల సమయం కేటాయించాలని రెండున్నర నెలలుగా ప్రాధేయ పడుతున్నా. ఇదిగో చెబుతాను.. అదిగో చెబుతాను అంటూ కాలయాపన చేశారు. ఈ సినిమా ప్రమోషన్ కార్యక్రమలకు హీరో వచ్చి ప్రమోట్ చేయాలి. ఒక సినిమా హిట్ అయితే అధికంగా సంపాదించుకునేది నటీనటులే కదా. ఒక దర్శకుడికి కొండంత బలం ఆ చిత్రంలో నటించే నటీనటులే. అలాంటి దర్శక నిర్మాతల మనసులను గాయ పరిచే నటీనటులు ఎన్నటికీ బాగుండరు' అని ఆయన తన మనసులోని ఆవేదనను వ్యక్తం చేశారు. కాగా, ఈ చిత్రంలోని ఇతర పాత్రలను సీనియర్ నటి ఊర్వశి, ఎంఎస్ భాస్కర్‌బీ విజయ్ వరదరాజ్ తదితరులు పోసించారు. నివాస్ కె.ప్రసన్న సంగీతం. ఈ సినిమాను ఆగస్టులో విడుదల చేయనున్నారు.

# డెస్టినేషన్ వెడ్డింగ్ అక్కడ ప్లాన్ చేసిన కిరణ్ అబ్బవరం



ఈ మధ్యకాలంలో డెస్టినేషన్ వెడ్డింగ్ అనేది అందరి అభిరుచిగా మారిపోయింది. ముఖ్యంగా సెలబ్రెటీలు వారి ఆర్థిక సామర్థ్యం బట్టి ఇండియాలో కొన్ని ప్రాంతాలని ఎంపిక చేసుకుంటూ డెస్టినేషన్ వెడ్డింగ్ చేసుకుంటున్నారు. కొంతమంది విదేశాలలో వారికి ఇష్టమైన ప్రదేశాలలో గ్రాండ్ గా పెళ్లిళ్లు చేసుకొని ఒకటవుతున్నారు. వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి జంట ఇటలీలో డెస్టినేషన్ వెడ్డింగ్ చేసుకున్నారు. ఈ ఏడాది టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం పెళ్లి పీటలు ఎక్కబోతున్న సంగతి తెలిసిందే. కిరణ్ అబ్బవరం మొదటి సినిమా హీరోయిన్ రహస్య గోరఖ్ తో చాలా కాలంగా ప్రేమాయణం సాగిస్తున్నారు. ఫైనల్ గా పెద్దలని ఒప్పించి వీరిద్దరూ భార్యాభర్తల బంధంలోకి అడుగుపెట్టబోతున్నారు. ఇప్పటికే ఎంగేజ్మెంట్ చేసుకున్నారు. ఆగష్టు 22న వీరిద్దరు పెళ్లి పీటలు ఎక్కబోతున్నారు. వీరు తమ పెళ్లిని కేరళలో డెస్టినేషన్ వెడ్డింగ్ కి ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల మధ్యలోనే ఈ పెళ్లి వేడుక కేరళలో జరగబోతోందంట. %ూశ్రీంశీ =ఋం% - కృతి సనోన్‌ని ఫాలో అవుతున్న షాడో? ఇప్పటికే వెన్యూ కూడా ఫైనల్ చేసినట్లు తెలుస్తోంది. రాజావారు రాణిగారు సినిమాలో రహస్య గోరఖ్, కిరణ్ అబ్బవరం జంటగా నటించారు. ఆ మూవీ షూటింగ్ సమయంలోనే ఇద్దరి మధ్య ప్రేమ చిగురించినట్లు తెలుస్తోంది. అయితే కెరియర్ లో సక్సెస్ అయిన తర్వాత పెళ్లి చేసుకోవాలని డిసైడ్ అయ్యి వారి ప్రేమని సీక్రెట్ గా ఉంచారు. కిరణ్ అబ్బవరం ప్రస్తుతం టాలీవుడ్ లో హీరోగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సొంతం చేసుకున్నారు. దీంతో పెళ్లి పీటలు ఎక్కడానికి సిద్ధమయ్యారు. ఎంగేజ్మెంట్ ద్వారా వీరి ప్రేమని నెక్స్ట్ లెవల్ కి తీసుకొని వెళ్తున్నట్లు రివీల్ చేశారు. ఇదిలా ఉంటే ప్రస్తుతం కిరణ్ అబ్బవరం "క" అనే మూవీ చేస్తున్నారు. పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా డిఫరెంట్ కాన్సెప్ట్ తో ఈ సినిమా రెడీ అవుతోంది. మూవీపైన కిరణ్ అబ్బవరం చాలా హోప్స్ పెట్టుకున్నారు. రీసెంట్ గా వచ్చిన టీజర్ తోనే "క" మూవీ బిజినెస్ ఆల్ మోస్ట్ క్లోజ్ అయినట్లు తెలుస్తోంది. ఈ సినిమాకి కిరణ్ అబ్బవరం రెమ్యునరేషన్ తీసుకోవడం లేదంట. లాభాలలో వాటా తీసుకోబోతున్నట్లు తెలుస్తోంది. మూవీకి నిర్మాణ భాగస్వామిగా కిరణ్ ఉన్నారు. ఈ ఏడాదిలోనే "క" మూవీ రిలీజ్ కాబోతోంది. పెళ్లి తర్వాత ఈ సినిమా రిలీజ్ పైన అఫీషియల్ ఎనౌన్స్ మెంట్ వచ్చే అవకాశం ఉందంట. "క" మూవీ రిలీజ్ తర్వాత దిల్ రుబా సినిమాని కిరణ్ స్టార్ట్ చేసే అవకాశం ఉన్నట్లు టాక్.

# స్టార్ హీరో విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా ఘనంగా దర్శక సంజీవని మహోత్సవం కార్యక్రమం

తెలుగు ఫిల్మ్ డైరెక్టర్స్ అసోసియేషన్ తమ సభ్యులకు హెల్త్ ఇన్సురెన్స్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని దర్శక సంజీవని మహోత్సవం పేరుతో ఘనంగా నిర్వహించింది. హైదరాబాద్ లో జరిగిన ఈ కార్యక్రమంలో స్టార్ హీరో విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో దర్శకుల సంఘం అధ్యక్షులు వీరశంకర్, ఉపాధ్యక్షులు సాయి రాజేశ్, నిర్మాత టీజీ విశ్వప్రసాద్, రచయిత పరుచూరి గోపాలకృష్ణ, దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజతో పాటు దర్శకుల సంఘం సభ్యులు, చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ హెల్త్ కార్డులను స్వర్గీయ దర్శకరత్న దాసరి నారాయణరావు గారి పేరు మీద దాసరి హెల్త్ కార్డుగా సభ్యులకు అతిథుల చేతుల మీదుగా అందజేశారు. శ్రేయాస్ మీడియా ఆధ్వర్యంలో ఈ ఈవెంట్ జరిగింది. ఈ కార్యక్రమంలో దర్శకుల సంఘం అధ్యక్షుడు వీరశంకర్ మాట్లాడుతూ - మా డైరెక్టర్స్ అసోసియేషన్ కమిటీగా మేము ఎన్నికయ్యాక సంక్షేమ కార్యక్రమాలపై దృష్టిసారించాం. మా సంఘంలో సభ్యుడికి ఏదైనా ఇబ్బంది కలిగితే గతంలో 25 వేల రూపాయలు ఇచ్చేవారు. ఆ తర్వాత అది లక్ష రూపాయలకు పెంచారు. అయితే చాలా మంది సభ్యులు హెల్త్ ఇన్సూరెన్స్ ఇస్తే బాగుంటుందని అడిగేవారు. మేము ఈసారి ఎలక్షన్స్ లో అవసరమైన సభ్యులకు ఉచితంగా హెల్త్ ఇన్సూరెన్స్ ఇస్తాం. అది కూడా అసోసియేషన్ మూలధనం ముట్టుకోకుండా బయట నుంచి ఫండ్స్ సేకరించి అందిస్తామని హామీ ఇచ్చాం. హామీ ఇచ్చినట్లే ఓరియెంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా ఉచిత హెల్త్ కార్డ్స్ అందిస్తుండటం సంతోషంగా ఉంది. దీనంతటికీ కర్త, కర్మ, క్రియ మా సాయి రాజేశ్. సంఘంలోని 720 మంది అవసరమైన వారు ఈ హెల్త్ కార్డులకు అప్లై చేసుకున్నారు. వారి కుటుంబ సభ్యులతో కలిపి మొత్తం 1920 మందికి ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాం. ఈ రోజు మా ఈవెంట్ లో హీరో విజయ్ దేవరకొండ, నిర్మాత టీజీ విశ్వప్రసాద్, ఇతర పెద్దలంతా అతిథులుగా పాల్గొనడం ఆనందంగా ఉంది. అన్నారు. దర్శకుల సంఘం ఉపాధ్యక్షులు సాయిరాజేశ్ మాట్లాడుతూ - అసోసియేషన్ సభ్యులు హెల్త్ కార్డ్ లు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలియగానే మా కమిటీలో మొదటి ప్రాధాన్యత కింద ఆ అంశాన్ని చేర్చాం. హెల్త్ కార్డుల విషయం చెప్పగానే చిత్ర పరిశ్రమలోని ఎంతమంది స్పందించి ఆర్థిక సాయం చేశారు. ప్రభాస్ గారు 35 లక్షలు ఇచ్చారు. నా ఫ్రెండ్, ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ 10 లక్షలు, బన్నీ వాస్ గారు, యూవీ వంశీ గారు ఇలా చాలా మంది ఆర్థిక సాయం అందించారు. మంచి హెల్త్ ఇన్సూరెన్స్ సెలెక్ట్ చేయడం కోసమే కొంత టైమ్ పట్టింది. హీరో విజయ్ దేవరకొండ మా కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉంది. ఆయన తన ఫౌండేషన్ ద్వారా వందలాది మందికి హెల్ప్ చేశారు. మీలో ఎవరికీ ఈ హెల్త్ కార్డ్ అవసరం రావొద్దని కోరుకుంటున్నా. అన్నారు హీరో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ - ఈ రోజు దర్శకుల సంఘం నిర్వహిస్తున్న ఈ మంచి కార్యక్రమంలో భాగమవడం సంతోషంగా ఉంది. మీరంతా డ్రీమర్స్. డ్రీమర్స్ కష్టాలు ఎలా ఉంటాయో నేను హీరోగా ఎదగకముందు చూశాను. స్థిరమైన ఆదాయం ఉండదు, భవిష్యత్ మీద భరోసా ఉండదు. కానీ మీ కలను సాకారం చేసుకోవడంలో ముందుకు సాగుతుంటారు. ఈ అసోసియేషన్ సభ్యులు నా దగ్గరకు వచ్చి కలిసినప్పుడు ఈ కమిటీలో ఒక ఎనర్జీ కనిపించింది. తమ సభ్యులకు ఏదో మంచి చేయాలనే తపన కనిపించింది. మధ్యాహ్నం భోజనం పెట్టడం అలాగే ఉచిత హెల్త్ కార్డ్స్ ఇవ్వడం మంచి ఆలోచన. ఈ ప్రయత్నంలో భాగమైన ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నా. ఈ అసోసియేషన్ కు నా సపోర్ట్ ఎప్పుడూ ఉంటుంది. అన్నారు.

# నేషనల్ క్రష్ అంటే ఆవిడ ఫీలైందా?




నేషనల్ క్రష్ అంటే అందరికీ గుర్తొచ్చేది రష్మిక మందన్నా. అమ్మడికి పుష్ప తర్వాత వచ్చిన గుర్తింపు అది. అంతవరకూ అమ్మడి ట్యాలెంట్ కేవలం సౌత్ కే పరిమితమైంది. పుష్ప విజయం పాన్ ఇండియాలో సంచలనమవ్వడంతో రష్మిక రేంజ్ మారింది. ఆ రకంగా అప్పటి నుంచి నేషనల్ క్రష్ గా ఫేమస్ అయింది. అటుపై బాలీవుడ్ లోనూ సినిమాలు చేయడంతో రష్మికకి తిరుగులేని తార అన్న ట్యాగ్ ని సొంతం చేసుకుంది. ఇప్పుడు ఏకంగా అక్కడి స్టార్ హీరోలతోనే సినిమాలు చేస్తోంది. బాలీవుడ్ స్టార్ హీరోయిన్లకు అమ్మడు ఇంకా అడుగు దూరంలోనే ఉంది. సల్మాన్ ఖాన్ తో సికందర్ లో నటిస్తోంది. అలాగే మరికొంత మంది యంగ్ హీరోలకు జోడీగా నటిస్తోంది. ఇలా ఉత్తరాదిన రష్మిక జర్నీ సాగుతోంది. సరిగ్గా ఇదే సమయంలో ఇటీవలే నేషనల్ క్రష్ అంటూ హాట్ బ్యూటీ త్రిప్తీ డిమ్రీ కూడా తెరపైకి వచ్చింది. ఆరేడు సినిమాలు చేసినా రాని గుర్తింపు ఒకే ఒక్క యానిమల్ తోపాన్ ఇండియాలో దక్కించుకున్న సంగతి తెలిసిందే. ఈ విజయం తరువాత త్రిప్తీ చాలా కొత్త ప్రాజెక్ట్ లకు సైన్ చేసింది. బాలీవుడ్ అంతటా బాబిగా ఫేమస్ అయింది. ఆ క్రేజ్ తో మరిన్ని అవకాశాలు వస్తున్నాయి. తాజాగా కొన్ని రోజుల క్రితమే ఈ బ్యూటీని కూడా నెటి జనులు నేషనల్ క్రష్ అంటూ కొత్త పిలుపు మొదలు పెట్టారు. అంతవరకూ బాబిగా హైలైట్ చేసిన జనం కొత్తగా నేషనల్ క్రష్ అనడం ఆసక్తికరంగా మారింది. గతవారమైతే ఏకంగా ట్రెండింగ్ లోనే నిలిచింది. అయితే త్రిప్తీని ఇలా సంబంధించడంపై రష్మిక ఫీలవుతుందనే టాక్ వినిపిస్తుంది. తనకి మాత్రమే సొంతమైన ట్యాగ్ తో మిగతా నటుల్ని ఎలా పిలుస్తారు? అనే అంశాన్ని తన పీఆర్ టీమ్ వద్ద ప్రస్తావిం చిందిట. దీంతో రష్మిక ఈ విషయంలో కాస్త అసంతృప్తిగానే ఉందనిపిస్తుంది. మరి ఈ ట్యాగ్ ని పర్మినెంట్ చేసుకోవడం అంటే ఎలా? అంటే అందుకు ఛాన్స్ లేదు. నెటి జనులు ఇచ్చిన ట్యాగ్ కి ఎలాంటి రిజిస్ట్రేషన్ ఉండదు. అదే ట్యాగ్ పరిశ్రమ గుర్తించి ఇస్తే అవకాశం ఉంటుంది. త్రిప్తీ నటించిన %-%యానిమల్%-% లో రష్మిక మందన్న రణబీర్ కి భార్య పాత్ర పోషించిన సంగతి తెలిసిందే.

# హెబ్బా.. ఆ గ్లామర్ డోస్ అస్సలు తగ్గలే..



హెబ్బా పటేల్.. ఈ బ్యూటీకి యూత్ లో సెపరేట్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న విషయం తెలిసిందే. స్టార్ హీరోయిన్ ట్యాగ్ ను దక్కించుకోనప్పటికీ క్రేజ్ మాత్రం సొంతం చేసుకుంది. కుమారి 21 ఎఫ్ మూవీతో కుర్రాళ్ల క్రష్ లిస్ట్ లోకి చేరిపోయింది. అయితే సుమారు పదేళ్ల క్రితం అధ్యక్ష మూవీతో సినీ ఇండస్ట్రీలోకి వచ్చిన హెబ్బా.. అలా ఎలా మూవీతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. కుమారి 21 ఎఫ్ సినిమాలో తన అందం, అభినయంతో ఓ రేంజ్ లో ఆడియన్స్ ను అలరించింది. ఆ సినిమా తర్వాత వరుస ఆఫర్లు అందుకుంది. ఈడో రకం ఆడో రకం, ఎక్కడికి పోతావు చిన్నవాడ, నాన్న నేను నా బాయ్ ఫ్రెండ్స్, అందగాడు, మిస్టర్, 24 కిస్సెస్ తో పాటు అనేక సినిమాల్లో నటించింది. కానీ అనుకున్నంత స్థాయిలో హిట్లు సాధించలేకపోయింది. ఇక ఓదెల రైల్వే స్టేషన్ మూవీలో అదిరిపోయే రోల్ చేసి మంచి హిట్ అందుకుంది. ఇటీవల గీత, శాసనసభ, హనీమూన్ ఎక్స్ ప్రెస్ చిత్రాల్లో నటించింది. ఇప్పుడు వరుస సినిమాల్లో నటిస్తూ బిజీ బిజీగా గడుపుతోంది. %ూశ్రీంశీ =ఋం% - సిగరెట్ తాగుతూ కెమెరాలకు చిక్కిన నటి అయితే కెరీర్ పరంగా ఎంత బిజీగా ఉన్నా.. సోషల్ మీడియాలో యమా యాక్టివ్ గా ఉంటోంది హెబ్బా పటేల్. ఎప్పటికప్పుడు తన పర్సనల్ తో పాటు సినిమా అప్డేట్స్ ను షేర్ చేసుకుంటూ ఉంటోంది. పిక్స్ తో పాటు డ్యాన్స్ వీడియోలు పోస్ట్ చేస్తూ సందడి చేస్తుంటోంది. అదిరిపోయే ఔట్ ఫిట్స్ లో అందాలు ఆరబోస్తూ అలరిస్తుంటోంది. రకరకాల డ్రెస్సుల్లో సూపర్ పోజులు ఇచ్చి మైమరిపిస్తుంటోంది. పొట్టి బట్టల్లో ఫిదా చేస్తూ ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో ట్రెండింగ్ లోనే ఉంటోంది. తాజాగా కొత్త పిక్స్ షేర్ చేసింది అమ్మడు. సింపుల్ లెహంగా వేసుకుని వయ్యారాలు ఒలకబోసింది. అదిరిపోయిన డ్రెస్ తో హొయలు ఒలికించింది. రకరకాల పోజులు ఇస్తూ ఫిదా చేసింది. డీసెంట్ గా కనిపిస్తూనే గ్లోయింగ్ స్కిన్ తో మాయ చేసింది. క్రేజీ ఇయర్ రింగ్స్ అమ్మడు అందాన్ని మరింత పెంచాయి. హెబ్బా పోస్ట్ చేసిన పిక్స్.. క్షణాల్లో వైరల్ అయిపోయాయి. లైకులు కొడుతూ ఫోటోలు తెగ షేర్ చేస్తున్నారు నెటిజన్లు, అభిమానులు. లవ్ అండ్ ఫైర్ ఎమోజీలను కామెంట్స్ గా పెడుతున్నారు.

# నడువొంపులు నాభి సొగసుతో చంపేస్తోంది అవును.. ఆమె నాగినిలా మాయ చేస్తోంది!



అవును.. ఆమె నాగినిలా మాయ చేస్తోంది! నాగ స్వరం ముందు ఆడే త్రాచులా కనిపిస్తోంది. ఆ అందాల నయగారం నడువొంపులు.. నాభి సొగసుతో కిల్ చేస్తోంది. వాలు చూపులతో వలలు విసురుతోంది. ఈ బ్యూటీ ట్రాప్ లో పడనిది.. వలలకు చిక్కనిది ఎవరు? కచ్చితంగా ఈ అందానికి దాసోహం అనాల్సిందే. బుల్లితెర నుంచి వెండితెరకు ప్రమోటైన మౌనిరాయ్ గురించే ఇదంతా. ఏక్తా కపూర్ నిర్మించిన బుల్లితెర షో క్యుంకీ సాస్ భీ కభీ బహు థీతో తన నటనా జీవితాన్ని ప్రారంభించిన మౌని రాయ్, గోల్డ్ చిత్రంతో సినీరంగంలో ప్రవేశించింది. సినిమాలు చేస్తూనే మ్యూజిక్ వీడియోలలో విజయవంతమైన పరివర్తనను సాధించింది. తనదైన అద్భుత రూపం ప్రతిభతో మెస్మరైజ్ చేసింది ఈ బ్యూటీ. మౌనికి సోషల్ మీడియాల్లో విపరీతమైన ఫాలోయింగ్ ఉంది. ఇప్పటికే తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా విభిన్నమై లుక్ లతో నిండి ఉంది. మౌని తాజాగా నల్ల కోకలో సింగారం ఒలకబోసిన ఫోటోలు ఇప్పుడు ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి. ఇదిగో ఇలా సోఫాపై చిత్రవిచిత్రమైన భంగిమలతో ఫోజులివ్వగా అవన్నీ వైరల్ గా మారిపోతున్నాయి. ముఖ్యంగా మౌని తన సన్నజాజి నడుము, నాభి సౌందర్యాన్ని ఎలివేట్ చేస్తూ ఫోజులిచ్చింది. వెబ్ లో ఇవన్నీ స్పీడ్ గా దూసుకెళు తున్నాయి. హిందీ టెలివిజన్ పరిశ్రమలో పాపులర్ నేమ్ మౌని రాయ్ నాగిన్, నాగిన్ సీక్వెల్‌లో మెస్మరైజింగ్ పెర్ఫార్మెన్స్ తర్వాత అత్యధిక పారితోషికం తీసుకునే నటీమణులలో ఒకరిగా అగ్రస్థానానికి ఎగబాకింది. తనదైన నటన, ఫ్యాషన్ సెన్స్ తో సినీప్రముఖుల దృష్టిని విశేషంగా ఆకర్షించింది. ఇక మౌని బోల్డ్ స్టైల్ ఎంపికలతో తన అభిమానులను నిరంతరం ఆశ్చర్యపరుస్తుంది. నాగిన్‌లో నటించిన తర్వాత గొప్ప పాపులారిటీ సంపాదించిన మౌని 2018లో అక్షయ్ కుమార్ గోల్డ్ చిత్రంతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. గత సంవత్సరం మౌని అయాన్ ముఖర్జీ చిత్రం బ్రహ్మాస్త్ర లో కనిపించింది. ఇటీవల జుబిన్ నౌటియాల్‌తో కలిసి డోటరా అనే మ్యూజిక్ వీడియోలో కూడా కనిపించింది. మౌని రాయ్ వెబ్ సిరీస్ సుల్తాన్ ఆఫ్ ఢిల్లీలో కూడా కనిపించింది.

# కేటీఆర్ కే పూర్తి బాధ్యతలు



**హైదరాబాద్, జూలై :** తిపక్షనేత హోదాలో మొదటి సారి అసెంబ్లీకి వచ్చిన కేసీఆర్.. మళ్లీ ఫాంహౌస్‌కి వెళ్లిపోయారు. దాంతో అధికారంలో ఉన్నంత కాలం యువరాజులా చెలాయించిన కేటీఆర్‌పై పాపం పెద్ద భారమే పడినట్టు కనిపిస్తుంది. గత ప్రభుత్వ అక్రమాలపై విచారణలకు సమాధానం చెప్పుకోవాలి. అటు అధికారపక్షం నేతల విమర్శలకు వివరణలు ఇచ్చుకోవాలి. మరోవైపు పదేళ్లు మిత్రత్వం కొనసాగించిన ఎంఐఎం కూడా ఇప్పుడు బీఆర్ఎస్‌పై విరుచుకుపడుతోంది. ఇప్పటికే పార్టీ ఎమ్మెల్యేలు కారు దిగిపోతుండటంతో సతమతమవుతున్న కేటీఆర్.. ఈ ముప్పేట దాడితో ఒంటరి అయిపోతున్నారు. తెలంగాణలో కాళేశ్వరం కేంద్రంగా డైలాగ్ వార్ కంటిన్యూ అవుతుంది. ఇరు పార్టీల మధ్య వాటర్ వార్ హైవోల్టేజ్‌కి చేరుకుంది. బీఆర్ఎస్ చలో మేడిగడ్డతో కాళేశ్వరం పంచాయితీ కాక రేపుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా మేడిగడ్డ నుంచి రోజుకు 10 లక్షల క్యూసెక్కుల నీళ్లు వృథాగా సముద్రంలోకి పోతున్నాయని కేటీఆర్ మండిపడ్డారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసేలోపు నీటి ఎత్తిపోతలను ప్రారంభించాలన్నారు. ఆగస్టు 2 వరకు గడువిస్తున్నామని, స్పందించకుంటే కేసీఆర్ నాయకత్వంలో 50 వేల మంది రైతులతో కలిసి మోటార్లను ప్రారంభిస్తామని హెచ్చరించారు కేటీఆర్. కుంగుబాటు వెనుక కాంగ్రెస్ కుట్ర ఉందని కేటీఆర్ సంచలన ఆరోపణ చేశారు. రాబోయే రోజుల్లో మేడిగడ్డకు కాంగ్రెస్‌తో ప్రమాదం పొంచి ఉందని కామెంట్ చేశారాయన. తమ ప్రభుత్వంపై నిందలు వేసే ప్రయత్నం చేస్తున్నారని ఆక్షేపించారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. కాళేశ్వరం ఎత్తిపోతల ఘోర తప్పిదమని.. ఏ సీఎం కూడా ఇలా చేసి ఉండరంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాధనంతో నిర్మించిన కాళేశ్వరంపై పూర్తిస్థాయి అధ్యయనం చేసి ప్రాజెక్టును తమ ప్రభుత్వం పూర్తి చేస్తుందని చెప్పారు. ఇక మరో సీనియర్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అయితే బీఆర్ఎస్‌ను కూరలో కరివేపాకులా తీసి పారేస్తున్నారు. మేడిగడ్డ కుంగినప్పుడు అధికారంలో ఉన్నది బీఆర్ఎస్‌నేనని.. కేటీఆర్ ఆరోపించినట్లు కుట్రలు చేస్తే డ్యామ్ లోపలికి ఎలా కుంగుతుందని ప్రశ్నించారు. అయినా పోటీ చేసిన సగం సీట్లలో డిపాజిట్లు రాని ఆ పార్టీ గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదని తీసిపారేశారు. కాళేశ్వరం పేరుతో రెండు లక్షల కోట్ల రూపాయలు గంగపాలు చేశారని ఆ డబ్బులతో వేలాది ఇందిరమ్మ ఇండ్లు కట్టేవాళ్లం అని పేర్కొన్నారు. ఆధారాలతో సహా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పుకోలేక బీఆర్ఎస్ సతమతమవుతుంది. ఇప్పుడు ఎంఐఎం కూడా వారికి తోడైంది. బీఆర్ఎస్ హయంలో పాతబస్తీ అభివృద్ధికి నోచుకోలేదని ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ విమర్శించారు. వాళ్ల దృష్టి మొత్తం గచ్చిబౌలి వైపే ఉందని మండిపడ్డారు. ఓల్డ్ సిటీలో దుర్భర పరిస్థితులు ఉన్నా పట్టించుకున్న నాదుడే గత పదేళ్లలో లేడని. కేటీఆర్‌ను అడిగితే ఇదిగో అదిగో అని కాలం వెళ్లదీశారనిఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ మాటలు అద్భుతంగా చెప్పేవారు కానీ.. పనులు మాత్రం శూన్యమని సెటైర్లు విసిరారు. కాంగ్రెస్ నేతలకే కేటీఆర్ పళ్లబిగువున సమాధానం చెప్పుకోవాల్సి వస్తుంది. పవర్‌లో ఉన్నప్పుడు పాతబస్తీపై బోల్డు ప్రేమ ఒలకపోసిన ఆయన ఇప్పుడు అక్బర్ ఆరోపణలకు ఏం సమాధానం చెప్తారో చూడాలి. మొత్తానికి బీఆర్ఎస్ ఒంటరి అయిపోయిటన్లే కనిపిస్తోందిప్పుడు.

# రాజన్న కు అగ్గిపెట్టే లో ఇమిడే చీర బహుమానం



వేములవాడ జులై 30 తెలంగాణ నుండి ఫోకస్ ప్రతినిధి : సిరిసిల్ల చేనేత కార్మికులు నల్ల విజయ్ కుమార్ కుటుంబ సమేతంగా రాజన్న ను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. నల్ల విజయ్ కుమార్ అగ్గిపెట్టే లో ఇమిడే శాలువా మరియు చీర ను తాను స్వయంగా నేసి శ్రీ రాజరాజేశ్వర స్వామి శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి బహుకరించుటకు ఆలయ ఈఓ కె వినోద్ రెడ్డి కి అందజేశారు. ఆలయ అర్చకులు నేత కార్మికులు నల్ల విజయ్ కుమార్ దంపతులకు ఆశీర్వదించారు. వీరి వెంట ఈఓ సిసి ఎడ్ల శివ శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రతి రైతుకు రుణమాఫీ ఫలాలు అందేలా కట్టుదిట్టమైన చర్యలు – జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి, జూలై –30: లక్షన్నర వరకు రుణాలు ఉన్న రైతులకు రెండవ విడత కింద ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీ నిధులు చేరి , రుణమాఫీ ఫలాలు మన జిల్లాలోని రైతులకు వర్తించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర అసెంబ్లీ నుంచి శాసన మండల చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రివర్యులు, శాసనసభ సభ్యులు , రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి రైతు రుణమాఫీ మొదటి విడత నిధుల విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. రైతు రుణమాఫీ రెండవ విడత నిధుల విడుదల కింద లక్షన్నర వరకు రుణాలు ఉన్న 6 లక్షల 40 వేల మంది రైతులకు సంబంధించి 6 వేల 190 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. అనంతరం రైతులను ఉద్దేశించి ముఖ్యమంత్రి తన సందేశాన్ని అందజేశారు. రెండవ విడత రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించిన తర్వాత జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రెండు విడుదల లో కలిపి మన జిల్లాలో మొత్తం 42 వేల 965 మంది రైతులకు 271 కోట్ల రుణమాఫీ సొమ్ము ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. మొదటి విడత కింద లక్ష రూపాయల వరకు రుణమాఫీ జరిగిన 29 వేల 725 రైతులలో దాదాపు 85% మేర రుణాలు రెన్యువల్ చేసి రైతుల ఖాతాలలో నిధులు తమ చేసి రుణమాఫీ ఫలాలు రైతులకు అందించామని కలెక్టర్ పేర్కొన్నారు. రెండో విడత లక్షన్నర రుణమాఫీ కింద మన జిల్లాలో ఉన్న 13 వేలకు పైగా రైతులకు 122 కోట్లపైగా నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని, వీటిని సైతం వచ్చే వారం రోజులలో రైతులకు పూర్తి స్థాయిలో పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నామని, రైతుల రుణాలు రెన్యువల్ చేసి రుణమాఫీ ఫలాలు రైతులకు అందేలా బ్యాంకర్లు వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. రుణమాఫీ పథకం పై రైతులు ఫిర్యాదులను నమోదు చేస్తే 30 రోజులలో పరిష్కరించడం జరుగుతుందని, మన జిల్లాలో ఫిర్యాదుల నమోదు కోసం ప్రత్యేకంగా జిల్లా కలెక్టరేట్ లో టోల్ ఫ్రీ నెంబర్ సైతం ఏర్పాటు చేశామని, రుణమాఫీ పథకంపై రైతులు తమ సందేహాలను 18005995459 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. రేషన్ కార్డు రైతు రుణమాఫీ పథకం అమలుకు తప్పనిసరి కాదని, రైతు కుటుంబాన్ని గుర్తించేందుకు ఒక ప్రామాణికంగా మాత్రమే రేషన్ కార్డును వినియోగిస్తున్నామని, భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ పథకం అమలు అవుతుందని అన్నారు. 12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు రైతులు నూతనంగా తీసుకున్న రుణాలు, రెన్యువల్ చేసుకున్న రుణాలు అసలు, వడ్డీ కలిపి 2 లక్షల రూపాయల వరకు ప్రతి రైతు కుటుంబానికి మాఫీ జరుగుతుందని, రైతు కుటుంబానికి రెండు లక్షల కంటే అధికంగా రుణం ఉన్నట్లయితే కుటుంబంలోని మహిళ పేరు పై రుణాలు నిబంధనల మేరకు ముందుగా మాఫీ అవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం రుణమాఫీ సందర్భంగా రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, ఎల్.డి.ఎం.వెంకటేష్, బ్యాంకర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా పోయో... గంజాయి వచ్చే



**హైదరాబాద్, జూలై :** ధూల్‌పేట్.. ఒకప్పుడు హైదరాబాద్ ఓల్డ్‌సిటీలో గుడుంబా తయారీకి కేరాఫ్ అడ్రస్. కానీ.. ప్రభుత్వాలు, ఎక్సైజ్ శాఖల సమన్వయంతో రూపొందించిన వ్యూహాలకు గుడుంబా తయారీ సమూలంగా తుడిచిపెట్టుకుపోయింది. అయితే.. గుడుంబాకు గుడ్ బై చెప్పిన కుటుంబాలు.. ఇప్పుడు గంజాయి వైపు దృష్టిపెట్టడం పోలీసులను కలవరపెడుతోంది. దాంతో.. ఒకప్పుడు ఆపరేషన్ గుడుంబా చేపట్టి విముక్తి కలిగించిన ఎక్సైజ్ శాఖ.. ఇప్పుడు ఆపరేషన్ గంజాయితో ఉక్కుపాదంమోపుతోంది. ప్రస్తుతం ధూల్‌పేట్లోనే కాదు.. హైదరాబాద్ సిటీ వ్యాప్తంగా, శివారు ప్రాంతాల్లోనూ గంజాయి దందా జోరుగా కొనసాగుతోంది. అయితే.. గంజాయి, డ్రగ్స్ విషయంలో ఉక్కు పాదం మోపాలని అధికారులకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో పోలీసులు ఎక్కడికక్కడ తనిఖీలు నిర్వహిస్తున్నారు. తెలంగాణ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్‌గా కమలాసన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత దాడులు మరింత వేగవంతం చేశారు. ఈ క్రమంలో.. సిటీలో ఎక్కడ గంజాయి దొరికినా దాని మూలాలన్నీ ధూల్‌పేట్‌లో బయటపడుతుండడంతో ప్రత్యేక దృష్టి సారించారు పోలీసులు. ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖల ఆధ్వర్యంలో ఆపరేషన్ ధూల్‌పేట్ పేరుతో స్పెషల్ ఆపరేషన్ చేపట్టారు. గతంలో గంజాయి స్మగ్లింగ్ చేసి పట్టుబడ్డవారితోపాటు.. పెడ్లర్స్, కన్స్యూమర్స్‌పై ఫోకస్ పెట్టి.. ఇంటింటికి, గల్లీగల్లీ తిరుగుతూ తనిఖీలు చేస్తున్నారు. దాంతో.. ధూల్‌పేట్ కేంద్రంగా చేపట్టిన మెరుపు దాడుల్లో కిలోల కొద్దీ గంజాయి పట్టుబడుతోంది. ఇక? ఆగస్టు 31లోపు ధూల్‌పేట్‌ను గంజాయి రహిత ప్రాంతంగా మారుస్తామన్నారు తెలంగాణ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి. ధూల్‌పేట్‌తోపాటు.. హైదరాబాద్ సిటీలోని అన్ని ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తామని చెప్పారు. మరోవైపు.. ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి రవాణా అవుతుండడంతో దాన్ని అరికట్టేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టారు పోలీసులు. ఏపీ, ఒడిశా, కర్నాటక, మహారాష్ట్ర నుంచి రాకపోకలు సాగించే రైళ్లలోనూ తనిఖీలు ముమ్మరం చేశారు. తాజాగా.. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో దాడులు చేసిన పోలీసులు.. గంజాయి స్మగ్లింగ్‌లో కీలక నిందితుడైన రాహుల్‌సింగ్‌ను అరెస్ట్ చేశారు. మొత్తంగా.. మెరుపు దాడులతో హైదరాబాద్‌లో గంజాయి స్మగ్లర్స్‌కు వణుకుపుట్టిస్తున్నారు పోలీసులు.

# నిరుపేదలను ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## ఎల్ ఓ సి మంజూరు చేపించిన ప్రభుత్వ విప్



వేములవాడ జులై 30 తెలంగాణ నుండి ఫోకస్ ప్రతినిధి : నిరుపే నిరుపేదల ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం మద్దిమల్ల గ్రామానికి చెందిన %ు% ప్రవీణ్ అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు 60,000/– రూపాయలు మంజూరు చేపించారులి..అత్యవసర ఆరోగ్య చికిత్స నిమిత్తం ఎల్ఓసి మంజూరు చేయించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారులి

# రవీంద్రభారతికి దీటుగా కాళోజీ కళాక్షేత్రం

వరంగల్, జూలై 30 : సాంస్కృతిక ప్రదర్శనలకు నిలయమైన హైదరాబాద్ రవీంద్రభారతిని మించేలా ఓరుగల్లులో కళాక్షేత్రం రెడీ అవుతోంది. తెలంగాణ ఏర్పడిన కొత్తలో ప్రజా కవి కాళోజీ నారాయణరావు పేరున కళాక్షేత్రం నిర్మాణానికి శంకుస్థాపన చేయగా, దాదాపు పదేళ్ల నుంచి పనులు నత్తనడకన సాగుతూనే ఉన్నాయి. కాళోజీ జయంతి, వర్ధంతి కార్యక్రమాల సందర్భంగా గత పాలకులు కళాక్షేత్రాన్ని సందర్శించడం, ఆ తరువాత పనులు పూర్తి చేస్తామంటూ హామీలు ఇవ్వడం తప్ప.. పెద్దగా పట్టించుకున్న దాఖలాలు లేవు. దీంతో ఓరుగల్లు ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతుండగా, కాంగ్రెస్ ప్రభుత్వం జనాల్లో మెప్పు సాధించేలా కాళోజీ కళాక్షేత్రం నిర్మాణంపై ఫోకస్ పెట్టింది. ఈ మేరకు వచ్చే సెప్టెంబర్ 9న కాళోజీ జయంతి సందర్భంగా కళాక్షేత్రాన్ని ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ మేరకు పనులన్నీ ఆగస్టు 15 వరకే పూర్తి చేయాలని డెడ్ లైన్ పెట్టింది. దీంతో అధికారులు ఓరుగల్లు రవీంద్ర భారతి కాళోజీ కళాక్షేత్రం పనులను స్పీడప్ చేస్తున్నారు. కళలకు పుట్టినిల్లుగా చెప్పుకునే ఓరుగల్లు జిల్లాలో కళాకారుల ప్రదర్శనలకు సరైన వేదిక లేకుండా పోయింది. దీంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 2014 సెప్టెంబర్ 9న ప్రజాకవి కాళోజీ జయంతి సందర్భంగా హనుమకొండలో ఆయన పేరున కళాక్షేత్రం నిర్మించేందుకు గత సర్కారు అడుగులు వేసింది. ఈ మేరకు 2014 సెప్టెంబర్ 9న అప్పటి సీఎం కేసీఆర్ హనుమకొండలోని హయగ్రీవాచారి గ్రౌండ్ లో శంకుస్థాపన చేశారు. నాలుగున్నర ఎకరాల విస్తీర్ణం కలిగిన ఆ స్థలంలో 12,990 చదరపు మీటర్ల వైశాల్యంలో రవీంద్రభారతిని తలదన్నేలా కళాక్షేత్రాన్ని నిర్మిస్తామని, ఈ పనులన్నీ ఏడాదిలోగానే పూర్తి చేసి వినియోగంలోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. కళలు, సాంస్కృతిక కళా ప్రదర్శలనకే కాకుండా వివాహాలు, ఇతర కార్యక్రమాలు, సమావేశాలకు కూడా ఉపయోగపడేలా, సుమారు రెండు వేల మంది కూర్చునేలా ఆడిటోరియం నిర్మించాలని ఆదేశించారు. ఈ మేరకు మొత్తం నిర్మాణానికి రూ.50 కోట్ల వరకు ఖర్చవుతాయని అంచనా వేయగా, అప్పటి సీఎం ఆదేశాలతో కాళోజీ కళాక్షేత్రానికి పునాదులు పడ్డాయిహైదరాబాద్లోని రవీంద్రభారతి కంటే మిన్నగా ఉండేలా కాళోజీ కళాక్షేత్రానికి ప్లాన్ రెడీ చేశారు. జీ ప్లస్ ఫోర్ మోడల్ బిల్డింగ్ పనులు చేపట్టి, పనులను మూడు దశల్లో పూర్తి చేసేందుకు నిర్ణయించారు. అందులో మొదటి దశలో భాగంగా బిల్డింగ్ సూపర్ స్ట్రక్చర్ నిర్మాణ పనులు, రెండో దశలో ఇంటీరియర్, ఎలక్ట్రికల్ పనులు, మూడో దశలో ల్యాండ్ స్కేపింగ్, పాథ్ వే, పార్కింగ్ తదితర పనులు పూర్తి చేసేలా ప్రణాళిక సిద్ధం చేశారు. అంతేగాకుండా గ్రౌండ్ ఫ్లోర్ లో 2 వేల మందికి సరిపడా ఆడిటోరియం, ఆర్ట్ గ్యాలరీ, రిహార్సల్స్ రూం, ఫస్ట్ ఫ్లోర్ లో ప్రీ ఫంక్షన్స్ వేదిక, ఆఫీస్ రూంలు, ఫుడ్ కౌంటర్, స్టోర్ రూమ్స్, రెండో అంతస్తులో లైబ్రరీ, ఆఫీస్, మూడు, నాలుగో అంతస్తులో ఫంక్షన్స్ హాల్స్, బాల్కనీ, టెర్రాస్, క్యాట్వాక్ లాబీ తదితర ఫెసిలిటీస్ ఉండేలా అద్భుత ప్లాన్ తో పనులు మొదలుపెట్టారు. కళాక్షేత్రం నిర్మాణానికి మొదట రూ.50 కోట్లు మంజూరు చేయగా, హైదరాబాద్ కు చెందిన మెస్సర్స్ సిర్కో అనే సంస్థ టెండర్ దక్కించుకుంది. ఆ తర్వాత వరంగల్ కు చెందిన లోకల్ కాంట్రాక్టర్లకు సబ్ కాంట్రాక్ట్ ఇచ్చి పనులు అప్పగించింది. ఈ మేరకు పనులు మొదలు పెట్టిన కాంట్రాక్టర్లకు ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో పనులు ఆగుతూ.. సాగుతూ వచ్చాయి. దీంతో నిర్మాణ పనులను కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ టేకాఫ్ చేసింది. కానీ నిర్మాణ పనుల్లో క్వాలిటీ పాటించకపోవడంతో రెండేళ్ల కిందట కొన్నిచోట్ల పిల్లర్లు కుంగిపోయి, బిల్డింగ్ రూఫ్ కూడా దెబ్బతింది. దీంతో అప్పట్లో కుడా వీసీగా పని చేసిన ప్రావీణ్య దృష్టికి వెళ్లడంతో ఆమె ఆదేశాల మేరకు వరంగల్ ఎన్ఐటీ ఇంజినీరింగ్ సిబ్బంది కళాక్షేత్రాన్ని పరిశీలించి, పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించలేదని రిపోర్ట్ ఇచ్చారు. కళాక్షేత్రంలో పిల్లర్లు బలంగా ఉండాలంటే రెట్రో ఫిట్టింగ్ తప్పనిసరిగా చేయాలని సూచించారు. దీంతో రూ.50 కోట్ల బడ్జెట్ ను రూ.70 కోట్లకు పెంచాల్సి వచ్చింది. ఆ తరువాత డిజైన్లలో మార్పులు, చేర్పుల కోసం మరో రూ.5 కోట్లు కూడా పెంచారు. టార్గెట్ల మీద టార్గెట్లు పెట్టి పనులు చేయించారు. కానీ కాళోజీ కళాక్షేత్రం పనులను మాత్రం పూర్తి చేయించలేకపోయారు. ప్రభుత్వం కాళోజీ నారాయణరావు పేరున చేపట్టిన కళాక్షేత్రాన్ని పెద్దగా పట్టించుకోలేదంటూ కాంగ్రెస్ సర్కారు ముందుగా ఆ పనులపై ఫోకస్ పెట్టింది. ఈ మేరకు ఆగస్టు 15లోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించింది. దీంతో అధికారులు పనులు స్పీడప్ చేస్తున్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలి : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



వేములవాడ, జూలై 30 : ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు విద్యార్థులకు కార్పొరేట్ ప్రమాణాల స్థాయిలో నాణ్యమైన విద్యా బోధన అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. మంగళవారం వేములవాడ మండలం చీర్లవంచ ఆర్ %డ% ఆర్ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, తరగతి గదులను, పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాల తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పాఠశాలలో అన్ని వసతులు, సదుపాయాలు సక్రమంగా ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం ఎలా ఉంది అని ప్రశ్నించారు.. ఏ తరగతిలో ఎంత మంది విద్యార్థులు హాజరయ్యారని ఉపాధ్యాయులను కలెక్టర్ ఆరా తీశారు. కిచెన్, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. తనిఖీలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# తెలంగాణలో ఒకే రోజు రెండు అత్యాచార ఘటనలు వనస్థలిపురంలో సాఫ్ట్వేర్ ఇంజనీర్ పై గ్యాంగ్ రేప్

హైదరాబాద్ జూలై 30 : ;తెలంగాణలో ఒకే రోజు రెండు అత్యాచార ఘటనలు సంచలనం రేపుతున్నాయి. హైదరాబాద్, వనస్థలిపురంలో సాఫ్ట్వేర్ ఇంజనీర్ పై గ్యాంగ్ రేప్ జరిగింది. స్నేహితులతో కలిసి హోటల్ కు వెళ్లిన యువతిపై మద్యం మత్తులో అత్యాచారం చేసినట్లు తెలుస్తోంది. స్నేహితుడు తోపాటు మరొకరు తనపై అత్యాచారం చేశారని బాధితురాలు ఫిర్యాదు చేసింది. ఇదిలా ఉంటే.. నిర్మల్ నుంచి వయా హైదరాబాద్ మీదుగా ప్రకాశం వెళ్తున్న ట్రావెల్స్ బస్సులో మహిళపై డ్రైవర్ అత్యాచారం చేసినట్లు బాధితురాలు పోలీసులకు కంప్లైట్ చేసింది. నోట్లో గుడ్డలు కుక్కి అత్యాచారం చేశారని మహిళ ఫిర్యాదులో పేర్కొంది. మేడ్చల్ సమీపంలో బస్ ఉండగా డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం ఇచ్చింది బాధితురాలు. వెంటనే అప్రమత్తమైన సిటీ పోలీసులు.. బస్ కోసం గాలింపు చర్యలు చేపట్టి.. ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోకి రాగానే బస్సును చేజ్ చేసి పట్టుకున్నారు. హరికృష్ణ ట్రావెల్ బస్సుకు సంబంధించిన ఇద్దరు డ్రైవర్లని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

Edited, Printed, Published and Owned by B. Narsingh, Printed at Vijetha Graphics & Offset Printers, H.No. 19-6-109, Godavarkhani,Karimnagar, Telangana State.
Published at H.No. 15-4-76/4, Jawaharnagar, Godavarikhani, Karimnagar, Telangana State,. Editor B. Narsingh, Email : kranthi995@gmail.com, tnfocus5@gmail.com
Website : telangananundifocus.com Cell : 7995282199, 9959954795.